ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
రాజమహేంద్రవరం fb.com/vaartha
Published from Rajahmundry, Vijayawada, Hyderabad, Visakhapatnam, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
2-6-2024 ఆదివారం సంపుటి: 30 సంచిక: 123 పేజీలు: 12 వెల: 8.00

నేడు మళ్లీ జైలుకు వెళ్లనున్న కేజ్రీవాల్
5లో
రెండు బస్సులు ఢీ: ముగ్గురు దుర్మరణం

## అధికార పార్టీ, విపక్ష కూటమి
# సమ ఉజ్జీ పోటీ!

### స్పష్టత ఇవ్వని ఎగ్జిట్ పోల్స్

వైఎస్సార్సీకి కొన్ని సంస్థలు అగ్రస్థానం ఇస్తే, టిడిపి కూటమికి మెజారిటీ మరికొన్ని

మహిళా ఓట్లు అధికశాతం అధికార పార్టీకే పడ్డాయంటున్న ఎగ్జిట్ పోల్స్

విపక్షంలో చంద్రబాబు, పవన్ గెలుపు ఖాయం

**విజయవాడ,జూన్ 1,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఫలితాలపై ముందస్తు అంచనాలు (ఎగ్జిట్‌పోల్స్) వెలవడ్డాయి. ఈ ఫలితాలు రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల పోరు నువ్వా? నేనా ! అన్నట్లుగా సాగినట్లు ఈ ఎగ్జిట్ పోల్స్ స్పష్టం చేసాయి. ఈ ఉత్కంఠ పోరులో మేజార్టీ అంచనా సంస్థలు రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైఎస్సార్సీ పార్టీ అధికారం లోకి వస్తుందని అభిప్రాయ పడ్డాయి. మరి కొన్ని సంస్థలు ఎన్డీఎ కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి పూర్తి అవకాశాలున్నట్లు వెల్లడించాయి. మేజారిటీ సంస్థలు ఈ ఎన్నికలలో 52 నుంచి 56 శాతం >>2

| సంస్థ | వైఎస్సార్సీ | విపక్ష కూటమి |
|---|---|---|
| ఆపరేషన్ చాణక్య | 95-102 | 64-68 |
| చాణక్య పార్ధదాస్ | 110-120 | 55-65 |
| పోల్ స్ట్రాటజీ గ్రూప్ | 115-125 | 50- 60 |
| జన్‌మత్ | 95-103 | 67-75 |
| ఎబిపి-సీ ఓటరు | 97-108 | 67- 78 |
| పయనీర్ సంస్థ | 31 | 144 |
| పీపుల్స్ పల్స్ | 45- 60 | 111-135 |

## ముగిసిన 'ధ్యానయోగం'

### తిరిగి ఢిల్లీ వెళ్లిన ప్రధాని

**కన్యాకుమారి, జూన్ 1:** సార్వత్రిక ఎన్నికల అనంతరం ప్రధాని మోడీ ప్రతిసారి నిర్వహించే ధ్యానముద్రను ఈసారి కన్యాకుమారిలో నిర్వహించిన సంగతి తెలిసిందే. 45 గంటల దీక్షను విరమించిన మోడీ ఢిల్లీకి తిరుగుపయనం అయ్యారు. 30వ తేదీనుంచి మూడురోజుల పాటు అంటే 45 గంటలపాటు ధ్యానమండపంలోనే గడి పారు. ధ్యానంతర్వాత ప్రధాని వివేకానంద మెమోరియల్‌వద్ద >>2


శనివారం కన్యాకుమారిలోని వివేకానంద విగ్రహం సమీపంలో ప్రధాని మోడీ

# మళ్లీ విజయం మనదే

## అధికారం చేపడతాం: సిఎం జగన్ ఆశాభావం


విదేశాలనుంచి తిరిగి వచ్చిన సిఎం జగన్‌కు స్వాగతం పలుకుతున్న దృశ్యం

**విజయవాడ,జూన్1,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ప్రజలు మనపై అత్యంత విశ్వసతనీయ తను చూపించారని,కచ్చితంగా భారీ మేజార్టీతో అధికారాన్ని చేజిక్కించుకుంటామని సిఎం జగన్ వ్యాఖ్యానించారు, సిఎం జగన్ శనివారం రాత్రి అందుబాటులో ఉన్న మంత్రులు,కీలకనేతలతో సమావేశమయ్యారు.ఎగ్జిట్ పోల్ ఫలితాలపై ఆయన స్పందిస్తూ ఎవ్వరి అంచనాలు వారివన్నారు. మన అంచనా మనది. మేజార్టీ సంస్థలు మన గెలుపును ఖాయం చేసిన నేపథ్యంలో మనం భారీ విజయంపై పెట్టుకున్న నమ్మకం ఒమ్ముకాదన్నారు.గత ఎన్నికల్లో ఎగ్జిట్ పోల్స్ చెప్పిన దాని కన్నా అనుహ్యంగా సీట్లు సాధించామన్నారు.మూడు పార్టీలు కలిసికట్టుగా వచ్చినా ప్రజలు మనవైపు నిలిచారంటే, అంతకన్నా ఏమీ కావాలన్నారు.2019లో 151 అసెంబ్లీ సీట్లు, 22 ఎంపి సీట్లు గెలిచామన్నారు. ఈ సారి అంతకంటే ఎక్కువ సీట్లే గెలుస్తామన్నారు. ఫలితాల తరువాత దేశం మొత్తం మన వైపు చూస్తుందన్నారు.ఏ అంచనా సంస్థ ఉహాకు అందని సీట్లు మనకు వస్తున్నాయి.వచ్చే అయిదేళ్లలో మనం ఇంత కన్నా ప్రజలకు మనం మేలు చేస్తామన్నారు. చంద్రబాబులో ఓటమి భయం పట్టుకుందన్నారు. ఉద్దేశపూర్వకం హింసాత్మక ఘటనలను ప్రోత్సహిస్తున్నాడన్నారు.ఎన్నికల ప్రచార సమయం లోను ఆయన హింసను ప్రేరేపించారన్నారు.అధికారం కోసం ఎంతగా చంద్రబాబు,పవన్ ఆరాట పడుతున్నారో ప్రజలు గ్రహించారన్నారు. ప్రజలకు సంక్షేమపథకాలు వర్తించకుండా చంద్రబాబు చేయాలను కున్నాడన్నారు. న్యాయస్థానం ఆయన ప్రయత్నాలను అడ్డుకుందన్నారు. గత అయి >>2

# లోక్‌సభకు మళ్లీ ఎన్డీయె!

బిజెపి ప్లస్ 350-390
ఇండియా కూటమి 120-160
ఇతరులు 40-50

### మూడోసారి మోడీయే ప్రధాని అంటున్న ఎగ్జిట్ పోల్స్

**న్యూఢిల్లీ, జూన్ 1:** దేశవ్యాప్తంగా ఏడుదశల్లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో పార్టీల బలాబలాలపై అంతర్జాతీయ స్థాయిలో అంచనాలుపెరిగిపోయాయి. ప్రపంచ దేశాలు కూడా ఈసారి భారత్‌లో జరుగుతున్న సార్వత్రిక ఎన్నికలపై ఎక్కువ ఆసక్తిచూపించాయి. పొరుగుననే ఉన్న పాకిస్తాన్‌నుంచి చైనా, రష్యా, అమెరికా వంటి అగ్రరాజ్యాలు భారత్‌లో ఎన్నికలపై తమతమ సొంత అంచనాలు కూడా వెల్లడించాయి. ఇక భారత్‌లో అయితే ఎన్నికల సంఘం ఆదేశానుసారం ఏడో విడత పోలింగ్ ముగిసిన ఆరు గంటల తర్వాత నుంచే >>2

# డయేరియాతో విలవిల


సిపిఎం కార్యాలయంలో డయేరియా బాధితుల శిబిరం

### రోజురోజుకు పెరుగుతున్న బాధితులు

### ఇప్పటికే 12 మంది మృతి

### అధికారులు తగినట్లుగా స్పందించాలి: చంద్రబాబు

**విజయవాడ,జూన్ 1,ప్రభాతవార్త ప్రతినిధి:** విజయవాడ నగరంలో డయేరియా ముదురు తుంది. కలుషిత నీటి తాగడం వలన ఈ పరిస్దితి తలెత్తిన నేపథ్యంలో సమస్య పరిష్కారం దిశలో ప్రజారోగ్యశాఖ తగిన రీతిలో స్పందించడం లేదనే ఆరోపణలు వస్తున్నాయి.విజయవాడ నగరంలో మొగల్రాజపురం, సున్నపుబట్టిల ప్రాంతంలో అయిదురోజులకు పైగా డయేరియా సమస్య తలెత్తింది.ఈ ప్రాంతానికి కుళాయి పైపుల్లో వచ్చిన నీరు తాగిన వారంతా అస్వస్థతకు గురయ్యారు. దాదాపు 150 మంది వాంతులు,విరోచనాలతో ఇబ్బంది పడ్డారు.వీరికి ఆస్పత్రుల్లో చికిత్స అందుతుంది.ఈ ప్రాంతంలో తొమ్మిది మంది డయే రియా సమస్యతో మృతి చెందినట్లు నివాశితులు స్పష్టం చేసారు. అయితే వారు డయేరియా కారణంగా మృతి చెందలేదని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, పబ్లిక్ హెల్త్ డిపార్ట్‌మెంట్ అధికారులు ఖండించారు. ఈ పరిణామాల నడుమ కలుషిత నీటిని తాగి ఇతర ప్రాంతాల వారు అస్వస్దతకు గురై ఆస్పత్రులు పాలవుతున్నారు.
వందల సంఖ్యలో డయేరియా బాధితులు రోజు, రోజుకు గుర్తింపులోకివస్తున్నారు.ఆయా ప్రాంతాల్లో వైద్య ఆరోగ్యశాఖ క్యాంపులు నిర్వహిస్తున్నా, బాధితులు ఆస్పత్రిలో చేరాల్సిన పరిస్దితులే అధి కంగా ఉన్నాయి.ఇక ప్రజారోగ్య శాఖ డయేరియా

## కొత్త వైద్య కళాశాలల్లో 380 పోస్టులకు ఓకే

### ఆయా కాలేజీలకు జారీ అయిన ఆదేశాలు

**విజయవాడ,జూన్1, ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీలో కొత్త వైద్య కళాశాలల్లోని 21 విభాగాలకు 380 పోస్టులను ప్రభుత్వం ఏర్పాటు చేసింది.ఈ పోస్టులను భర్తీ చేసేందుకు నోటిఫికేషన్ జారీ కానున్నది. ఏపీ వైద్యఆరోగ్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అన్ని వైద్యకళాశాలకు ఈ విషయమమై ఉత్తర్వులు జారీ చేసారు.రాష్ట్రంలో 17 కొత్త వైద్య కళాశాలలను ఏర్పాటు చేసే దిశలో ఏపీ ప్రభుత్వం చర్యలు తీసుకుంది.వీటిలో ప్రస్తుత విద్యా సంవత్సరంలో మచిలీపట్టణం, నంద్యాల, ఏలూరు, రాజమండ్రి, విజయనగరం వైద్య కళా శాలలను ప్రారంభించారు.
2024-25 విద్యా సంవత్సరంలో పాడేరు, పులివెందుల, మదనపల్లె, మార్కాపురం ఆదోని కళాశాలలను ప్రారంభిస్తాయి. కళాశాలకు 222, బోధన ఆస్పత్రికి 484 చొప్పున గతంలోనే కొత్త పోస్టులను మంజూరు చేసారు.నేషనల్ మెడికల్ కమీషన్(ఎన్ఎంసీ) నిబంధనలకు అనుగుణంగా వైద్యులు, టీచింగ్ ఫ్యాక్టలీ అందుబాటులో ఉంచడంలో భాగంగా తాజాగా మరో 380 పోస్టులను మంజూరు చేసారు.
60 ప్రొపెసర్, 85 అసోషియేట్ ప్రొపెసర్,75 అసిస్టెంట్ ప్రొపెసర్, 160 ఎస్ఆర్/ట్యూటర్ పోస్టులకు కొత్తగా మంజూరు చేసిన వాటిలో ఉన్నాయి.2025-25 విద్యా సంవత్సరంలో ప్రారంభిస్తున్న వైద్య కళాశాలల్లో పోస్టుల భర్తీ ప్రక్రియలో భాగంగా 130మంది ట్యూటర్,37 మంది అసిస్టెంట్ ప్రొపెసర్‌లకు డైరెక్టర్ ఆఫ్ మెడికలన ఎడ్యుకేషన్ (డీఎంఈ) నియామక ఉత్తర్వులు ఇచ్చింది. ఇప్పటికే నూతన వైద్య కళాశాలలో బోధన,బోధనేతర సిబ్బందిని నియమించారు,

## 3,4,5 తేదీల్లో మద్యం దుకాణాలు బంద్

**విజయవాడ,జూన్1,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో ఈ నెల 3,4,5 తేదిలో మద్యం దుకాణాలను బంద్ చేస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.ఈ మూడు రోజు మద్యం బార్‌లు కుడా మూసివేయాలని ఆదేశాలు జారీ అయ్యాయి. ఓట్ల లెక్కింపు సజావుగా జరిగేందుకు.అల్లర్లు చెలరేగకుండా ముందు జాగ్రత్త చర్యగా మూడు రోజుల పాటు లిక్కరు షాపులను బంద్ చేస్తున్నట్లు డీజీపీ హరీష్‌కుమార్‌గుప్తాకుడా ఒక ప్రకటనల్లో స్పష్టం చేసారు. జూన్ 4న ఓట్ల లెక్కింపు జరుగుతుందని,అందువలన అవాంఛ నీయ ఘటనలు చోటు చేసుకోకుండా ఈ చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. దీంతో పాటు ఓట్ల లెక్కింపు జరిగే కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నట్లు డీజీపీ ప్రకటనలో వివరించారు. అదే విధంగా హోటళ్ళు,లాడ్జిలలో తనిఖీలు చేపట్టి అనుమానితులను అదుపులోకి తీసుకోవాలని జిల్లాలకు చెందిన పోలీసు యంత్రాంగానికి ఆదేశాలు జారీ చేసామన్నారు. తప్పుడు ప్రచారం వ్యాప్తికాకుండా సోషల్ మీడి యాపై నిఘా పెట్టామన్నారు. తప్పుడు సమా చారం వ్యాప్తి కాకుండా చర్యలు తీసుకోవాలని పోలీసులకు సూచించామన్నారు.



## విచారణలో ఉన్న వివేకా హత్యకేసుపై వ్యాఖ్య తగదు

### - ఎబి వెంకటేశ్వర రావు

**విజయవాడ,జూన్ 1,ప్రభాతవార్త ప్రతినిధి:** వివేకానందరెడ్డి హత్య కేసు ఇంకా న్యాయసా నంలో నడుస్తున్నందున తాను మాట్లాడటం సరి కాదని సీనియర్ మాజీ ఐపిఎస్ అధికారి ఏబీ వెంకటేశ్వరరావు వ్యాఖ్యానించారు.ఆయన ఈ అంశంపై కోర్టు విచారణదశలో సూచనలు చేయడం సరికాదన్నారు.ఈ కేసులో ప్రాథమిక సాక్ష్యాలు చాలా కీలకమన్నారు.వివేకానందరెడ్డి హత్యకేసులో అన్ని కోణాల్లో శోదించాలని తాను ఆదేశించానన్నారు.అన్ని రకాల సాక్ష్యాలు సేకరించా లని దర్యాప్తు అధికారులకు తెలిపానన్నారు. అప్పుడగు అన్ని రకాల సాక్ష్యాలు అధికారులు పూర్తి ఆధారాలు సేకరించలేదన్నారు.
ఇక్కడో విషయం స్పష్టం చేయాలన్నారు. >>2

# ఏడోవిడతలో బెంగాల్ ఉద్రిక్తం



### చెరువులోకి వివిపాట్, ఇవిఎంలు

### ఎఐఎస్‌ఎఫ్ కార్యకర్తలపై దాడులు

**కోల్‌కత్తా, జూన్ 1:** సార్వత్రిక ఎన్నికల్లో చిట్టచివరి విడత ఎన్నికలు బెంగాల్‌లో ఉద్రిక్తతలు, ఘర్షణలమధ్య ముగిసాయి. వివిధ ప్రాంతాల్లో జరిగిన అల్లర్లు, దాడుల్లో పలువురు గాయపడినట్లు పోలీసులు ఎఫ్ఐఆర్‌లు నమోదుచేసారు. మొత్తం 140కిపైగా ఫిర్యాదులు అందాయని ఎన్నికల అధికారులు ప్రకటించారు. 1.63 కోట్లమంది ఓటర్లు ఏడో విడత పోలింగ్‌లో ఓటుహక్కు కోసం బారులు తీరి నిలుచున్నారు. కోల్‌కత్తా, ముర్షిదా బాద్ ప్రాంతాల్లో నాటు బాంబులను పోలీసులు రికవరీచేసారు. తొమ్మిది లోక్‌సభ నియోజకవర్గా లకు శనివారం జరిగిన పోలింగ్ మొత్తం ఘర్షణల మయంగా మారింది. శాతులియా ప్రాంతంలో ఐఎస్ఎఫ్,సిపిఎం మద్దతుదారుల మధ్య తీవ్ర స్థాయిలో ఘర్షణ జరిగింది.
భంగార్, జాదవ్‌పూర్ నియోజకవర్గంలో పలుచోట్ల ఈ దాడులు జరిగాయి. కొన్ని చోట్ల అయితే ఇవిఎం, వివిపాట్ మెషిన్లను ఎత్తుకెళ్లి సమీపంలోని చెరువులో పడేసారు. దక్షిణ 24 పరగణాల జిల్లాల్లోని కుల్తాలిలో కోపోద్రిక్తులైన అల్లరిమూకలు పోలింగ్‌కేంద్రంలోకి వెళ్లి మొత్తం ఇవిఎం, వివిపాట్‌లను ఎత్తుకుపోయారు. కొందరు పోలింగ్ ఏజెంట్లను బూత్‌లోకి అనుమతించకపోవడంతో స్థానికులు కోపోద్రిక్తులయ్యారు. దీనితో ఇవిఎం, వివిపాట్‌లను పీకేసి పట్టుకుపోయి చెరువులో పడేసారు. శనివారం ఉదయం 6.40 గంటలకు రిజర్వు వివిఎంలు, పేపర్లు కూడా అల్లరి మాబ్ పట్టుకుపోయారు. బేనిమాధవ్‌పూర్ >>2

## ఎగ్జిట్‌పోల్స్ చర్చల్లో పాల్గొంటాం

### - ఇండియా కూటమి నేతల నిర్ణయం

5లో


శనివారం అస్వస్థతకు గురైన కార్మికులను హాస్పిటలలో పరామర్శిస్తున్న ఎంపి గురుమూర్తి

## అల్యూమినియం ఫ్యాక్టరీలో గ్యాస్ లీక్

### 30 మంది కార్మికులకు తీవ్ర అస్వస్థత

### బాధితులను పరామర్శించిన ఎంపి గురుమూర్తి

**ఏర్పేడు, జూన్ 1 ప్రభాతవార్త:** కర్మాగార యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగా గ్యాస్‌లీక్ అయి ప్రమాదం చోటు చేసుకుంది 30మంది కార్మికులు అస్వస్థతకు గురై ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న సంఘటన తిరుపతి జిల్లా ఏర్పేడు- వెంకటగిరి రహదారిలోని రాజులపాళ్యం వద్ద శనివారం చోటు చేసుకుంది. ఏర్పేడు సిఐ శ్రీరామ శ్రీనివాస్ కథనం మేరకు సిఎంఆర్ అల్యూమినియం కర్మాగారంలో గ్యాస్ లీక్ కారణంగా 30మంది కార్మికులు అస్వస్థతకు గురయ్యారు, అస్వస్థతకు గురైన వారిని చికిత్స నిమిత్తం విమానాశ్రయం సమీపంలోని బాలాజి హాస్పిటల్‌కి తరలించినట్లు ఆయన తెలిపారు.
ప్రమాదానికిగల కారణాలను అన్వేషిస్తున్నట్లు తెలి >>2



శనివారం గన్నవరం విమానాశ్రయంలో టిడిపి అధ్యక్షుడు చంద్రబాబుకు స్వాగతం పలుకుతున్న దృశ్యం

# లోక్‌సభకు మళ్లీ ఎన్డీయే!

>> ఎగ్జిట్ పోల్ సర్వేలు ఒక్కసారిగా తెరపైకి వచ్చాయి. సుమారు పదినుంచి 15కిపైగా సర్వేసంస్థలు తమతమ సర్వేల వివరాలను వెల్లడించాయి. అత్యధికశాతం బిజెపి ఆధ్వర్యంలోని ఎన్డీయే కూటమికే ఎక్కువ సీట్లు వస్తాయని బిజెపి ఏకైక అతిపెద్ద పార్టీగా లోక్‌సభలో అవతరిస్తుందన్న అంచనాలు పెరిగిపోయాయి. 543 స్థానాలకు జరిగిన ఎన్నికల్లో ఎన్డీయే కూటమికి 350నుంచి 392వరకూ కూడా స్థానాలు వస్తాయనివివిధ సర్వేలు అంచనాలు వెల్లడించాయి. అంటే మెజార్టీమార్కు 272 స్థానాలను బిజెపి కూటమి దాటేస్తుందని అంచనావేసాయి. అదే ఇండియా కూటమికి 141 నుంచి 169 వరకూ స్థానాలు రావచ్చని విశ్లేషించాయి. ఇక ఇతరులపరంగా గరిష్ఠంగా 48 స్థానాలకు మించి రాకపోవచ్చని తమతమ అంచనాలు తెలిపాయి. ఈసారి సార్వత్రిక ఎన్నికల్లో దక్షిణంనుంచి బిజెపి ఎక్కువస్థానాలు అంచనాల్లో తేలింది. దక్షిణ రాష్ట్రాలతోపాటు పశ్చిమబెంగాల్, ఒడిశా రాష్ట్రాల్లో కూడా బిజెపి పాదంమోపుతోందని సర్వే సంస్థలు తమతమ విశ్లేషణల్లో తెలిపాయి. మోడీ ప్రభుత్వం హ్యాట్రిక్ సాధించడం ఖాయంఅన్న ధీమాలో అంచనాలు వచ్చాయి. బిజెపి ఈసారి కూడా గుజరాత్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, హిమాచల్‌ప్రదేశ్, దేశరాజధానిల్లో తన సత్తా చూపిస్తుందన్న అంచనాలు సర్వేల్లో తేలింది. అరవింద్‌కేజ్రీవాల్ ఆమ్ ఆద్మీపార్టీ మిత్రపక్షం కాంగ్రెస్ పార్టీలు ఈసారికూడా ఢిల్లీపరిధిలోని ఏడు స్థానాల్లో ఒక్కసీటు కూడా గెలుచుకోవడం కష్టమేనని సర్వేలు చెపుతున్నాయి. బీహార్‌లోని 40 స్థానాల్లో ఆర్జేడి ఏడుసీట్లుసాధిస్తుందని, హర్యానాలో పదిసీట్లలో మూడు స్థానాలు విపక్షానికి వస్తాయని, రాజస్థాన్‌లో కూడా గతం కంటే కొంత మెరుగుపడుతుందని సర్వేల్లో తేలింది. దక్షిణాదిలో కేరళలో ఒకస్థానం, తమిళనాడులో రెండు స్థానాలు బిజెపిఖాతాలో ద్వారా ఈరెండురాష్ట్రాల్లో కాలుమోపినట్లవుతుంది. ఇక పోటాపోటీగా హింసాత్మక వాతావరణంలో జరిగిన బెంగాల్‌లోని మొత్తం 42 స్థానాల్లో ఈసారి మమతా బెనర్జీ టిఎంసికి 19 స్థానాలకు మించి రాకపోవచ్చన్న అంచనాలు సర్వేల్లో తేలింది. ఆదేవిధంగా కాంగ్రెస్ పాలనలో ఉన్న కర్ణాటకలో కూడా బిజెపి ఆధిక్యంలో వస్తుందని అంచనా. మొత్తం 28 స్థానాల్లో 50శాతానికిపైగా విజయం సాధిస్తుందని అంచనా. ప్రస్తుతం తెలంగాణలో కూడా ఆదేవిధంగా 17 సీట్లలో 50శాతానికిపైగా గెలుస్తుందన్న ధీమాతో బిజెపి ఉంది.

| సర్వేసంస్థపేరు | ఎన్డీయే | ఇండియా కూటమి | ఇతరులు |
|---|---|---|---|
| దైనిక్‌భాస్కర్ | 281-350 | 145-201 | 33-49 |
| ఇండియా న్యూస్ డి డైనమిక్స్ | 371 | 125 | 47 |
| జన్‌కీబాత్ | 362-392 | 141-161 | 10-20 |
| న్యూస్ నేషన్ | 342-378 | 153-169 | 21-23 |
| రిపబ్లిక్‌టివి పిమార్క్ | 359 | 154 | 30 |
| రిపబ్లిక్ భారత్‌మాట్రైజ్ | 353-368 | 118-133 | 43-48 |
| ఎన్డీటీవీపోల్ ఆఫ్ పోల్స్ | 358 | 148 | 37 |

SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:01/06/24

DAY - SINGAM SERIES Dr No:241
1st Prize Rs.100000/- 521168
2nd Prize Rs.7000/- 93373
3rd Prize Rs.3500/-
00270 03028 23005 31524 39768
51905 65221 77495 90875 98155
4th Prize Rs.200/-
0666 1574 2673 4548 4761 5087 5726
6127 6459 6925
5th Prize Rs.100/-
0500 2657 2974 3193 3365 4182 5227
7065 8344 9580
6th Prize Rs.50/-
0073 1240 2346 4303 5575 6878 9047
0090 1366 2361 4588 5638 7147 9294
0132 1371 2396 4728 5700 7177 9328
0200 1431 2580 4785 5798 7397 9426
0303 1466 2780 4854 5844 7475 9454
0542 1489 2818 4985 5908 7671 9561
0574 1693 3383 5052 5953 7865 9582
0578 1794 3689 5079 6011 7869 9639
0579 1851 3708 5086 6073 7994 9840
0782 1870 3792 5144 6164 8091 9986
0925 1930 4000 5162 6497 8326
0983 1989 4017 5222 6502 8633
0995 2057 4044 5255 6574 8912
1116 2131 4108 5260 6590 8998
1201 2283 4196 5267 6688 9031

DAY - KUIL SERIES Dr No:241
1st Prize Rs.100000/- 346699
2nd Prize Rs.7000/- 81171
3rd Prize Rs.3500/-
03426 10020 17299 24239 32751
51442 73604 75214 78268 91425
4th Prize Rs.200/-
0592 2997 3621 5486 6214 7379 8574
8838 9495 9718
5th Prize Rs.100/-
1654 2662 3155 4300 5003 5197 7275
8184 9443 9841
6th Prize Rs.50/-
0005 1775 2970 4433 5839 7301 8616
0323 1809 3066 4477 5856 7409 8932
0388 1820 3098 4670 5872 7467 9077
0389 1905 3233 4689 5943 7962 9220
0662 1977 3568 5119 6005 8045 9505
0848 1987 3650 5167 6253 8183 9539
0865 2024 3693 5198 6358 8240 9559
0879 2088 3738 5229 6417 8352 9594
1011 2251 3750 5339 6460 8369 9868
1334 2253 3814 5395 6701 8389 9959
1417 2272 3836 5396 6872 8400
1440 2284 3997 5498 6929 8474
1527 2351 4190 5631 6972 8519
1547 2593 4397 5728 6997 8542
1721 2739 4399 5752 7248 8565

ROSA DEAR DIAMOND SATURDAY
DrawDate on:01/06/24

DAY - ROSA SERIES Dr No:241
1st Prize Rs.100000/- 151220
2nd Prize Rs.7000/- 23756
3rd Prize Rs.3500/-
04229 09236 21337 27641 32148
72389 89043 90106 96244 99649
4th Prize Rs.200/-
0334 0383 0422 2125 2301 5026 5352
6117 6297 7791
5th Prize Rs.100/-
0167 1603 2110 2675 2835 3273 5217
7144 8063 8990
6th Prize Rs.50/-
0151 1249 2508 4129 5422 7672 9058
0180 1289 2517 4157 5511 7711 9095
0367 1536 2607 4251 5518 7771 9249
0386 1789 2745 4350 5689 7808 9339
0483 1797 2966 4379 5959 7994 9535
0487 1981 3012 4470 6477 8082 9536
0503 2026 3022 4481 6505 8153 9643
0518 2105 3037 4670 6878 8177 9818
0537 2127 3081 4770 6926 8339 9837
0691 2142 3468 4782 6962 8455 9843
0695 2157 3494 5019 6991 8465
0886 2167 3566 5099 7025 8701
1107 2302 3924 5222 7251 8770
1141 2477 3983 5256 7322 8808
1206 2478 4127 5343 7418 8869

DAY - DEAR SERIES Dr No:241
1st Prize Rs.100000/- 678493
2nd Prize Rs.7000/- 78851
3rd Prize Rs.3500/-
01445 01680 24913 45757 59079
63536 70172 76505 77938 95569
4th Prize Rs.200/-
1190 1630 1823 2874 3431 3464 5804
6821 9336 9465
5th Prize Rs.100/-
1378 2631 3583 4457 4478 4823 4908
6640 8321 8799
6th Prize Rs.50/-
0528 1849 3203 5311 6658 7958 9091
0757 1936 3336 5327 6710 7959 9245
0776 1973 3524 5350 6819 8062 9344
0799 2063 3555 5441 7198 8102 9353
0826 2280 3882 5494 7205 8138 9401
0849 2338 3951 5603 7210 8195 9428
1109 2411 3953 5619 7225 8280 9489
1159 2423 4315 5647 7353 8301 9775
1175 2470 4403 5777 7382 8312 9832
1276 2509 4646 5914 7487 8350 9944
1377 2569 4683 5973 7535 8390
1411 2576 4690 6116 7565 8720
1504 2731 4902 6207 7705 8746
1609 2991 5217 6373 7863 8784
1663 3067 5253 6375 7897 9017

THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:01/06/24

DAY - THANGAM SERIES Dr No:241
1st Prize Rs.100000/- 375137
2nd Prize Rs.7000/- 66972
3rd Prize Rs.3500/-
21218 23897 28323 29131 31827
38981 41440 55738 84740 93368
4th Prize Rs.200/-
0393 1810 2863 3182 3473 3880 4451
4475 6730 7598
5th Prize Rs.100/-
0690 0878 2950 4042 4082 5903 6029
6254 6288 8978
6th Prize Rs.50/-
0124 2066 3682 4700 6173 7437 9452
0538 2177 3705 4877 6205 7683 9638
0611 2222 3848 4986 6463 7809 9662
0925 2249 3949 5131 6521 8149 9666
1084 2411 4006 5371 6659 8235 9751
1117 2678 4007 5376 6715 8590 9771
1199 2951 4119 5437 6881 8753 9887
1482 3091 4162 5551 6958 9047 9907
1522 3198 4206 5616 7134 9050 9927
1542 3397 4290 5651 7223 9094 9932
1632 3484 4293 5719 7261 9121
1750 3489 4462 5737 7338 9126
1784 3543 4607 5797 7373 9169
1878 3578 4631 5838 7419 9302
2059 3656 4634 6056 7435 9402

DAY - VAIRAM SERIES Dr No:100
1st Prize Rs.50000/- 719396
2nd Prize Rs.7000/- 19141
3rd Prize Rs.3500/-
06269 29556 49352 55038 63927
67366 80191 81868 96636 99816
4th Prize Rs.200/-
0721 0826 0961 2247 2934 5829 6430
6605 6935 8345
5th Prize Rs.100/-
1011 1567 1821 2554 3017 3841 3847
5062 7993 8272
6th Prize Rs.50/-
0044 1570 2754 4446 6109 7149 8526
0049 1754 2799 4523 6191 7204 8752
0056 1794 3167 4563 6326 7293 9148
0236 1834 3285 4565 6333 7302 9165
0391 1909 3457 4608 6440 7330 9185
0444 1910 3525 4719 6451 7464 9302
0445 2029 3561 4988 6486 7546 9672
0512 2036 3700 5321 6523 7628 9708
0539 2164 3757 5472 6654 7789 9885
0588 2416 3827 5473 6798 7877 9927
0675 2429 3971 5581 6868 7938
1031 2430 4036 5670 6917 8078
1123 2448 4275 5918 6946 8290
1339 2485 4392 5961 6988 8417
1372 2516 4430 5985 7032 8446

NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:01/06/24

DAY - NALLANERAM SERIES Dr No:241
1st Prize Rs.50000/- 195943
2nd Prize Rs.7000/- 34515
3rd Prize Rs.3500/-
00098 08743 13755 35600 40594
82092 89259 93934 96109 96400
4th Prize Rs.200/-
0356 1655 2245 2434 3091 7791 8124
8417 9404 9700
5th Prize Rs.100/-
0957 1053 1281 1401 4172 4186 4732
6064 7401 9919
6th Prize Rs.50/-
0230 1796 3348 5358 6550 7484 9088
0337 1886 3468 5417 6601 7536 9115
0388 1939 3581 5430 6641 7757 9310
0547 2003 3877 5467 6814 7845 9571
0551 2049 3922 5985 6936 7867 9590
0557 2106 4434 6022 6977 7996 9650
0689 2126 4763 6036 7141 8094 9778
1015 2146 4808 6046 7147 8112 9863
1023 2800 4868 6098 7262 8273 9916
1055 2860 4987 6158 7309 8552 9943
1268 2877 5105 6218 7351 8844
1310 2986 5114 6290 7363 8849
1393 3126 5155 6392 7370 8955
1456 3164 5236 6495 7384 9023
1772 3343 5318 6543 7418 9046

DAY - MANI SERIES Dr No:100
1st Prize Rs.50000/- 657873
2nd Prize Rs.7000/- 45902
3rd Prize Rs.3500/-
02426 02970 25714 28340 43399
51266 70207 70365 75018 80965
4th Prize Rs.200/-
2108 2282 3180 4955 6004 6723 6939
8407 8431 9026
5th Prize Rs.100/-
0796 1842 5485 6070 6871 7127 8555
9261 9353 9956
6th Prize Rs.50/-
0014 1306 2646 3982 5925 6985 8675
0054 1374 2757 4196 5948 6995 8913
0265 1410 2882 4247 6181 7033 8948
0388 1443 3050 4604 6240 7310 9168
0451 1525 3074 4740 6400 7459 9235
0462 1532 3114 4766 6470 7568 9247
0482 1902 3323 4775 6539 7787 9258
0490 2040 3361 5131 6563 7831 9428
0541 2071 3481 5271 6582 7874 9518
0615 2170 3519 5442 6592 8216 9649
0752 2185 3573 5488 6739 8470
1031 2353 3625 5607 6907 8553
1120 2354 3825 5661 6919 8568
1127 2603 3903 5884 6938 8618
1279 2645 3926 5924 6944 8658

KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:01/06/24

DAY - KUMARAN SERIES Dr No:241
1st Prize Rs.50000/- 957761
2nd Prize Rs.7000/- 43494
3rd Prize Rs.3500/-
01084 06871 13481 25905 31354
41930 45432 49983 86120 91793
4th Prize Rs.200/-
0404 2589 3510 4618 4865 5093 5997
6492 7195 8545
5th Prize Rs.100/-
0136 1753 2923 4485 4574 4627 6066
6325 6465 8727
6th Prize Rs.50/-
0157 1416 2709 4199 6306 7869 9282
0255 1448 2789 4312 6535 7999 9293
0556 1460 2989 4316 6790 8025 9333
0578 1468 3141 4708 7129 8121 9534
0583 1635 3313 4731 7136 8217 9546
0615 1669 3317 4756 7192 8243 9560
0630 1717 3399 4849 7357 8362 9660
0660 1819 3560 5174 7414 8388 9736
0719 1886 3611 5201 7524 8504 9856
0843 1901 3633 5544 7628 8521 9947
0926 2049 3779 5691 7731 8572
0989 2089 3787 5744 7751 8789
1072 2108 3820 6032 7759 9003
1275 2182 3836 6176 7818 9065
1299 2519 4187 6206 7851 9202

DAY - VISHNU SERIES Dr No:241
1st Prize Rs.50000/- 285243
2nd Prize Rs.7000/- 63941
3rd Prize Rs.3500/-
19591 32611 50925 52582 58345
61647 86843 90858 91864 95981
4th Prize Rs.200/-
3176 5454 5931 6654 6781 7772 8255
8456 9088 9778
5th Prize Rs.100/-
1913 2007 2851 4757 5806 6768 7258
7298 8356 9000
6th Prize Rs.50/-
0242 1097 1935 3609 5441 7059 9265
0332 1139 2121 3864 5675 7174 9330
0358 1193 2124 3879 5721 7315 9377
0367 1262 2201 3933 5855 7408 9379
0380 1387 2230 4079 5873 7496 9592
0496 1401 2246 4148 5970 7505 9631
0517 1476 2388 4364 6111 7571 9794
0521 1623 2483 4505 6177 7723 9804
0529 1624 2619 4550 6257 7737 9828
0714 1724 2862 4799 6400 7831 9874
0735 1730 2980 4868 6445 8250
0783 1766 3158 4891 6477 8546
0790 1790 3217 4973 6509 8727
0930 1849 3257 5075 6579 8893
1080 1914 3397 5370 6722 8930

SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:01/06/24

SWARNALAXMI SERIES Dr No:241
1st Prize Rs.50000/- 546434
2nd Prize Rs.7000/- 79828
3rd Prize Rs.3500/-
13549 24216 24678 35405 46777
57855 68847 79278 81591 92578
4th Prize Rs.200/-
0950 1685 2732 3559 4372 5958 6109
6826 8587 9798
5th Prize Rs.100/-
0348 1417 2997 4908 5080 5293 5985
6623 7096 7277
6th Prize Rs.50/-
0004 1306 2858 4345 6361 8156 9125
0038 1388 2967 4888 6397 8169 9301
0060 1584 3140 4938 6415 8171 9434
0333 1585 3424 5022 6461 8238 9519
0385 1921 3457 5122 6616 8388 9662
0396 2079 3599 5408 6700 8452 9688
0446 2100 3630 5427 6741 8632 9769
0482 2183 3807 5526 6860 8689 9801
0503 2240 3914 5609 7182 8741 9802
0850 2395 4001 5617 7438 8853 9982
0934 2459 4106 5675 7452 8906
1108 2568 4201 5971 7490 8908
1192 2642 4218 6172 7748 9055
1266 2682 4227 6209 7944 9071
1302 2725 4270 6347 7997 9080

DAY - LION SERIES Dr No:100
1st Prize Rs.50000/- 612929
2nd Prize Rs.7000/- 45973
3rd Prize Rs.3500/-
12170 23830 34143 34818 45560
56359 67796 78531 89286 91339
4th Prize Rs.200/-
2587 2866 3478 4423 5990 6511 7181
7469 7485 7882
5th Prize Rs.100/-
0320 1025 1289 2983 3192 6531 7263
7394 7487 9020
6th Prize Rs.50/-
0146 1673 3212 5202 6423 7216 9291
0180 1764 3238 5223 6495 7251 9375
0378 2011 3295 5456 6544 7433 9428
0408 2038 3471 5486 6591 7569 9434
0436 2076 3592 5684 6601 7575 9494
0548 2092 3647 5822 6674 7597 9546
0572 2142 3816 5849 6684 7856 9631
0577 2342 3925 5884 6706 7978 9775
0794 2459 4045 5887 6718 8179 9927
0815 2472 4140 5951 6810 8201 9942
1049 2602 4216 6148 6958 8482
1089 2645 5057 6186 6974 8543
1183 2975 5089 6237 7165 8630
1368 3072 5155 6395 7169 8685
1661 3199 5196 6421 7205 8789

# మళ్లీ విజయం మనదే

>> దేశంలో రాష్ట్రంలో విద్యా,ఉపాధి అవకాశాలు పెంచామన్నారు.భారీ పారిశ్రామిక పెట్టుబడులు. జాతీయ అంతర్జాతీయ స్థాయిలో తెచ్చామన్నారు. ఇప్పటికే మూడు లక్షలకుపైగా ఉద్యోగాలు కల్పించామన్నారు.గ్రామ సచివాలయ వ్యవస్థలోనే రెండు లక్షల ఉద్యోగాలు,వైద్య రంగంలో 53వేల ఉద్యోగాలు, అధ్యాపకరంగంలో ,గ్రూప్ సర్వీస్సుల్లో ఉద్యోగాలు ఇచ్చామన్నారు. ఏ విషయంలో నైనా మనం ఇచ్చిన వాగ్దానం తప్పలేదన్నారు. ఎన్నికల ప్రణాళికలో రేపటిని ఎన్నో విప్లవాత్మక మార్పులు తీసుకుని వచ్చామన్నారు. మనం రూపొందించిన నవరత్నాలు ఫేస్ ఎన్నికల ప్రణాళి కలను ప్రజలు దగ్గరకు తీసుకుని వెళ్లామన్నారు. ప్రజలు మన ప్రణాళికను నమ్మారు కాబట్టే ఓట్లు వేసారన్నారు. నవరత్నాలు ఫేస్‌లో మనం అమలులోఉన్న సంక్షేమపథకాలను అమలు చేస్తూ, వాటి లబ్ధి మొత్తాన్ని పెంచుతామన్నారు.

**విదేశీ పర్యటన ముగించుకుని రాష్ట్రానికి చేరుకున్న సిఎం జగన్**

సిఎం రోజుల విదేశీపర్యటను ముగించుకుని శనివారం ఉదయం రాష్ట్రానికి చేరుకున్నారు. లండన్‌నుంచి ప్రత్యేక విమానం(గన్నవరం) ఎయిర్ పోర్టుకు చేరుకున్న సిఎం జగన్ ఆయన సతీమణ భారతికి రాష్ట్రమంత్రులు, శాసనసభ్యులు, శాసన మండలి సభ్యులు,పార్టీనేతలు ఘన స్వాగతం పలికారు. ఎంపీలు విజయసాయిరెడ్డి,,నందిగం సురేష్, మంత్రులు జోగి రమేష్, చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ, కారుమూరి నాగేశ్వరరావు, మెరుగ నాగార్జున,కొట్టు సత్యనారాయణ, ఎమ్మెల్యేలు వల్లభనేని వంశీ, వెల్లంపల్లి శ్రీనివాస్,కైలే అనిల్‌కుమార్, ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి, టీజె సుధాకర్‌బాబు, కోన రఘుపతి,,ముదునూరి ప్రసాదరాజు, శిల్పా చక్రపాణిరెడ్డి,ఎమ్మెల్సీలు తలశిల రఘురామ్,రుహుల్లా, మొండితోక అరుణ్‌కుమార్, మైలవరం ఎమ్మెల్యే అభ్యర్థి సర్నాల తిరుపతిరావు,విజయవాడ వెస్ట్ ఎమ్మెల్యే అభ్యర్థి షేక్ ఆసిఫ్, గుంటూరు ఈస్ట్ ఎమ్మెల్యే అభ్యర్థి నూర్ ఫాతిమా, ఏలూరు పార్లమెంటు అభ్యర్థి కారుమూరు సునీల్‌లు ఘన స్వాగతం పలికారు.

# వివేకా హత్యకేసుపై వ్యాఖ్య తగదు

>> ఏ కేసు విషయంలోనైనా తమ కింద సిబ్బందికి విచారణలో సూచనలు చేయడం సాధారణమన్నారు.తనపై కొన్ని రాజకీయ అపోహలున్నాయన్నారు.తాను బాధ్యత కలిగిన పోలీసు అధికారిగానే వ్యవహరించానన్నారు.టీడీపీ హయంలో 23 మంది ఎంఎల్‌ఏలు టీడీపీలోకి రావడానికి తాను కారణమనడం సరికాదన్నారు. ఇది రాజకీయ కోణంలో జరిగిందన్నారు.అది రాజకీయాంశం అన్నారు.2019లో పరిపాలనా విధానంలో స్పష్టమైన మార్పు కన్పించిందన్నారు. తన విషయంలో అనుచిత మార్పులు చోటు చేసుకున్నాయన్నారు.చేయని తప్పుకు సస్పెండ్ అయ్యానన్నారు.దీనిలో తన తప్పు లేదు కాబట్టే సుదీర్ఘ పోరాటం చేసానన్నారు.తాను ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తూ రిటైర్ అయ్యానన్నారు. తనపై కేసులు న్యాయస్థానంలో ఉన్నాయన్నారు. అధికారులు ఎన్నో వెలుగు చూశారు.నాయకులు వాటిని విశ్లేషణ చేసుకునే దిశలో ఉండాలన్నారు.తాను ఏ తప్పు చేసానో తెలియకుండా నాయకులు వ్యవహరించారు.ఆందరి జీవితాలు ఒకే విధంగా ఉండవు.అయిదేళ్లు నేను న్యాయం కోసం పోరాటం చేసానన్నారు.ఇది తన ఉద్యోగం అను కున్నానన్నారు.నేను సమాజ హితం కోసం నా పనినేను చేసుకుని పోతాను.శేషజీవితం ప్రశాంతంగా గడుపుతానన్నారు.నేను ప్రజల మంచిని కోరుకుంటునే ఉంటానన్నారు.

# ఏడోవిడత పోలింగ్ 59.45%

## 57 నియోజకవర్గాల్లో 904 మంది పోటీ

**న్యూఢిల్లీ, జూన్ 1:** సార్వత్రిక ఎన్నికల్లో చిట్టచివరి అంకం ఏడో విడత పోలింగ్‌లో రాత్రి 8.45 గంటలకు 59.45శాతం పోలింగ్ నమోదయిందని ఎన్నికల సంఘంప్రకటించింది. సిక్కిం, అరుణాచల్‌ప్రదేశ్, ఆంధ్రప్రదేశ్, ఒడిశా రాష్ట్రాల్లోని అసెంబ్లీలకు కూడా ఎన్నికలు పూర్తిఅయ్యాయి. ఓటర్లు ఎంతో సంయమనం పాటించి పెద్ద ఎత్తున పోలింగ్‌కేంద్రాలకు తరలివచ్చి స్వేచ్ఛగా నిర్భయంగా ఓటువేసారని సిఇసి రాజీవ్‌కుమార్ అభినందనలు తెలిపారు. ఏడో విడతలో ఎనిమిది రాష్ట్రాలు కేంద్ర పాలితప్రాంతాల్లో 57 నియోజకవర్గాలకు పోలింగ్ పూర్తి అయింది. మొత్తం 904 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో నిలిచారు. ఈ ఏడో విడతతో మొత్తం పార్లమెంటు ఎన్నికల పోలింగ్‌ప్రక్రియ పూర్తి అయిందని, ఓట్లలెక్కింపు జూన్ నాల్గవ తేదీ జరుగుతుందని ఎన్నికల సంఘంప్రకటించింది.



శనివారం కోల్‌కతాలో ఓటు వేసిన అనంతరం విక్టరీ మార్కును చూపుతున్న సిఎం మమతా బెనర్జీ

# సమ ఉజ్జీ పోటీ!

>> మహిళా ఓటర్లు అధికార వైకాంగ్రెస్‌కు ఓటు వేసినట్లు వెల్లడించాయి.50 నుంచి 51.5శాతం వరకు పురుషులు టిడిపికి మద్దతుగా నిలిచినట్లు తెలిపాయి.ఇదే సందర్భంలో లోక్‌సభ నియోజకవర్గాల్లో ఎన్డీఏ కూటమి,వైకాంగ్రెస్ పార్టీ పోటాపోటీగా ఎంపి స్థానాలు సాధిస్తాయని స్పష్టం చేసాయి.సంక్షేమాభివృద్ధి పథకాలు,సుపరిపాలనతో విప్లవాత్మక మార్పులు తెచ్చిన సిఎం జగన్ ప్రభుత్వానికి క్లైర్లరని రాజకీయ విశ్లేషకులు వ్యాఖ్యానిస్తుంటే, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్, ఉద్యోగులు నిరసనగా,ప్రధాని నరేంద్రమోడి ఇమేజ్ టిడిపి (ఎన్డీఏ కూటమి)కి లాభించే దిశలో ఉన్నాయని కొందరంటున్నారు.కౌంటింగ్ రోజు మాత్రమే ఈ అంచనాలు ఎంత వరకు ఫలిస్తాయో వెల్లడవుతుంది. ఇక ఎగ్జిట్ పోల్స్‌కు సంబంధించి ప్రజలు ఎక్కువ ఆసక్తి కనబరిచిన ఆరా మస్తాన్ సంస్థ మాత్రం ఎపిలో తిరిగి అధికారంలోకి వస్తుందని చెప్పింది.ఈ సంస్థ వైకాంగ్రెస్ మరో సారి అధికారంలోకి వస్తుందని అసెంబ్లీ స్థానాల్లో 94 నుంచి 104 స్థానాల్లో గెలవబోతుందని తెలిపింది.13-15 నుంచి లోక్‌సభ స్థానాల్లో వైకాంగ్రెస్ గెలుస్తుందని తెలిపింది.లోక్‌సభ ఎన్నికల్లో పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిలకు డిపాజిట్లు రావని విషయాన్ని స్పష్టం చేసింది. ఎపి అసెంబ్లీ ఎన్నికల్లో వైకాంగ్రెస్‌పార్టీ 98 నుంచి 116 వరకు , టిడిపి 59-77 వరకు సీట్లు వస్తాయని ఆత్మసాక్షి సంస్థ అంచనా వేసింది.వైకాంగ్రెస్‌కు 117 నుంచి 120,టిడిపికి 46 నుంచి 50 సీట్లు దక్కవచ్చని రెస్ సంస్థ తెలిపింది.ఏపీలో 175 అసెంబ్లీ స్థానాలకు,25 పార్లమెంటు స్థానాలకు ఎన్నికలు జరిగాయి.ఈ ఎన్నికలో అధికార వైకాంగ్రెస్ పార్టీ ఒంటరిగా, టిడిపి, జనసేన.బిజెపి కూటమిగా.కాంగ్రెస్. సిపిఐ, సిపిఎం కూటమిగా పోటీ చేసాయి.కుప్పం నుంచి టిడిపి అధినేత చంద్రబాబు,పిఠాపురం నుంచి జనసేన అధినేత పవన్ కల్యాణ్,పులివెందుల నుంచి సిఎం జగన్ పోటీ చేసారు.

# గ్యాస్ లీక్

>> పారు. కర్మాగారం ట్రైలర్ దశలోనే ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. ఏదైనా ప్రాణాపాయం సంభవించినట్లు ఐతే కేసు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. ఇందులో 25మంది అమ్మాయిలు ఉన్నారు. ఏకో అల్యూమినియం కర్మాగారంలో గ్యాస్‌లీక్ అయిన ప్రమాదంలో సుమారు 30మందికి పైగా తీవ్ర అస్వస్థతకు గురయ్యారని తెలుసుకున్న తిరుపతి ఎంపీ గురుమూర్తి హుటాహుటిన రేణిగుంట బాలాజీ హాస్పిటల్‌కి వెళ్లి బాధితులను పరామర్శించారు. అస్వస్థతకు గురైన వారందరికి మెరుగైన వైద్య సేవలు అందించాలని హాస్పిటల్ యాజమాన్యాన్ని కోరారు. అనంతరం సిఎంఆర్ కర్మాగారం ప్రతినిధులతో మాట్లాడి ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. పొల్యూషన్ బోర్డు వారు నిర్లక్ష్యంగా అనుమతులు ఇవ్వడం వల్లనే ఇలాంటి ప్రమాదాలకు చవిచూడాల్సి వస్తోందని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# 'ధ్యానయోగం'

>> ఉన్న తమిళకవి తిరువళ్ళువర్‌కు నివాళులర్పించారు.వివేకానంద శిలాస్మారకం పక్కనే చిన్న దీవిపై ఏర్పాటుచేసిన 133 అడుగుల ఎత్తయిన ఈభారీ విగ్రహం వద్దకు ఆయన పడవలో చేరుకున్నారు. మళ్లీ తిరిగి కన్యాకుమారి తీరానికి వచ్చేసారు. ప్రధాన ధ్యానసమయంలో కేవలం ద్రాక్షరసం,నారికేళ జలం మాత్రమే సేవించారు. గురువారం సాయంత్రం ఆరుగంటలకు ప్రారంభించిన ధ్యానం శనివారం సాయంత్రం విరమించారు. శనివారం ఉదయం కూడా సూర్యునికి అర్ఘ్యం వదిలారు. సుమారు 131 ఏళ్లక్రితం స్వామి వివేకాంద ఇక్కడ ధ్యానం చేసారు.

# బెంగాల్ ఉద్రిక్తం

>> కేంద్రంలో ఒక సియు, ఒక బియు, రెండు వివిపాట్‌మెషిన్లను తీసుకెళ్లి చెరువులో వేసారు. అయితే అన్ని కేంద్రాల్లోను పోలింగ్ ఎలాంటి ఆటంకాలు లేకుండా కొనసాగింది. కొత్తగా ఇవిఎంలు, పత్రాలను సెక్టార్ అధికారికి క్షణాల్లో అందచేసినట్లు బెంగాల్ సిఇఒ చెప్పారు. ఈ సంఘటనలపై ఎఫ్ఐఆర్ నమోదుచేసినట్లు తెలిపారు. ఇక బసీర్హట్ నియోజకవర్గంపై అన్ని పార్టీలు ఫోకస్ పెంచాయి. సందేశ్‌ఖలి బాధితురాలిని ఇక్కడ బిజెపి అభ్యర్థిగా పోటీకి దించారు. దీనితో టిఎంసికి కూడా ఈ నియోజకవర్గం ప్రతిష్టాత్మకంగా మారింది. స్థానిక మహిళలు కర్రలు చేతపట్టుకుని టిఎంసి కార్యకర్తలు, రాష్ట్రపోలీసులను ఎదిరించారు. టిఎంసి సస్పెండ్ చేసిన షాజహాన్ మద్దతుదారులు తమను భయపెడుతున్నారని వారు చెపుతున్నారు. అయితే రాష్ట్రపోలీసులు మాత్రం స్థానిక బిజెపి మద్దతుదారులు ఓటర్లపై దాడిచేయడంతోనే ఘర్షణ మొదలయిందన్నారు. టిఎంసి జాతీయ కార్యదర్శి అభిషేక్ బెనర్జీ పోటీచేస్తున్న డైమండ్ హార్బర్‌లో టిఎంసి, బిజెపి మద్దతుదారులమధ్య తీవ్రస్థాయిలో ఘర్షణలు జరిగాయి. బిజెపి అభ్యర్థి అభిజిత్‌దాస్ టిఎంసి అక్రమాలకు పాల్పడుతోందని ఆరోపిస్తే టిఎంసివాటిని తిప్పికొట్టింది. చాదవ్‌పూర్‌లోని గంగూలీ బగాన్ వద్ద సిపిఎం కార్యకర్తలపై టిఎంసి కార్యకర్తలు దాడికి దిగారని, వారి క్యాంపు కార్యాలయాలను దగ్ధంచేసారని పరస్పరం అరోపణలుచేసుకున్నారు. సిపిఎం ఓటర్లను భయపెడుతోందని టిఎంసి ఆరోపించింది. ఇక దక్షిణ 24 పరగణాల జిల్లాలోకూడా టిఎంసి బిజెపి కార్యకర్తలమధ్య తీవ్రస్థాయి ఘర్షణలు జరిగాయి. ఇట్‌కోలా పంచాయితీపరిధిలో రాళ్లురువ్విన సంఘటనలు నమోదయ్యాయి. బెంగాల్ అసెంబ్లీ విపక్షనేత సువేందు అధికారి, బిజెపి ఐటిసెల్ చీఫ్ అమిత్‌మాలవీయ నిరసనల విడియోలను సోషల్‌మీడియాలోపోస్టుచేసారు. ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తన పార్టీ గూండాలను రాష్ట్రపోలీసులతో ఓటర్లను భయపెడుతోందన్నారు. ఇక భంగార్‌లో టిఎంసి, ఐఎస్‌ఎఫ్ కార్యకర్తల మధ్య తీవ్రస్థాయిలో ఘర్షణలు చోటుచేసుకున్నాయి. ఐఎస్‌ఎఫ్ మహిళా కార్యకర్తపై దాడులు జరిగాయని ఇరుపార్టీలు రాళ్లురువ్వుకున్నాయి. అభ్యర్థి నూర్ ఆలమ్‌ఖాన్ వాహనాన్ని ధ్వంసంచేసారు. బెంగాల్‌లోని తొమ్మిది స్థానాల్లో అంటే దందమ్, బరసాత్, బసీర్హట్; జయ్‌నగర్; మథురాపూర్, డైమండ్ హార్బర్; జాదవ్‌పూర్, కోల్‌కత్తా దక్షిణ్, కోల్‌కత్తా ఉత్తర్‌లలో పోలింగ్ ఉదయం ఏడు గంటలకు ప్రారంభం అయి సాయంత్రం ఆరుగంటలవరకూ కొనసాగింది. ఈసారి పోటీలోప్రముఖులు అభిషేక్ బెనర్జీ డైమండ్ హార్బర్, బిజెపి రేఖాపాత్ర బసీర్హట్, సిపిఎం సుజన్‌చక్రవర్తి దమ్‌దమ్ నియోజకవర్గాల నుంచి పోటీలో ఉన్నారు. మొత్తం 1020 కంపెనీల సిఎపిఎఫ్ బలగాలు వచ్చాయి. 978 బృందాలు పోలింగ్ డ్యూటీలో ఉన్నాయి. 1960 క్యూఆర్‌టి టీమ్‌లు కూడా రాష్ట్ర వ్యాప్తంగా నియమించారు.

# డయేరియాతో విలవిల

>> తీవ్రతకు తగినట్లు ఆయా ప్రాంతాల్లో శానిటేషన్,ఇతర చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు.ప్రస్తుతం అజిత్‌సింగ్ నగర్, పాయకాపురం, సుందరయ్య నగర్ ప్రాంతాల్లో డయేరియా వ్యాధితో ఇద్దరు మహిళలు, బాలుడు మృతి చెందినట్లు సమాచారం. ఇక మొగల్రాజపురం ఆయుర్వేద క్లినిక్, సిపిఎం భవనాల్లో ఆరోగ్యశాఖ ప్రత్యేక వైద్యశిబిరాలను నిర్వహిస్తున్నట్లు వెల్లడించింది. ఇతర ప్రాంతాల్లో అర్బన్ క్లినిక్‌లో సేవలు అందిస్తున్నామని వెల్లడించింది. డయేరియా ప్రబలివుందని చెబుతున్న ప్రతి ప్రాంతంలో ఆరోగ్యకార్యకర్తలు ఇంటింటికి తిరుగుతున్నారని తెలిపారు. మరో పక్క డయేరియా బాధితులకు సిపిఎం సెంట్రల్ అభ్యర్థి సిహెచ్‌బాబురావు నేతృత్వంలో ఆ పార్టీ కార్యకర్తలు ప్రత్యేక వైద్యశిబిరాలకు తరలించి చికిత్స ఇపిస్తున్నారు. ఆయా ప్రాంతాల్లో డయేరియా బారిన పడిన వారి నుంచి రక్త పరీక్షలకు శాంపిల్స్‌ను వైద్య ఆరోగ్య శాఖ సేకరించింది.ఈ ఫలితాలు వెల్లడించాల్సి వుంది. మొగల్రాజపురం, అజిత్‌సింగ్‌నగర్ ప్రాంతాల్లో మంచి నీటి పైపు లైన్లు డ్రైనేజీలు మీదుగా వెళ్లడం,ట్యాంకులు కడిగిన తరువాత ఆ నీటిని వేరే మార్గంలో బయటకు విడుదల చేయకుండా కుళాయిలకు వదలడం వంటి నిర్లక్షపు పనులు కారణంగా నీరు కలుషితమై ఉండవచ్చని ప్రజలు భావిస్తున్నారు.

**అధికారులు స్పందించాలి: విపక్షనేత చంద్రబాబు**

విజయవాడలో విజృంభిస్తున్న డయేరియా అంశాన్ని అధికారులు దృష్టిపెట్టి నియంత్రించేందుకు చర్యలు తీసుకోవాలని విపక్షనేత నారా చంద్రబాబు నాయుడు విజ్ఞప్తి చేసారు.వారం రోజులు వివిధ ప్రాంతాల్లో డయేరియా రోగులు రోజుకు పెరుగుతుండటం.తొమ్మిది మంది ఈ వ్యాధి లక్షణాలతో మరణించడం ఆందోళకరం అన్నారు.కలుషిత నీరు సరఫరా కారణంగానే ప్రజలు ప్రాణాలు పోయే పరిస్థితి వచ్చిందన్నారు.దీనిపై అధికారులు స్పందించి తక్షణ చర్యలు తీసుకోవాలన్నారు.డయేరియాతో కాకుండా ఇతర అనారోగ్య కారణాలతో వీరంతా చనిపోయారనడం సరికాదన్నారు.

కలుషిత నీటిపై ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదులపై అధికారులు స్పందించాలని డిమాండ్ చేసారు.బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలవాలన్నారు. సిపిఎం నాయకుడు చిగురుపాటి బాబురావు విజయవాడలో డయేరియా పెరుగుతున్న పూర్తి అలసత్వంతో అధికార యంత్రాంగం వ్యవహరి స్తోందని ఆరోపించారు.

## వారం - వర్జ్యం

తేది : 02-06-2024, ఆదివారం,
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
వైశాఖమాసం, ఉత్తరాయనం,
వసంత ఋతువు, కృష్ణ పక్షం
ఏకాదశి రా. 2.42,
రేవతి రా. 1.40,
వర్జ్యం ప,2,27-3.57,
దు.సా. 4.58-5.50,
శుభసమయం ఉ. 7.45-8.30,
రా. 11.20-12.00
రాహుకాలం - సా. 4.30-6.00

## వార్తాఫలం

**మేషం :** ముఖ్యమైన వ్యవహారాలలో విజయం సాధిస్తారు. విందు, వినోదాలు, శుభకార్యాలలో చురుకుగా పాల్గొంటారు.

**వృషభం :** వివాదాలకు, కోపతాపాలకు, దూరంగా వుండండి. బంధువులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**మిథునం:** పనులు సకాలంలో పూర్తి చేస్తారు. దూరప్రాంతాలనుండి విలువైన సమాచారం అందుతుంది.

**కర్కాటకం :** ఆరోగ్య సమస్యలు, కొంత వరకు తీరుతాయి. సంతానం నుండి శుభవార్తలు వింటారు.

**సింహం :** ఆర్థిక లావాదేవీలు సంతృప్తికరంగా ఉంటాయి. అనుకున్న పనులు విజయవంతంగా సాగుతాయి.

**కన్య :** ఇంటర్వ్యూలు,పోటీపరీక్షలలో విజయం సాధిస్తారు. కార్యజయం కలుగుతుంది.

**తుల :** ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా జీవిత భాగస్వామి సలహాలు తీసు కుంటారు. సన్నిహితుల నుండి ఆహ్వానాలు.

**వృశ్చికం:** ఆర్థిక పరిస్థితి మెరుగు పడుతుంది. దూరపు బంధువులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**ధనుస్సు:** వివాహ, యత్నాలకు అనుకూలమైన కాలం ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి.

**మకరం:**పనుల్లో విజయం సాధిస్తారు. ఆర్థిక వ్యవహారాలున ఆశాజనకంగా సాగుతాయి.

**కుంభం :** ప్రయాణాలు లాభసాటిగా సాగుతాయి. ఆరోగ్యం, వాహనాలు విషయంలో నిర్లక్ష్యం తగదు.

**మీనం :** పనుల్లో ఆటంకాలు ఎదురైనా సన్నిహితుల సహాయం అందుతుంది. గృహ నిర్మాణ ఆలోచనలు సాగిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# బిసిలను ఓటు బ్యాంకుగానే చూస్తున్న రాజకీయపార్టీలు



హనుమంతుని ఆలయంలో పూజల్లో పాల్గొన్న కేసన శంకరరావు తదితరులు

- సామాజిక న్యాయసాధనే లక్ష్యంగా ఉద్యమం
- రాష్ట్ర బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు 'కేసన'

**అమరావతి, జూన్ 1, ప్రభాతవార్త ప్రతినిధి:** అణగారిన వర్గాలకు చెందిన బిసి,ఎస్సీ,ఎస్టీ,మైనారిటీలకు తమ జనాభా దామాషా ప్రకారం వాటాల, కోటాలను కేటాయించి ఉన్నత వర్గాలతో సమానస్థాయిలో అభివృద్ధి చెందేలా అన్నివర్గాల సాధికారతకు కృషిచేయటమే సామాజిక న్యాయం అని ఆంధ్రప్రదేశ్ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు కేసన శంకరరావు అన్నారు. హనుమాన్ జయంతి సందర్భంగా జరిగిన ప్రత్యేక పూజల్లో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఏవో కొన్ని పదవులు కొద్దిమంది అట్టడుగువర్గ నాయకులకు ఇచ్చి, కొద్దిపాటి సంక్షేమ పథకాలను అమలు జరిపినంతమాత్రానే అణగారిన వర్గాలకు సామాజిక న్యాయాన్ని అందించించినట్టుగా భావించరాదన్నారు. పలు ప్రాజెక్టులు, పరిశ్రమలు, పెద్దపెద్ద భవంతులతో మహానగరాలను నిర్మించినంత మాత్రాన పేదలు, బడుగు, బలహీనవర్గాల అభివృద్ధి జరిగినట్టు కాదన్నారు. దేశ జనాభాలో 85శాతంగా ఉన్న బలహీనవర్గాల అందరికీ విద్య, వైద్యం, వర్తక, వాణిజ్య, పారిశ్రామిక రంగాలు, వ్యవసాయం ఇతర సమాజిక వనరులన్నింటిలోనూ, సామాజిక, రాజకీయ, ఆర్థిక రంగాలన్నింటిలనూ తమ జనాభా దామాషా మేరకు వాటా కోటాలను కేటాయించి సమగ్ర అభివృద్ధి జరిగినపుడే, సామాజిక న్యాయం అందించినట్లవుతుందని, అదే నిజమైన మానవాభివృద్ధిగా భావించాలని అన్నారు. కానీ నేడు దేశంలోని అణగారిన వర్గాల ప్రజలను ఓటుబ్యాంకుగానే రాజకీయపార్టీలు చూస్తు న్నాయి తప్ప, సామాజిక న్యాయానిన మాత్రం అందించటం లేదన్నారు. అధికారంలోఉన్నపుడు ఒక మాట, ప్రతిపక్షంలో ఉన్నపుడు మరోమాటగా అధికార, ప్రతిపక్ష పార్టీలు, అట్టడుగువర్గాలకు సామాజిక న్యాయాన్ని అందించే విషయంలో మాట మార్చుతున్నారే తప్ప, చిత్తశుద్ధితో అమలుకు పూనుకోవటం లేదని తెలిపారు. ఇటీవల పార్లమెంట్ ఆమోదించిన మహిళా రిజర్వేషన్ చట్టంలో, అణగారిన వర్గాలకు చెందిన బిసి మహిళలకు సబ్ కోటా ఇచ్చేలా సవరణ ప్రతిపాదనకు గానీ, కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వశాఖ ఏర్పాటుకుగానీ, బిసి సబ్‌ప్లాన్ ఏర్పాటుకుగానీ, చట్టసభల్ల బిసి రిజర్వేసన్ల గురించిగానీ, ఏ రాజకీయపార్టీ పార్లమెంట్‌లో నిలదీయకపోవటం శోచనీయమన్నారు. అణగారిన వర్గాలకు జనాభా దామాషా ప్రకారం వానికి సముచిత స్థానాన్ని కల్పించినపుడే రాజకీయంగా, సామాజికంగా న్యాయం జరినట్టు అవుతుందన్నారు. అందుకే మహాత్మా పూలే, డాక్టర్ అంబేద్కర్‌ల ఆలోచనలకు మేరకు 'సామాజిక న్యాయ సాధనే లక్ష్యం'గా బిసిలు, మిగతా ఎస్సీ,ఎస్టీ, మైనారిటీలను కలుపుకుని ఐక్యంగా ఉద్యమిద్దామని కేసన పిలుపునిచ్చారు.

## ఎమ్మెల్యే పిన్నెల్లి నుంచి తనకు ప్రాణహాని ఉందంటూ టిడిపి ఎన్నికల ఏజెంట్ సుప్రీంకోర్టులో పిటిషన్

**విజయవాడ,జూన్1,ప్రభాతవార్తప్రతినిధి:** మాచర్ల ఎంఎల్‌ఏ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి నుంచి తనకు ప్రాణహని ఉందంటూ పాల్వాయిగేట్ పోలింగ్ కేంద్రంలో టీడీపీ ఏజెంట్‌గా వ్యవహరించిన శేషగిరిరావు సుప్రీం కోర్టును ఆశ్రయించారు. పిన్నెల్లికి హైకోర్టు ఇచ్చిన అరెస్ట్ మినహాయింపు ఆదేశాలను రద్దు చేయాలని ఆ పిటిషన్‌లో కోరారు. ఈవీఎం ధ్వంసం చేసిన ఘటనలో తనపై దాడి చేసినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో కౌంటింగ్ రోజు కుడా హింసకు పాల్పడే ప్రమాదం ఉందన్నారు, ఈవీఎం ధ్వంసం చేసిన ఘటనపై శేషగిరిరావు మరో పిటిషన్ కుడా దాఖలు చేసాడు, ఆధారాలు ఉన్నప్పటికి ఎమ్మెల్యే పేరు, అనుచరుల పేర్లు లేకుండా కేసు పెట్టినట్లు పేర్కొన్నారు. గుర్తు తెలియని వ్యక్తులంటూ ఎమ్మెల్యేకు అనుకూల రీతిలో వ్యవహరించారన్నాడు, ఈ అంశాలను హైకోర్టు పరిగణనలోకి తీసుకోకుండా ముందస్తు బెయిల్ మంజూరు చేసినట్లు తెలిపాడు. అంత తీవ్ర ఘటనలు జరిగినప్పటికి బెయిల్ రావడం ఆందోళన కలిగిస్తోందన్నారు.

ఈ రెండు పిటిషన్లపై సుప్రీం కోర్టు సోమవారం విచారణ చేపట్టనుంది.

# తిరుమల సమాచారం

## కలియుగవైకుంఠంలో 'జైశ్రీరామ్ నినాదం'

- హనుమజ్జయంతిన వేడుకగా అభిషేకాలు



**తిరుమల,జూన్ 1 ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం ఏడుకొండల్లో శనివారం ఉదయం నుండి రాత్రి వరకు "జైశ్రీరామ్" నినాదాలు ప్రతిధ్వనించాయి. హనుమజ్జయంతి పర్వదినం సందర్భంగా శనివారం ఉదయం తిరుమలలో మరో ప్రసిద్ధ క్షేత్రం అంజనాద్రి పర్వతాల్లో జన్మించిన "బాలాంజనేయస్వామి ఆలయంలో బాలాంజనేయునికి, అంజనా దేవికి" విశేష అభిషేకాలు నిర్వహించారు. ఆంజనేయస్వామి జన్మస్థలంగా ఆకాశగంగ ప్రాంతంలోని అంజనాద్రి పర్వతంపై వందల సంవత్సరాల క్రిందట అంజనాదేవి సమేత బాలాంజనేయస్వామి వెలిసినట్లు చారిత్రక ఆధారాలు, పురాణాల కథనంతో నాలుగేళ్ళ క్రిందట టిటిడిఅధికారులు పునరుద్ధాటించారు. శనివారం ఎంతో విశిష్టమైన రోజు కావడం, హనుమజ్జయంతి పర్వదినం రావడంతో బాలాంజనేయస్వామికి **ఉపచారాలు, పంచామృత :** స్నపన తిరుమంజనం నిర్వహించారు. లోకక్షేమం కోసం స్వామికి ఎంతో ప్రీతిపాత్రమైన మల్లెలతో సహస్ర నామార్చన జరిపించారు. అంతకుముందు ఉదయం టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, వైఖానస ఆగమ సలహాదారుడు మోహనరంగాచార్యులు, ఆలయ పార్‌పత్తేదార్ తులసీప్రసాద్, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, డిప్యూటీ ఇఒ సెల్వం, వేదవిజ్ఞానపీఠం పండితులు పాల్గొని స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించారు. బాలాంజనేయస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

**జపాలి తీర్థంలో...:** తిరుమలగిరుల్లోని పాపవినాశనం మార్గంలో జపాలి తీర్థంలో కొలువైన ఆంజనేయస్వామికి హనుమజ్జయంతి పర్వదినాన టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి పట్టువస్త్రాలు సమర్పించారు. జపాలి మహర్షి త్రేతాయుగంలో ఆకాశగంగలో స్నానం చేయడంతో హనుమంతుడు ప్రత్యక్షమై వరాలిచ్చారని,అనంతరం ఇక్కడ జాపాలి తీర్థంలో హనుమంతుని విగ్రహాన్ని ప్రతిష్టించారని తెలిపారు. ఇక్కడి స్వామివారిని, స్వామి జన్మస్థలం అంజనాద్రిని భక్తులు దర్శించుకునేలా ఏర్పాట్లు చేశారు. అలాగే ఏడుకొండల వెంకన్న ఆలయానికి ఎదురుగా ఉన్న బేడి ఆంజనేయాస్వామి ఆలయంలో స్వామివారికి వేదమంత్రోచ్ఛరణలతో ప్రత్యేక అభిషేకాలు చేశారు. ఆలయ అర్చకులు భక్తులకు ప్రసాద వితరణ చేశారు.

**తొలిసారిగా మాల్‌పూరి ప్రసాదం:** తిరుమల జపాలిలో వెలసిన ఆంజనేయస్వామి ఆలయంలో రాష్ట్రదేవాదాయశాఖ కమిషనర్ ఆదేశాల మేరకు తొలిసారిగా మాల్‌పూరి ప్రసాదాన్ని విక్రయిస్తున్నట్లు హథీరాంజీమఠం పరిపాలన అధికారి రమేష్ తెలిపారు. హనుమంతుని జయంతి సందర్భంగా శనివారం నుండి ప్రతిరోజూ భక్తులకు విక్రయిస్తారు. 20రూపాయలు ఈ మాల్‌పూరి ప్రసాదం ఎంతో రుచికరంగా ఉందని, భక్తుల నుండి విశేష స్పందన లభించింది.

## అన్నప్రసాదం ట్రస్ట్‌కు రూ.10లక్షలు విరాళం



**తిరుమల,జూన్ 1 ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనార్థం తిరుమలకు వస్తున్న లక్షలాదిమంది భక్తులకు నిరంతరాయంగా....లేదనే మాట వినిపించ కుండా అక్షయపాత్రలా అందిస్తున్న అన్న ప్రసాదం ట్రస్ట్‌కు దాతలు విరాళా లిస్తున్నారు. శనివారం ఉదయం తమిళనాడు చెన్నైకి చెందిన కిరోరిమల్ కాశీరామ్ మార్కెటింగ్ ఏజెన్సీస్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ 10లక్షల రూపాయలు చెక్కును అందించింది. ఈ విరాళాలను తిరుపతిలో ప్రతినిధి రాఘవేంద్ర తిరుమలలో ఆలయం ముందు టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డికి అందజేశారు.

## ఇప్పుడు రాను.. రాలేను..

## మండలి చైర్మన్‌కి వైఎస్సార్సీ ఎమ్మెల్సీ ఇందుకూరి రివర్స్ గేర్‌లో ఆన్సర్



**విజయనగరం, జూన్ 1 ప్రభాతవార్త ప్రతినిధి** మండలి చైర్మన్‌కి వైసీపీ ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు రివర్స్ గేర్‌లో ఆన్సర్ ఇచ్చారు.ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో రఘురాజు స్వంత పార్టీ అభ్యర్థులకు వ్యతిరేకంగా పనిచేశారనే ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. అంతేకాకుండా ఆయన సతీమణిని కూడా సాక్షాత్తూ లోకేశ్ సమక్షంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నట్టు ఆధారాలు కూడా ఉన్నాయి.వీటన్నింటినీ కలగలిపి ఆయనపై చర్యలు తీసుకోవాల్సిందిగా పార్టీ నేతలు మండలి చైర్మన్‌కు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో తన వద్దకు హాజరై వివరణ ఇవ్వాల్సిందిగా రఘురాజుకి మండలి చైర్మన్ తాఖీదు పంపారు. కానీ రఘురాజు ఈ తాఖీదును సీరియస్‌గా తీసుకోలేదు. దీంతో మండలి చైర్మన్ మరోసారి రఘురాజుకి నోటీసు పంపారు. దీనికి రఘురాజు రెస్పాండ్ అయ్యారు. తనకు అనారోగ్యంగా ఉందని, ఇప్పుడు రానని, రాలేనని ఆయన చైర్మన్‌కి సమాధానమిచ్చారు. ఈ నేపథ్యంలో రఘురాజు ఎపిసోడ్ రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. ఆయనపై వేటు తప్పకపోవచ్చని సర్వత్రా చర్చ జరుగుతోంది.మరి మండలి ఛైర్మన్ రఘురాజు వ్యవహారంపై ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో, దానిపై రఘురాజు ఎలా రియాక్ట్ అవుతారో వేచి చూడాలి.

# దక్షిణ కైలాసంలో హనుమజ్జయంతి వేడుకలు

## 16కాళ్ల మండపంలో ప్రత్యేక పూజలు

**శ్రీకాళహస్తి,జూన్ 1 ప్రభాతవార్త** దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వరాలయంలోని 16 కాళ్ళ మండపం వద్ద శనివారం హనుమజ్జయంతి వేడుకలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. ముఖ్యఅతిధిగా ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు హాజరయ్యారు. ధార్మిక కార్యక్రమాలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్న ఇఒ ఎస్ వి నాగేశ్వరరావు ఉత్సవాలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారు. ఏర్పాట్లును ఆయనే ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. ఆలయంలోని 16 కాళ్ళ మండపంలో వెలసిన హనుమజ్జయంతి వేడుకలను స్థానిక సంప్రదాయం మేరకు శాస్త్రోక్తంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా భారీ ఎత్తున ఏర్పాటు చేసారు. శనివారం కావటంతో ఆలయానికి రద్దీ అధికంగా ఉండటంతో జయంతి పూజలు, అభిషేకాలకు విశేష సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. ఇక్కడి స్థంభంపై ఉన్న మారుతి విగ్రహానికి ప్రతి మంగళవారం పూజలు, అభిషేకాలు నిర్వహిస్తున్నారు. ఇక్కడ హనుమజ్జయంతి సందర్భంగా కలశం ఏర్పాటు చేసారు.వేదపండితులు వేద మంత్రాలను పఠిస్తుండగా షోడషాభిషేకాలు నిర్వహించారు. స్వామి వారికి నిర్వహించిన చందనాలంకారం భక్తుల్ని ఇట్టే ఆకట్టుకుంది. తరువాత ధూప దీప నైవేద్యాలను అందించారు. పూర్ణ హారతులందించారు. ఈ సందర్భంగా భక్తులు జైహనుమాన్ అంటూ నినాదాలు చేసారు. అభిషేకాలు, హోమాలు, కలశస్థాపన పూజలను అర్చకులు తులసీ నిర్వహించగా వేదపండితులు మారుతీశర్మ, అర్చకులు తులసీ శర్మ, వారి సహాచరులు వేద మంత్రాలను పఠించారు. పూజలకు సంబంధించిన ఏర్పాట్లును టెంపుల్ ఇన్స్పెక్టర్ హరి యాదవ్ పర్యవేక్షించారు. శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలోని ముత్యాలమ్మగుడి వీధిలో వెలసిన అభయ అంజనేయ స్వామి దేవస్థానంలో హనుమజ్జయంతి ఉత్సవాలు శనివారం అ ంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయంలో వెలసిన హనుమంతుని విగ్రహానికి పూజలు నిర్వహించారు. ఉదయం 11 ద్రవ్యాలతో అభిషేకాలు నిర్వహించారు. కాగా మధ్యాహ్నం భక్తులకు నిత్యాన్న ప్రసాదం, సాయంత్రం గ్రామోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ముత్యాలమ్మగుడి వీధి అంతా కాషాయ జెండాలతో ముస్తాబు చేసారు. ఆలయం వద్ద భక్తులు భారీ ఎత్తున రావటంతో నిర్వాహకులుచక్కటి ఏర్పాట్లు చేసారు. అభిషేకం తిలకించుటకు వీలుగా ఏర్పాట్లు చేసారు.



# 'సజ్జల'పై ఎఫ్ఐఆర్‌తో వైఎస్సార్సీ నేతలకు షాక్

## టిడిపి ఎమ్మెల్సీ అశోక్‌బాబు

**అమరావతి, జూన్ 1, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డిపై ఎఫ్ఐఆర్ నమోదు అవ్వటం, వైఎస్సార్సీ నేతలు షాక్‌లో ఉండటంతో ఎక్కడ కార్యకర్తలు దూరం అవుతారేమోనని, వైఎస్సార్సీ సొంత మీడియాలో చంద్రబాబుపై తప్పుడు రాతలకు పూనుకున్నారని టిడిపి ఎమ్మెల్సీ పరుచూరి అశోక్‌బాబు మండిపడ్డారు. శనివారం టిడిపి కేంద్ర కార్యాలయంలోఆయన మీడియాతో మాట్లాడారు. నీలి మీడియాలో కథనాలుచూస్తుంటే పూర్తిగా దిగజారిపోయారని అన్పిస్తోందని అన్నారు. ఆరిపోయే దీపానికి వెలుగు ఎక్కువ అన్నట్టుగా వ్యవహరిస్తున్నారని అన్నారు. రాత్రిని పగలు. పగలుని రాత్రి అని రాయటం ఎంత అబద్ధమో అలానే రాస్తున్నారని అన్నారు. చీఫ్ ఏజెంట్ల సమావేశానికి చంద్రబాబు రాకుండానే వచ్చినట్టు తప్పుడు రాతలు రాయటం సిగ్గుచేటని అన్నారు. చంద్రబాబు హైదరాబాద్‌లో ఉన్నారని అన్నారు. అచ్చెన్నాయుడు రావాల్సి ఉండగా, అనారోగ్యంతో ఆయన రాలేదన్నారు. మాజీ మంత్రి యనమల, పల్లె రఘునాథరెడ్డి, మాజీ ఐపిఎస్ అధికారి లక్ష్మయ్య, మాజీ సెర్ఫ్ సిఇఒ కృష్ణమోహన్, శ్రావణ్‌కుమార్, తాను ఆ కార్యక్రమంలో పాల్గొని కౌంటింగ్ ఏజెంట్లకు దిశానిర్దేశం చేశామని అన్నారు. వారి అనుమానాలను నివృత్తి చేశామని తెలిపారు. అవసరమైతే, తిరగబడమని చెప్పటం సజ్జల అహంకార పూరిత చర్యలకు నిదర్శనమని వ్యాఖ్యానించారు. సజ్జల మీద ఎఫ్ఐఆర్ రిజిస్టర్‌అవ్వటం వైఎస్సార్సీ నేతలకు షాకింగ్ న్యూస్ అని అన్నారు. అది ఓర్వలేక వారి మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఇంతకంటే దిగజారుడుతనం లేదన్నారు. సజ్జలకు దమ్ముంటే చంద్రబాబు ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా మాట్లాడారని పోలీసులకు ఫిర్యాదు చేసుకోవచ్చని అన్నారు. సజ్జల పతనం స్టార్ట్ అయ్యిందని అన్నారు. వైఎస్సార్సీ ఇక ఉండదన్నారు.

## తిరుమలకు నడిచే ఆర్టీసి బస్సుల్లో వినిపించని గోవిందనామం

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** కలియుగ వైకుంఠం...ప్రసిద్ధ హిందూ పుణ్యక్షేత్రమైన తిరుమలకు నడిచే ఆర్టీసి బస్సుల్లో గోవింద నామం వినిపించడంలేదు. ఆంధ్రప్రదేశ్‌లోని చిత్తూరు జిల్లా తిరుమల-తిరుపతి మధ్య ఆధ్యాత్మిక భావం ఉట్టిపడేలా టిటిడి ఉన్నతాశయంతో పలురకాల ప్రణాళికలు అమలుచేస్తున్నా ఇవేమీ ఆర్టీసి అధికారులకు పట్టడం లేదు. తిరుమల నుండి తిరుపతికి,తిరుపతి నుండి తిరుమలకు నడిచే ఆర్టీసి బస్సుల్లో ,విద్యుత్‌తో నడిచే ఆర్టీసి బస్సుల్లోనూ కనీసం భక్తిపారవశ్యం "గోవింద"నామం వినిపించడంలేదు. ఎంతో భక్తిభావంతో ..ప్రశాంత మనస్సుతో తిరుమలకు వచ్చే భక్తులకు తిరుపతి ఆర్టీసి బస్టాండు,రైల్వే స్టేషన్,విష్ణునివాసం తదితర ప్రాంతాల నుండి ఆర్టీసిబస్సులు గమ్యస్థానం చేరుస్తాయి. భక్తులు వెళ్ళే బస్సుల్లో గోవింద నామం వినిపించడంలేదు. ఘాట్‌లో ప్రయాణం ఎంతో ప్రమాదభరితం. అడుగడుగునా ఆపదమొక్కులవాడు రక్షగా వుండాలని.... తమతో రావాలని భక్తులు ప్రార్థిస్తుంటారు. ప్రయాణం సురక్షితంగా సాగి... నీ దర్శనం చేసుకోవాలని భక్తులు కోరుతుంటారు. ఇప్పటికీ కొంతమంది ఉత్తరాంధ్ర భక్తులు, మహారాష్ట్ర, తమిళనాడు భక్తులు బస్సుల్లో గోవింద నామాలు చేస్తుంటారు.అయితే పూర్తిస్థాయిలో ఇవి ఆచరణకు నోచుకోవడంలేదు. తిరుమల తిరుపతి మధ్య రోజూ 480వరకు బస్సులు నడుస్తున్నాయి. 2వేలవరకు ట్రిప్పులు తిరుగుతున్నాయి. ప్రతిరోజూ 60వేలమంది భక్తులను చేరవేస్తున్నాయి. ఈ బస్సుల్లో గోవిందనామం వినిపింపజేయాలని పలువురు భక్తులు కోరుతున్నా అటు టిటిడి అధికారులు ఇటు ఆర్టీసి అధికారులు పట్టించుకోవడంలేదు.

# వేంకటేశ్వరస్వామి ఆశీస్సులందుకున్నా

## - మధ్యప్రదేశ్ సిఎం మోహన్‌యాదవ్



**తిరుమల, జూన్ 1ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో అందరికీ మంచి జరగాలని, స్వామివారి దీవెనలు అందరిపై ఉండాలని కోరినట్లు మధ్యప్రదేశ్‌సిఎం మోహన్‌యాదవ్ తెలిపారు. శనివారం వేకువజామున ఆయన కుటుంబంతో కలిసి సాంప్రదాయదుస్తుల్లో సుప్రభాతసేవలో శ్రీవారిని దర్శించుకున్నారు.

ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## జగన్‌రెడ్డి అరాచక పాలనకు సమయం దగ్గరపడింది

### టిడిపి వాణిజ్య విభాగం అధ్యక్షుడు దూండి రాకేష్



**అమరావతి, జూన్ 1, ప్రభాతవార్త ప్రతినిధి:** అధికారం నుంచి వైదొగలపోగే సమయంలోనే జగన్‌రెడ్డి కరెంట్ బిల్లులు పెంచి జనం నడి విరిచారని టిడిపి వాణిజ్యవిభాగం అధ్యక్షుడు దూండి రాకేష్ దుయ్యబట్టారు. శనివారం టిడిపి కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో నెటి ప్రజలసొమ్ముతో విమానాలు, హెలికాప్టర్లలో జగన్ తిరుగుతున్నారని ధ్వజమెత్తారు. పోతూపోతూ మరోసారి కరెంట్ బిల్లులు పెంచి జనం నడిని విరిచారని అన్నారు. వ్యాపారులను కూడ ఇబ్బంది పెట్టారన్నారు. ప్రజల సొమ్ముతో హెలికాప్టర్లు, విమానాల్లో తిరుగుతూ ప్రజలను అప్పుల పాలు చేసి రాష్ట్రాన్ని జగన్‌రెరడ్డి అప్పుల ఊబిలోకి నెట్టారన్నారు. జగన్‌రెడ్డి అరాచక పాలనకు ముగింపు పడిందన్నారు. వైఎస్సార్సీ నేతలుచేసిన తప్పులు వారి కళ్ల ముందు కన్పిస్తున్నాయని అన్నారు. వైఎస్సార్సీ నేతల గుండెలు లబ్‌డబ్ అని కొట్టుకుంటున్నాయని అన్నారు. భవిష్యత్ ఏంటో తెలియక దేవాదాయ శాఖ మాజీ మంత్రి వెల్లంపల్లి గుళ్ల చుట్టూ తిరుగుతున్నారని అన్నారు. విదేశాల నుంచి తిరిగి వచ్చిన జగన్ మొట్టికాయలు వేయటంతో బూడిద రమేష్ మీడియా సమావేశం పెట్టారన్నారు. చంద్రబాబు నాయుడు పర్యటన వివరాలు బయట పెట్టాలంటా? లోకేష్ ఎక్కడికి వెళ్లారో చెప్పాలంటా? నీవెవరు జోగి రమేష్? నీకేంటి సంబందం అని ప్రశ్నించారు.. టిడిపి అధినేత చంద్రబాబు, లోకేష్ గురించి మాట్లాడే ముందు మీ నాయకుడు పాస్‌పోర్టులుఎక్కడ ఉన్నాయో చూసుకోండి అని అన్నారు.

## గ్రాండ్ ట్రంక్ రైలు మార్గంలో సాంకేతిక పనులు- రైళ్లకు అంతరాయం

**గుంతకల్లు రైల్వే, జూన్ 1 ప్రభాతవార్త** దక్షిణ మధ్య రైల్వే జోన్‌లో కొత్తగా నిర్మించిన మూడవ రైలు మార్గం అనుసంధాన పనులు కారణంగా తెలుగు రాష్ట్రాల మీదుగా వివిధ ప్రాంతాల మధ్య తిరిగే రైళ్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. రైల్వే జోన్ పరిధిలోని గ్రాండ్ ట్రంక్ రైలు మార్గంలో సికింద్రాబాద్ డివిజన్, ఖాజీ పేట-బల్హార్షా సెక్షన్ ఆసిఫాబాద్-రెచ్ని రోడ్ స్టేషన్‌ల మధ్య తాజాగా పూర్తి చేసిన మూడవ రైలు మార్గాన్ని రైల్వే నెట్‌వర్క్‌తో అనుసంధానం చేసే సాంకేతిక పనులను ఇరవై రోజులపాటు యుద్ధ ప్రాతిపదికన చేపట్టనున్న కారణంగా ఈ మార్గంలో తిరిగే రైళ్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.

**రద్దు చేసిన రెగ్యులర్ రైళ్లు :** ఖాజీపేట- షోలాపూర్-బల్హార్షాల-ఖాజీపేట్‌ల మధ్య తిరిగే నెంబర్ 17003/04 డైలీ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను ఈ నెల 17 నుంచి జులై 06 వరకు రద్దు చేశారు. సికింద్రాబాద్-సిర్పూర్ కాగజ్ నగర్-సికింద్రాబాద్‌ల మధ్య తిరిగే నెంబర్ 12757/58 డైలీ ఎక్స్‌ప్రెస్ సర్వీసులను ఈ నెల 23 నుంచి జులై 06 వరకు రద్దు చేశారు. ఈ నెల 23, 25, 30 జులై 02, 07 తేదీల్లో మంగళ, ఆది వారాల్లో చెన్నై నుంచి జైపూర్‌కు బయల్దేరే నెంబర్ 12967 బై వీక్లీ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 21, 23, 28, 30, జులై 05 తేదీల్లో ప్రతి శుక్ర, ఆదివారాల్లో జైపూర్ నుంచి చెన్నైకు బయల్దేరే నెంబర్ 12968 బై వీక్లీ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌ను, ఈ నెల 27, 29, జులై 04, 06, తేదీల్లో గురు, శనివారాల్లో మైసూర్ నుంచి జైపూర్‌కు బయల్దేరే నెంబర్ 12975 బై వీక్లీ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌ను, ఈ నెల 24, 26, జులై 01, 03 తేదీల్లో సోమ, బుధశారాల్లో జైపూర్ నుంచి మైసూర్‌కు బయల్దేరకే నెంబర్ 12976 బై వీక్లీ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌ను, ఈ నెల 26 జులై 03 తేదీల్లో బుధవారాల్లో యశ్వంత్‌పూర్ నుంచి లక్నోకు బయల్దేరే నెంబర్ 12539 వీక్లీ సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 28, జులై 05 తేదీల్లో శుక్రవారాల్లో లక్నో నుంచి యశ్వత్‌పూర్‌కు బయల్దేరే నెంబర్ 12540 వీక్లీ సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌ను రద్దు చేశారు. ఈ నెల 25, జులై 02 తేదీల్లో మంగళవారాల్లో దర్భాంగ్ నుంచి మైసూర్‌కు బయల్దేరే నెంబర్ 12577 వీక్లీ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 28, జులై 05 తేదీల్లో శుక్రవారాల్లో మైసూర్ నుంచి దర్భాంగకు బయల్దేరే నెంబర్ 12578 వీక్లీ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌ను, ఈనెల 20, 27, జులై 04 తేదీల్లో గురువారాల్లో రాజేంద్ర నగర్ టెర్మినల్ నుంచి బెంగుళూరుకు బయల్దేరే నెంబర్ 22353 ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 23, 30 జులై 07 తేదీల్లో ఆదివారాల్లో బెంగుళూరు నుంచి పాట్నా జంక్షన్‌కు బయల్దేరే నెంబర్ 22354 ఎక్స్‌ప్రెస్‌ను, ఈ నెల 23, 30, తేదీల్లో ఆదివారాల్లో యశ్వంత్‌పూర్ నుంచి జాబల్‌పూర్‌కు బయల్దేరే నెంబర్ 12193 ఎక్స్‌ప్రెస్‌ను, ఈ నెల 22, 29 తేదీల్లో శనివారాల్లో జాబల్‌పూర్ నుంచి యశ్వంతపూర్‌కు బయల్దేరే నెంబర్ 12194 ఎక్స్‌ప్రెస్‌ను, ఈ నెల 25 జులై 02 తేదీల్లో మంగళవారాల్లో బిలాస్‌పూర్ నుంచి తిరుణవేళికు బయల్దేరే నెంబర్ 22619 ఎక్స్‌ప్రెస్‌ను, ఈ నెల 23, 30 తేదీల్లో ఆదివారాల్లో తిరుణవేళి నుంచి బిలాస్‌పూర్‌కు బయల్దేరే నెంబర్ 22620 ఎక్స్‌ప్రెస్‌ను, ఈ నెల 27 జులై 04వ తేదీల్లో గురువారాల్లో భగత్‌కీ కోఠి జోధ్‌పూర్ నుంచి మన్నార్ కోడికు బయల్దేరే నెంబర్ 22673 ఎక్స్‌ప్రెస్‌ను,

ఈ నెల 24 జులై 01 తేదీల్లో సోమవారాల్లో మన్నార్ కోడి నుంచి భగత్ కీ కోఠి జోద్‌పూర్‌కు బయల్దేరే నెంబర్ 22674 ఎక్స్‌ప్రెస్‌ను, ఈ నెల 30, జులై 07 తేదీల్లో ఆదివారాల్లో ఖాజీపేట నుంచి పూణేకు బయల్దేరే నెంబర్ 23152 ఎక్స్‌ప్రెస్‌లను రద్దు చేశారు.

## భక్తజనసంద్రంగా తిరుమల

- సర్వదర్శనానికి 30గంటలుపైగానే



**తిరుమల,జూన్ 1 ప్రభాతవార్తప్రతినిధి:** వేసవిసెలవులు ముగింపుకు వస్తుండటం... వారాంతం ,వరుససెలవులతో ఏడుకొండలు భక్తజనసంద్రంగా మారాయి. శనివారం ఉదయానికే తిరుమలలో అన్ని కంపార్టుమెంట్లు నిండిపోయి ఆలయం వెలుపల మూడు కిలోమీటర్లు భక్తుల క్యూలైన్లు శిలా తోరణం వరకు చేరాయి. స్వామివారి దర్శనం కోసం భక్తులు భారీగా చేరుకుంటున్నారు. టోకెన్‌లేని భక్తులకు వెంకన్న దర్శనానికి 30గంటలపైగానే భక్తులు నిరీక్షించాల్సిన పరిస్థితి ఉంది. ఈ రద్దీ ఇలాగే జూన్ 15వరకు కొనసాగుతుందని టిటిడి వర్గాల అంచనా. శనివారం సాయంత్రానికి 52వేలమంది భక్తులకు మహాలఘు దర్శనం చేయించారు. ఇంకా మరో 20వేలమంది భక్తులు అర్ధరాత్రివరకు దర్శనం చేసుకునే వీలుందని టిటిడి వర్గాలు తెలిపాయి.

శుక్రవారం రాత్రివరకు 67,873మంది భక్తులకు మహాలఘులో దర్శనం చేయించారు. సాధారణంగా శని, ఆదివారాలు భక్తులు భారీగా తిరుమలకు వస్తారు. తిరుమలేశునికి ఎంతో ముఖ్యమైన శనివారంరోజు స్వామివారిని దర్శించుకుంటే రెట్టింపు ఆశీస్సులు లభిస్తాయనేది భక్తుల ప్రగాఢ విశ్వాసం.

విత్తనాల కొరత రైతును కలవర పెడుతోంది. వానాకాలం సీజన్ ప్రారంభానికి ముందే రాష్ట్రంలో విత్తన కొరత మొదలైంది. జీలుగ, జనుము, పిల్లిపెసర తదితర పచ్చి రొట్టతో పాటు, పత్తి విత్తనాల కొరత కూడాఉంది. వివిధ ప్రాంతాల్లో వ్యాపారులు విత్తనాలకు కృత్రిమ కొరత సృష్టించి ఎక్కువ రేటుకు విక్రయిస్తున్నారు. సాధారణ ధరలకు పత్తివిత్తనాలు లభించేపరిస్థితి లేకుండాపోయింది. విత్తనాలకోసం షాపులకు వెళితే తాము కోరుకున్న కంపెనీలవి కావాలంటే అధిక ధరలు పెట్టాల్సివస్తోంది. రైతులు గతంలో తాము సాగుచేసిన కంపెనీల విత్తనాలే అడుగుతున్నారు. ఇతర కంపెనీలవి కొనేందుకు మొగ్గు చూపడం లేదు. ప్రయోగాలు చేసే ఓపికలేక కొన్ని కంపెనీలకు చెందిన విత్తనాల కోసమే ప్రయత్నిస్తుంటే పలువురు వ్యాపారులు వాటినే సొమ్ము చేసుకుంటున్నారు. మరి కొన్ని జిల్లాల్లో తమకు కావాల్సిన విత్తనాలు అందుబాటులోలేకపోవడంతో సరిహద్దు జిల్లాలు, రాష్ట్రాలకువెళ్లి అవసరమైనవాటిని అధిక ధరలకు తెచ్చుకుంటున్నారు. కరీంనగర్, పెద్దపల్లి, సిరిసిల్లా, జగిత్యాల తదితర జిల్లాల్లో ఇదే పరిస్థితి నెలకొంది. రైతుల నమ్మకాన్ని కొందరు వ్యాపారులు సొమ్ము చేసుకుంటున్నారు. 860 రూపాయలకు లభించే విత్తనాల ప్యాకెట్‌ను 1,600 రూపాయలకు అమ్ముతున్నారు.కొన్నిచోట్ల ఈ ధర వివిధ కంపెనీలవి అయితే 2వేల రూపాయల వరకూ పలుకుతోంది. రైతులు ఎక్కువ కోరే కంపెనీల విత్తనాలు తమవద్ద లేవని నోస్టాక్ బోర్డులు పెడుతున్నారు. అవే కావాలని ఒత్తిడి తెస్తే అధిక ధర అవుతుందని, వాటిని తెప్పించి ఇస్తామని పలువురు కృత్రిమ కొరతను సృష్టిస్తూ రైతులను దోపిడీ చేస్తున్నారు. అమాయకులైన రైతులకు ఎరవేసి నకిలీ, నాసిరకం విత్తనాలు అంటగడుతున్నాయి. రైతులను లక్కీడ్రాల పేరుతో మోసం చేస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా బుకింగ్ చేయడంతోపాటు, బహుమతులు అంటూ బురిడీ కొట్టిస్తున్నారు.

# రైతన్నకు విత్తన కష్టాలు

**సిహెచ్ వి వి రఘుబాబు**

తెలంగాణలో వానాకాలం సీజనుకు సంబంధించి విత్తన సమస్యలు రైతులను కలవర పెడుతున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పంటలూ కలిపి 1.34 లక్షల ఎకరాల్లో సాగవుతాయని లెక్కవేసింది. ఇందుకు అనుగుణంగా విత్తనాలను రైతులకు అందుబాటులో ఉంచాలని ప్రైవేటు కంపెనీలకు ప్రభుత్వం స్పష్టం చేసినా క్షేత్రస్థాయిలో అది అమలు కావడం లేదు. రైతులకు అవసరమైన జీలుగ, జనుము,పత్తి తదితర విత్తనాలు అందుబాటులో లేకపోవడంతో ఆందోళనలకు దిగుతున్నారు. సంగారెడ్డి జిల్లా జోగిపేట్‌లో రైతులు జీలుగ విత్తనాల కోసం క్యూలో పట్టాదారు పాస్‌పుస్తకాలు పెట్టడంతో పాటు ధర్నాకు దిగారు. పుల్కల్, చౌటకూరు మండల కేంద్రాల్లో రైతులు జీలుగ విత్తనా కోసం బారులు తీరారు. మెదక్ జిల్లా తుప్రాన్, వెల్దుర్తి తదితర మండలాల్లోనూ రైతులు చెప్పులు క్యూలో పెట్టి నిరీక్షించారు. విత్తనాలు అందించాలని రాస్తారోకోలు చేశారు. సిద్ధిపేట్ జిల్లా మిరుదొడ్డి, దుబ్బాకలో కూడా రైతులు జీలుగ విత్తనాల కోసం క్యూ కడుతున్నారు. వ్యవసాయ అధికారులు టోకెన్లు జారీ చేయడం,విత్తనాలు అందచేయడంలో తీవ్రజాప్యం చేస్తుండడంతో రైతులు వరుసలో నిలబడలేక పట్టాదారు పాసుపుస్తకాలు, చెప్పులు క్యూలో పెట్టి గంటల తరబడి పెడుతున్నారు. సంగారెడ్డి జిల్లాకు 1981 క్వింటాళ్లు జనుము విత్తనాలు అవసరం కాగా, ఇప్పటివరకూ 1,300 క్వింటాళ్లు మాత్రమే సరఫరా చేశారు. జీలుగ విత్తనాలు 3,900క్వింటాళ్లు కావాల్సి ఉండగా, 1,800 క్వింటాళ్లను సరఫరా చేసింది. ఇంకా 2,100 క్వింటాళ్ల విత్తనాలు జిల్లాకు రాలేదు. ఇక ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో పత్తి, పచ్చిరొట్ట విత్తనాలు సరిపడా లభ్యం కావడం లేదు. పచ్చిరొట్ట విత్తనాలు జీలుగ, పిల్లిపెసర, జనుము అందుబాటులో లేకపోవడంతో విక్రయ కేంద్రాల వద్ద బారులు తీరి తమవంతు వచ్చేసరికి అవి అందుతాయో లేదా అనే రైతులు ఆందోళన చెందుతున్నారు. జగిత్యాల, మల్యాల, నూకపల్లిలో పచ్చి రొట్ట విత్తనాల కోసం రైతులు పడరాన్ని పాట్లు పడుతున్నారు. అవసరానికి సరిపడా పచ్చి రొట్ట విత్తనాలు లేకపోవడంతో అధికారులు ఒక్కో రైతుకు30 కేజీల బ్యాగ్ ఒక్కటి మాత్రమే ఇస్తున్నారు. మెదక్, కరీంనగర్, సూర్యాపేట్, కామారెడ్డి,జగిత్యాల, వరంగల్,నిర్మల్, ఖమ్మం తదితర జిల్లాల్లో మండల కేంద్రాల్లో జీలుగ, జనుము విత్తనాల కోసం రైతులు కాపలా కాస్తున్నారు. తెలంగాణ సీడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, నేషనల్ సీడ్ కార్పొరేషన్ జీలుగ, జనుము విత్తనాలను సరఫరా చేస్తామని టెండర్లు తీసుకున్నారని, అయితే వాటిని సరఫరా చేయడంలో జాప్యం అవుతోందని జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు అంటున్నారు. కరీంనగర్ జిల్లాలో జీలుగ విత్తనాలు ఒక్క బ్యాగు మాత్రమే ఇస్తున్నా, ఇవి కూడా మధ్యలోనే అయిపోయి క్యూలో గండల



కొద్దీ ఉన్న రైతులు వెనక్కివెళ్లిపోవాల్సి వస్తోంది. ఆదిలాబాద్‌లో పత్తి విత్తనాల కోసం రైతులు అధిక సంఖ్యలో వస్తున్నారు.ఒక్కో రైతుకు రెండు ప్యాకెట్లు మాత్రమే ఇస్తుండటంతో గందరగోళం నెలకొంది. ఒకరినొకరు తోసుకునే పరిస్థితి వరకూ వచ్చింది. తమపై లాఠీ చార్జి చేశారని రైతులు, అవన్నీ తప్పుడు వార్తలని అధికారులు ప్రకటించారు. ఇదే జిల్లాలో వివిధ ప్రాంతాల్లో పత్తి విత్తనాలు లేవని చెప్పడంతో రైతులు ఆందోళన చేస్తున్నారు. ఆర్‌సీహెచ్ 659రకానికి చెందిన పత్తి విత్తనాలు కావాలంటున్నా అవి లేవని నోస్టాక్ బోర్డులు పెడుతున్నారు. కొన్నిచోట్ల విత్తనాలను బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తున్నారు. విత్తనాలను బ్లాక్‌లో ఎక్కువ ధరలకు అమ్ముతున్నారంటూ ఆగ్రహించిన రైతులు ఆందోళన చేశారు. మరికొన్ని జిల్లాల్లో 475 గ్రాముల పత్తి విత్తన ప్యాకెట్‌ను రూ.864కుగాను వెయ్యి నుండి రూ.1,300లకు పైబడి అవసరం, అవకాశాన్ని బట్టి అమ్ముతున్నారు. ఇదే అదనుగా కొందరు అక్రమార్జన పరులు మంచి విత్తనాల్లో నాసిరకం కలుపుతూ రైతులకు అంటగడుతున్నారు.ఇక పలు జిల్లాల్లో విత్తన ప్యాకెట్లు మూడు కొంటే చాలు ఎద్దులు జత లేదంటే నగదు, ఇంకా రకరకాల గిఫ్టు ప్యాక్‌లంటూ మభ్యపెడుతున్నారు. గతంలో కూడా కొన్ని కంపెనీలు అడ్వాన్స్ బుకింగ్ చేసుకోవడం, గిఫ్టుల పేరుతో దాదాపు 5 వేల మంది రైతుల వద్ద



నుండి ఒక్కొక్కరి వద్ద రూ.200 నుండి రూ.400 వరకూ లక్కీ డ్రా పేరిట వసూలు చేశారు. గిఫ్ట్ మాత్రం ఎవరికి రాలేదు సరికదా, ఇచ్చిన మిరప, పత్తి తదితర విత్తనాలు సైతం కాత, పూత లేక పెట్టుబడి సైతం నష్టపోవాల్సి వచ్చింది.ఇప్పుడు కూడా అదే విధంగా వివిధ కంపెనీలకు చెందిన ప్రతినిధులు విత్తనాలు, గిఫ్ట్‌ల పేరుతో మళ్లీవసూలు చేస్తున్నారు. తక్కువ ధరలకు కొనుగోలు చేసి, వాటిలో నకిలీ, నాసిరకం విత్తనాలను కలిపి, బ్యాగ్‌లను మార్చి హైబ్రీడ్‌సీడ్ పేరుతో అధిక ధరలకు విక్రయిస్తున్నారు. ముఖ్యంగా వరికి సంబంధించి కిలో విత్తనాలు రూ.100కు కొనుగోలు చేసి నాసిరకం విత్తనాలను కలిపి వాటిని రూ.450కు అమ్ముతున్నారు. ఈ విధంగా బీపీటీ, ఆర్ఎస్ఆర్, 1001, 1010 రకాలతో పాటు, నోటిఫైడ్ వరి విత్తనాలను అమ్ముతున్నారు. అలాగే నిషేధిత బిటి 3పత్తి విత్తనాలను అంటగడుతున్నారు. మార్కెట్లో దొరక ఇబ్బందులు పడుతున్న పలువురు రైతులు ఈ కల్తీ,నాసిరకం పత్తి విత్తనాల బారిన పడుతున్నారు. కాగా సన్నరకం ధాన్యానికి రూ.500ల చొప్పున బోనస్‌ను రాష్ట్ర సర్కార్ ప్రకటించడంతో రైతాంగం దృష్టి వీటిపై పడింది. అయితే సన్నరకం వరి విత్తనాలకు ఎటువంటి ప్రోత్సాహాన్ని ఇవ్వడం లేదు. గతంలో రైతులు కొనుగోలు చేసిన విత్తనాలకు క్వింటాకు రూ.1,000 మేర సబ్సిడీగా భరించగా, గత బిఆర్ఎస్ ప్రభుత్వందాన్ని పూర్తిగారద్దు చేసింది. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా దీన్ని పట్టించుకోలేదు. దీంతో సన్నరకాల విత్తనాలను ప్రైవేటు సంస్థలు ఇష్టా రాజ్యాంగా ధరలను వసూలు చేస్తున్నాయి. మరోపక్క రాష్ట్రంలో ఎక్కడా పత్తి విత్తనాలకు కొరత లేదని వ్యవసాయ శాఖ స్పష్టతనిచ్చింది. రాష్ట్రవ్యాప్తంగా 1.26కోట్ల పత్తివిత్తన ప్యాకెట్లకుగాను, 49.71 లక్షల ప్యాకెట్లు సరఫరా చేస్తే ఇప్పటివరకూ 9.20 లక్షల ప్యాకెట్లు విక్రయించినట్లు తెలిపింది. అలాగే 109.15 కోట్ల రూపాయల సబ్సిడీతో 1.95 లక్షల క్వింటాళ్ల పచ్చిరొట్ట విత్తనాలను పంపిణీకి ప్రతిపాదించగా, 66.81 కోట్ల రూపాయల సబ్సిడీతో 1.27 లక్షల క్వింటాళ్లు సరఫరా చేసినట్లు స్వయంగా సంబంధి మంత్రి ప్రకటించారు. ఇక స్పెషల్ టాస్క్‌ఫోర్స్‌లు అక్కడక్కడా దాడులు చేస్తూ నకిలీ, అక్రమ విత్తనాలను పట్టుకుంటున్నారు.కరీంనగర్ జిల్లా రామగుండం ప్రాంతంలో నిషేధిత నకిలీ బిటి3పత్తి విత్తనాలు 5.5 క్వింటాళ్లు పట్టుకున్నారు. నల్లగొండ జిల్లా మిర్యాలగూడలో 260కిలోల నకిలీ పత్తి విత్తనాలు, శాలిగౌరారంలో ఒక వ్యక్తి నుండి 20కిలోలు, ఆదిలాబాద్‌లోని రాంనగర్‌లో నకిలీవిత్తనాల తయారీ కేంద్రంపై దాడి చేసి వివిధ కంపెనీలకు చెందిన 945 పత్తి విత్తన ప్యాకెట్లతో పాటు, 50 కిలోల విడి విత్తనాలు, 330 బ్యాగుల జొన్న విత్తనాలు, వీటి తయారీకి ఉపయోగించే కలర్,కెమికల్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల మండలంలోని ఒక ఇంట్లో నిల్వఉంచిన 2.21 క్వింటాళ్ల నకిలీ పత్తి విత్తనాలు, మంచిర్యాల జిల్లా తాండూరు మండలంలో ఒకఇంట్లో 25కిలోలు, ఆసిఫాబాద్ జిల్లా బెజ్జూర్ మండలంలో మరో గ్రామంలో 1.50లక్షల రూపాయల విలువైన 70కిలోల నకిలీపత్తి విత్తనాలు సీజ్ చేశారు. ●


---

సుదీర్ఘంగా సాగిన ఎన్నికల ప్రచారం, ఏడు విడతలుగా సాగిన పోలింగ్ ప్రక్రియ గతవారం ముగియడంతో 18వ లోక్‌సభ ఎన్నికల తతంగం దాదాపు పూర్తయినట్లే. ఇక ఫలితాలు రావడమే తరువాయి.మరో రెండు రోజుల్లో ఆ తతంగం కూడా పూర్తయి పల్లకీ ఎక్కేదెవరో,దిగేదెవరో తేలిపోతుంది.దేశానికి స్వాతంత్య్రం వచ్చిన తర్వాత 17సార్లు సార్వత్రిక ఎన్నికలు జరిగినా అవన్నీ ఒక ఎత్తయితే, ఈ 18వ ఎన్నిక ఒక్కటీ మరో ఎత్తు అనేచెప్పాలి. ఎందుకంటే వరుసగా రెండుసార్లు అధికారంలోకి వచ్చిన బిజెపి నాయకత్వంలోని ఎన్డీయె మూడోసారి అదృష్టాన్ని పరీక్షించుకొంటుండగా, కాంగ్రెస్ నాయకత్వంలో దాదాపు 18రాజకీయ పార్టీలు ఒక్కవేదికపైకి వచ్చి ప్రత్యర్థిని బలంగా ఢీకొంటున్నాయి. గతంలో కూడా ప్రతిపక్షాలుకూటమిగా ఏర్పడి పోటీచేయడంకొన్ని సందర్భాలలో జరిగినా,ఇంతపెద్ద విపక్ష కూటమి ఏర్పాటు కాలేదు. ఈ పరిస్థితిలో మళ్లీ ఎన్డీయె ప్రభుత్వమే ఏర్పడి మోడీయే ప్రధాన మంత్రి అయితే నెహ్రూ తర్వాత వరుసగా మూడోసారి ప్రధాని అయిన రికార్డు ఆయన సొంతమవుతుంది. ఇండియా కూటమి గట్టెక్కితే ప్రధాని ఎవరవుతారన్నది ఇంకా తేలవలసి ఉంది. ప్రజాదరణ తగినంత ఉన్నది రాహుల్‌గాంధీకే గనుక బహుశా ఆయనకే ప్రధానికాగల అవకాశాలు కూడా ఉంటాయి.అయితే ఇండియా కూటమికి విజయావకాశాలున్నాయా అన్నది సందేహమే. మొత్తం లోక్‌సభ సీట్లు 543 అయినందున సాధారణ మెజారిటీకి 272 సీట్లు రావలసి ఉంటుంది.గత రెండుఎన్నికలను చూస్తే,బిజెపి వరుసగా 282, 303స్థానాలను సాధించి కొత్త రికార్డు సృష్టించింది. అసలు బిజెపి ఏ ఎన్నికల్లోనైనా సొంతంగా మెజారిటీ స్థానాలు సాధించగలదా? అనే సందేహం అందరిలో ఉండగానే, తన సామర్థ్యాన్ని ఆపార్టీ నిరూపించుకొంది.దానికి రెండు ఎన్నికల ముందు అంటే 2004,09 ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకత్వంలోని యుపిఎ అధికారంలో ఉన్నా ప్రధాన పార్టీ అయిన కాంగ్రెస్‌కు వచ్చిన సీట్లు 145,206 మాత్రమే.అంటే సాధారణ మెజారిటీ కూడా కాంగ్రెస్ సాధించలేకపోయింది. మిత్రపక్షాల సీట్లతో కలిసి బొటాబొటి మెజారిటీతో యుపిఎ అధికారంలోకి వచ్చింది. కానీ తరువాత

# ‘పల్లకీ’ ఎవరిదో?

**ఎ.వి.వి ప్రసాద్**

రెండు ఎన్నికల్లోను బిజెపిస్వయంగా పూర్తిమెజారిటీతో అధికారంలోకి వచ్చింది. దానికి ఇంకా ముందు జరిగిన ఎన్నికలను ఒక్కసారి సింహావలోకనం చేస్తే ఇందిరాగాంధీ హత్యానంతరం జరిగిన సాధారణ ఎన్నికల్లో అంటే 1984 పార్లమెంటు ఎన్నికల్లో మాత్రమే కాంగ్రెస్ అత్యధికంగా 415స్థానాలు సాధించి అధికారంలోకి వచ్చింది. ఆ ఎన్నికల్లో వీచిన సానుభూతిపవనాలు కాంగ్రెస్‌ను శిఖరాగ్రానికి తీసుకువెళ్లాయి. అయితే



పార్లమెంటు భవనం

ఆ తరువాత జరిగిన ఎన్నికలు మళ్లీ కాంగ్రెస్‌ను అధఃపాతాళానికి నెట్టివేశాయి. ఆ తర్వాత వరుసగా 1989, 91, 96, 99, 2004, 09 ఎన్నికల్లో ఏ జాతీయపార్టీకి కూడామేజిక్‌ఫిగర్ నంబర్లు రాలేకపోయాయి.సంకీర్ణాలకు మించిన ప్రత్యామ్నాయం లేకపోయింది. ఈసారి బిజెపి కూటమికి 400సీట్లు దాటుతాయని ఆ కూటమి నేతలు అంటుండగా, అంతకాకపోయినా కనీసం 340దాకా అయినా వస్తాయనిప్రత్యర్థులేఅంచనా వేస్తున్నారు. ఆ లెక్క ప్రకారం చూసినా ఎన్డీయె కూటమికే ప్రభుత్వాకాశాలున్నాయనే విషయం స్పష్టమవుతుంది. అతిపెద్ద కూటమిగా ఏర్పడ్డారు గనుక ఇండియా కూటమికి అదనంగా మరికొన్ని సీట్లువచ్చినా, అవి 100 దాటకపోవచ్చని కూడా వారు పేర్కొంటున్నారు. విపక్షం స్కోరు ఇంతకు మించదనేవారు ఎక్కువగా ఉండడంతో, ప్రత్యామ్నాయంగా బిజెపి కూటమే మళ్లీ కనిపిస్తుంది. ఇక్కడ గమనించవలసిన మరో ముఖ్యవిషయం ఉంది.యుపిఎ పదేళ్ల పాలనలో కొన్నిలక్షల కోట్ల రూపాయల కుంభకోణాలు వెలుగులోకివచ్చాయి. మన్మోహన్ సింగ్ ప్రభుత్వం కుంభకోణాలకు పాల్పడిన వారిని ఏమీ చేయలేని నిస్సహాయక స్థితిలోకి వెళ్లిపోయింది. దానిని బిజెపి తనకు అనుకూలంగా ఉపయోగించుకొని సొంతంగా అధిక మెజారిటీని సాధించగలిగింది.2014 ఎన్నికలకు ముందు కాంగ్రెస్ అనేకానేక అవినీతిఆలోచనలలో చిక్కుకొనడంతో,వాటినే తన బాణాలుగా ఉపయోగించుకొని బిజెపి గట్టెక్కింది. బిజెపికి ప్రధాన ప్రత్యర్థి అయిన కాంగ్రెస్‌కు ఇప్పుడు ఆ అవకాశం లేదు. గత పదేళ్లలో మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా,బిజెపి ప్రతిష్టను దిగజార్చేఎటువంటి కుంభకోణం వెలుగులోకి రాలేదు. మోడీ ప్రభుత్వంపై అవినీతి ఆరోపణలు చేసే అవకాశం కాంగ్రెస్‌కు లేకపోయింది.దానితో కాంగ్రెస్‌కూటమి తన ప్రచార పంథాను మార్చుకొని ‘గ్యారంటీ’లపై దృష్టిసారించింది ఇలా డబ్బు ఆశజూపి పార్టీలు ఎన్నాళ్లు అధికారంలోకి వస్తాయనేది పక్కనపెడితే, అసలు ప్రచారసరళే పూర్తిగా మారిపోయే విధంగా పార్టీలు వ్యవహరించాయనిపిస్తుంది. కాంగ్రెస్ అన్నిగ్యారంటీలు ఇస్తున్నప్పుడు తాము ఇవ్వకపోతే ఏం బాగుంటుందని బిజెపి కూడా తనకుతోచిన ‘గ్యారంటీ’లను ప్రకటించేసింది.ఇలా అవినీతిపై బాణాలువేసే ప్రచారం నుంచి ‘గ్యారంటీ’లు ప్రకటించే ప్రచారంగా 18వ లోక్‌సభ ప్రచారం కనిపిస్తుంది.ఈఎన్నికలలో ఇదొక ప్రత్యేకతగా చెప్పవచ్చు. ఈ ఎన్నికలకు పోటీచేసిన అభ్యర్థులలో నేరచరితుల సంఖ్య బాగాపెరిగిపోవడం కూడా గమనించవలసిన మరోఅంశం. బరిలో నిలిచిన అభ్యర్థులలో 20 శాతం (1,643) మంది నేరచరితులే అన్నదివింటే రేపుచట్టసభల్లోకి ఎలాంటి వ్యక్తులు ప్రవేశించబోతున్నారో అర్థమవుతుంది. చట్టసభలకు లోపల,వెలుపల నేరచరితులే కనిపిస్తుంటే విలువలగురించి మాట్లాడేవారు ఇక ఎక్కడ ఉంటారనే సందేహం తలెత్తుతుంది.2019లో క్రిమినల్ కేసులున్న అభ్యర్థులు 1500 ఉంటే అది ఇప్పుడు 1643కు పెరిగింది. ఈ ఎన్నికల్లో చెప్పుకోవలసిన మరో ముఖ్య విషయం పోలింగ్ వివిధదశల్లో హింసాత్మకఘటనలు తగ్గడం. నాలుగో విడత, ఆరోవిడతలో ఎపి, బెంగాల్, మరికొన్ని చోట్ల హింసాత్మక ఘటనలు నమోదైనా, ఎన్నిక రద్దు లేదా వాయిదా వరకు ఏది వెళ్లకపోవడం హర్షించవలసిన అంశం. ●

---

అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను కేసులు వెంటాడుతున్నాయి. శృంగార తార స్టార్మీ డేనియల్‌తో తాను గడిపిన వైనాన్ని తాను బయటికి చెప్పకుండా ఉండేందుకుగాను తనకు 1.30 లక్షల డాలర్లు తన లాయర్ ద్వారా ముట్టచెప్పారని చెప్పిన ఉదంతం ఇప్పుడు ట్రంప్ మెడకు చుట్టుకుంది. ఈ చెల్లింపులు ప్రైవేటు వ్యక్తిగతమే అయినా ఈ మొత్తాన్ని లాయర్‌కు ఇచ్చిన ఫీజు మొత్తంగా ఆయన రికార్డుల్లో చూపించారని ప్రాసిక్యూటర్లు చేసిన ఆరోపణలను రుజువు చేయడంతో ఇప్పుడు ట్రంప్‌కు జులై 11వ తేదీ శిక్ష ఖరారు చేస్తామని న్యాయస్థానం ప్రకటించింది. రిపబ్లికన్ అభ్యర్థిగా తాను మళ్లీ బరిలో నిలుచుంటానని ప్రకటించినప్పటి నుంచి డొనాల్డ్ ట్రంప్‌ను కేసులు చుట్టుముడుతున్నాయి. గత ఎన్నికల్లో ఓటమి సమయంలో అమెరికా పార్లమెంటు భవనం క్యాపిటల్ హిల్స్‌పై దాడిని ప్రోత్సహించారన్న అభియోగాలు ఆయనపై నమోదయ్యాయి. దీనికితోడు వ్యాపార లెక్కలు తప్పుగా చూపించి పన్నులు ఎగవేతకు పాల్పడ్డారన్న కేసు మరోటి ఉంది. ఇప్పుడు ప్రత్యేకించి స్టార్మీ డేనియల్ ఆరోపణలతోపాటు వ్యాపార రికార్డులు తారుమారు చేసారన్న 34 నేరారోపణలు ఆయనపై నమోదయ్యాయి. కేవలం స్టార్మీయే కాదు మాజీ ప్లేబాయ్ మోడల్ కరేన్ మెక్‌డౌగల్‌కు కూడా ఆయన ఇలాగే సొమ్ములు చెల్లించి తన పేరు బయటపెట్టవద్దని హెచ్చరించినట్లు కూడా ప్రాసిక్యూటర్లు ఆధారాలు చూపించారు. మన హట్టన్‌లోని క్రిమినల్ కోర్టు ఆయనను 34 ఆరోపణల కింద దోషిగా గుర్తించినట్లు ప్రకటించింది అమెరికా చరిత్రలో ఒక క్రిమినల్ కేసులో దోషిగా నిలిచిన మొట్టమొదటి మాజీ అధ్యక్షుడుగా ఇప్పుడు రికార్డులకెక్కుతున్న ట్రంప్‌ను ఈ ఒక్క కేసే కాదు మరిన్ని కేసులు వెంటాడుతున్నాయి. అంతేకాకుండా దోషిగా ఒక ప్రధాన పార్టీకి చెందిన మొదటి నేతగా కూడా ట్రంప్ ఇప్పుడు నిలుస్తుండటంతో రిపబ్లికన్లకు కూడా ఈ ట్రంప్ వ్యవహారం శిరోభారంగా మారింది. ఈ ఒక్క కేసే కాకుండా రహస్య పత్రాలను వాష్‌రూమ్‌లో చించారన్న ఆరోపణలు, అఫ్ఘనిస్థాన్ నుంచి సేనల విరమణ, కాప్ ఒప్పందం నుంచి బయటికి రావడం, ఇరాన్ అణు ఒప్పందం తప్పుకోవడం వంటి తప్పులు చేసారని ప్రత్యర్థులు ఆయనపై దారికాచి మరీ ఎన్నికల సమయంలో విమర్శనాస్త్రాలు సంధిస్తున్నారు. ఇప్పుడు ఈ స్టార్మీ కేసులో జడ్జిమెర్ఛాన్ నాయకత్వంలోని 12 మంది న్యాయమూర్తుల బృందం తీర్పును వెలువరించింది. శిక్షను కూడా ఖరారు చేస్తామని చెప్పడంతో ఇప్పుడు ట్రంప్ రాజకీయ భవిష్యత్తు మరోసారి అంధకారంలోకి వెళుతున్నట్లుగా ఉంది.



డొనాల్డ్‌ట్రంప్

ఈ కేసులో స్టార్మీ డేనియల్ కేవలం సాక్షిగా మాత్రమే వచ్చారు. మొత్తం 22 మంది సాక్షుల్లో హష్‌మనీ అందుకున్నట్లు చెప్పిన సాక్షి ఈ శృంగార తార. డొనాల్డ్ ట్రంప్ ఈ ఏడాది మొదట్లోనే రిపబ్లికన్ పార్టీ అధ్యక్ష అభ్యర్థిగా నామినేట్ అయ్యారు. ప్రస్తుత అధ్యక్షుడు జోబైడెన్‌కు ట్రంప్ గట్టిపోటీ ఇస్తారని కూడా ఆయనపై విశ్లేషణలు జోరుగా వచ్చాయి. కానీ ఈ కేసులో ట్రంప్ దోషిగా తేలిపోవడంతో పరిస్థితులు ఇప్పుడు తారుమారయ్యే ప్రమాదం ఉంది. ట్రంప్‌పై నేరం రుజువయితే ఆయనకు ఓటు వేసేదే లేదని ఎగ్జిట్‌పోల్ సర్వేలో పలువురు స్పష్టం చేసారు. ట్రంప్ మద్దతుదారుల్లో కనీసం 16 శాతం మంది ఇప్పుడు ఆయనకు వ్యతిరేకులుగా మారారు. అంతేకాకుండా ట్రంప్ అధ్యక్షుడుగా మళ్లీ ఎన్నికయ్యేందుకు యువ ఓటర్లు విముఖంగా ఉన్నారు. విస్కాన్సిన్, పెన్సిల్వేనియా వంటి ప్రధాన రాష్ట్రాల్లో ట్రంప్‌కు మద్దతిచ్చే వారిలో కొన్ని వేలమంది ఓటర్లు ఇళ్లకే పరిమితం అయ్యే ఛాన్స్‌కూడా ఎక్కువగా ఉంది. కాగా ట్రంప్ వ్యవహారశైలి, పాలనా విధానంపై యువ ఓటర్లు ఆయన అధ్యక్షుడుగా ఉన్న కాలం నుంచే గుర్రుగా ఉన్నారు.

# ట్రంప్ మెడకు హష్‌మనీ ఉచ్చు!

**గన్ని మోహన్**

శివార్లలో నివసించే విద్యార్థుల్లో మరింత ఆందోళన వ్యక్తం అవుతోంది. రిపబ్లికన్ పార్టీవైపు చూసేందుకే ఈ యువ ఓటర్లు ఆసక్తి చూపించడంలేదు. గడచిన ఎనిమిదేళ్లుగా ట్రంప్‌పై ఆరోపణలు వస్తూనే ఉన్నాయి. 2016 ఆయన అధ్యక్ష ఎన్నికల ప్రచారంలో కూడా ఆయనపై అనేక కుంభకోణాలకు సంబంధించి ఆరోపణలు వచ్చాయి.ఒక ప్రముఖ రాజకీయ నాయకుడు జీవితాన్ని తారుమారు చేసే తీవ్రస్థాయి ఆరోపణలు వచ్చినా ట్రంప్ చెక్కు చెదరలేదనే చెప్పాలి. అధ్యక్షుడుగా రెండుసార్లు అభిశంసనలు ఎదుర్కొన్నారు. పదవి చివరి కాలంలో యుఎస్ క్యాపిటల్ భవనంపై గుంపు దాడిచేసినా కూడా రిపబ్లికన్ పార్టీ ఆయన వెన్నంటే నిలిచింది.ఈ కేసులేవీ కూడా ఆయన్ను మరోసారి అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేయకుండా నిరోధించలేకపోయాయి. కేవలం హష్‌మనీ కేసులోనే దోషిగా తేలడం ఇప్పుడు ఆయన అధ్యక్ష ఎన్నికపై ప్రభావం చూపిస్తుందని చెపుతున్నారు. ఈ కేసులో ట్రంప్ అప్పీలులో విజయవంతం అయితే అధ్యక్షుడుగా ఎన్నికవడం ఖాయం. అలా కాకుండా దోషిగా తేలి జైలుకు వెళ్లాల్సివస్తే ఆయన రాజకీయ జీవితంలో ఒక ప్రధాన మచ్చగా మిగిలిపోతుంది. కానీ ఈ కేసు అమెరికా రాజకీయ చరిత్రలో ఒక అపూర్వసంఘటనగా నమోదవుతుంది. ట్రంప్ దోషిగా తేలడం అన్న అంశంపై నిజమైన తీర్పు నవంబరులో జరిగే అధ్యక్ష ఎన్నికల్లో ఓటర్లు వెలువరిస్తారని, ఆయన ఓటమి పాలయితే హష్‌మనీ కేసులో దోషి అన్న అంశమే రిపబ్లికన్లు ప్రధానంగా తెరమీదికి తెస్తారు. పార్టీకి ఈ అప్రతిష్ట అంటకుండా జాగ్రత్తలు తీసుకుంటారని రిపబ్లికన్లు చెపుతున్నారు. అయితే ఒక్క 1.30 లక్షల డాలర్ల హష్‌మనీ చెల్లింపుతో ట్రంప్ రాజకీయ జీవితం హఠాత్తుగా మలుపులు తిరుగుతున్నదనే చెప్పాలి. ఈ కేసు నుంచి బయటపడి ట్రంప్ తన నిర్దోషిత్వం నిరూపించుకోలేకపోతే భవిష్యత్తులో ఇక ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీచేసే అవకాశామే కోల్పోతారని నిస్సందేహంగా చెప్పగలం. ●

---

# దేశాభివృద్ధిలో ప్రజారోగ్యం కీలకపాత్ర



డి.జె.మోహనరావు

ఆరోగ్యవంతులైన ప్రజలున్న దేశాలలో అభివృద్ధి ఎక్కువగా ఉంటుంది. దేశాభివృద్ధిలో ప్రజారోగ్యం కీలక పాత్ర పోషిస్తుంది. ఆదాయ అసమానతలు, పేదరికం, విద్య, సామాజిక చైతన్యం, వైద్యుల అందుబాటు, నివసించే ప్రదేశం, భౌతిక వాతావరణం, పర్యావరణం, కాలుష్యం, సామాజిక పరిస్థితులు, ప్రకృతి విపత్తులు మొదలగు అనేకఅంశాలు ప్రజలఆరోగ్యంపై ప్రభావం చూపుతాయి. ప్రపంచ ఆరోగ్యసంస్థ ప్రకారం ఆరోగ్యం అంటే ఏ వ్యాధులు లేకపోవడమే కాదు. ఆరోగ్యం అనేది పూర్తి శారీరక మానసిక సామాజిక శ్రేయస్సు స్థితిని కలిగి ఉండటం. ప్రపంచవ్యాప్తంగా లక్షలాదిమంది ఆరోగ్య హక్కుకు ముప్పు పెరుగుతోంది.శిలాజఇంధనాల దహనం, వాతావరణ సంక్షోభానికి స్వచ్ఛమైన గాలిని పీల్చుకునే హక్కును దూరం చేస్తోంది. ఇండోర్, అవుట్‌డోర్ వాయు కాలుష్యం ప్రతి ఐదు సెకన్లకు ఒక ప్రాణాన్ని తీస్తోంది. ప్రపంచంలో 140 దేశాలు తమ రాజ్యాంగంలో ఆరోగ్యాన్ని మానవ హక్కుగా గుర్తించాయి. అయినా కూడా చాలా దేశాలు తమ ప్రజలు ఆరోగ్యసేవలను పొందేందుకు అర్హులని నిర్ధారించడానికి చట్టాలను ఆమోదించడం ఆచరణలో పెట్టడం లేదు. 2021లో కనీసం 4.5 బిలియన్ల మంది ప్రజలు ఆరోగ్య హక్కుకు నోచుకోవడం లేదు. నాణ్యమైన ఆరోగ్యసేవలు, సురక్షితమైన తాగునీరు, స్వచ్ఛమైన గాలి, మంచి పోషకాహారం, నాణ్యమైన నివాసం, మంచి పని పర్యావరణ పరిస్థితులు స్వేచ్ఛను పొందేహక్కు ప్రతి ఒక్కరికీ ఉంది. మన దేశంలో రాజస్థాన్ ప్రభుత్వం ఆరోగ్యహక్కు బిల్లును ఆమోదించిన తొలి రాష్ట్రంగా నిలిచింది. ఇది రాష్ట్రంలో ఉన్న ప్రతీ ఒక్కరికీ అన్ని ప్రజారోగ్య సౌకర్యాలలో ఉచిత సేవలను పొందే హక్కును కల్పించింది. పశ్చిమబంగా ఖేత్ మజ్దూర్ సమితీ కేసులో సుప్రీంకోర్టు సంక్షేమ రాజ్యంలో ప్రజల సంక్షేమాన్ని కాపాడటం ప్రభుత్వ ప్రాథమిక కర్తవ్యమని ప్రజలకు తగిన వైద్యసదుపాయాలను అందించడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొంది. పర్మానంద్ కటారా వెర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో ప్రతీ వైద్యుడు ప్రభుత్వ ఆస్పత్రిలో లేదా మరేదైనా ఆస్పత్రిలోనైనా బాధితుడు అమాయకుడైనా లేదా నేరస్థుడైనా ప్రాణాలను రక్షించడానికి తగిన నైపుణ్యంతో తన సేవలను విస్తరించాల్సిన వృత్తిపరమైన బాధ్యతను కలిగి ఉంటాడని తెలిపింది. మెడికల్ ప్రాక్టీషనర్‌గా తమ విధిని నిర్వహించడం బాధ్యత గల వారి విధి అని తెలిపింది. మన రాజ్యాంగంలో ఆర్టికల్ 21 జీవించే హక్కును కల్పించింది. అలాగే ఆర్టికల్స్ 38, 39, 42, 43, 47లలో రాష్ట్రాలుప్రజలకు కల్పించవలసిన ఆరోగ్యానికి సంబంధించిన బాధ్యతలను తెలుపుతున్నాయి. భారత్‌లో దాదాపుగా 10కోట్ల మంది అంటే దేశ జనాభాలో 11.4శాతంమంది మధుమేహంతో జీవిస్తున్నారని ‘లాన్సెట్’లో పబ్లిష్ చేసిన ఒక అధ్యయనం తెలిపింది. కేంద్రఆరోగ్య శాఖ నిర్వహించిన అధ్యయనం ప్రకారం దాదాపు 13.6 (15.3శాతం)కోట్ల మందికి ప్రీడయాబెటిస్ ఉంది. గ్రామీణ ప్రాంతాల కంటే పట్టణ ప్రాంతాల్లో మధుమేహం ఎక్కువగా ఉంది. మారుతున్న జీవనశైలి, మెరుగైన జీవన ప్రమాణాలు, నగరాలకు వలసలు, అస్తవ్యస్తమైన పనిగంటలు, కూర్చునే అలవాట్లు, ఒత్తిడి, కాలుష్యం, ఆహారపు అలవాట్లలో మార్పు, ఫాస్ట్‌ఫుడ్ సులభంగా అందుబాటులో ఉండటం వంటివి భారతదేశంలో మధుమేహం పెరగడానికి కొన్ని కారణాలు. క్షయవ్యాధి రోగుల సంఖ్య 2022లో 2.42 మిలియన్ల నుండి 2023లో 2.23 మిలియన్లకు స్వల్పంగా తగ్గింది. దేశంలో కేన్సర్ కేసులు 2023లో 1,496,972గా అంచనా వేయగా,2022లో 1,461,427 కేసులు నమోదయ్యాయి. అనారోగ్యకరమైన ఆహారం, శారీరక శ్రమ లేకపోవడం పొగాకు, మద్యం వినియోగం భారత దేశంలో కేన్సర్ రోగులు పెరగడానికి కారణం. పౌష్టికాహార లోపం మరో సవాలు. ఈ సమస్య దేశంలోని సామాజిక, ఆర్థిక సాంస్కృతిక వ్యత్యాసాలను కలిగిస్తుంది. జాతీయ



కుటుంబ ఆరోగ్య సర్వే ప్రకారం ఐదు సంవత్సరాల లోపు వయస్సుఉన్న పిల్లల్లో 35.5 శాతం మంది వయసుకు తగ్గ ఎత్తులేరు. 19.3 శాతం మంది ఎత్తుకు తగిన బరువు లేరు.32.1 శాతంమంది వారి వయసుకు తగ్గ బరువులేరు. మూడు శాతం మంది అధిక బరువుతో బాధపడుతున్నారు. 15 నుండి 49 మధ్య వయస్సుగల వారిలో 18.7 శాతం మందిలో పోషకాహారలోపం ఉంది.రక్తహీనత కూడా ఎక్కువ మందిలో ఉంది. ప్రపంచంలో తలసరి పడకల సంఖ్య తక్కువగా ఉన్న దేశాల్లో భారతదేశం ఒకటి. ప్రతీ పదివేల జనాభాకు 15 పడకలు అందుబాటులో ఉన్నాయి. జాతీయ ఆరోగ్య విధానం 2017అనేది అన్ని రంగాల్లో ఆరోగ్య సంరక్షణ వ్యవస్థను మెరుగుపరచడానికి ప్రభుత్వానికి మార్గదర్శకత్వం, మద్దతునిచ్చే ప్రణాళిక. ఆరోగ్యంపై పెట్టుబడి పెట్టడం, వ్యాధులను నివారించడం, మంచి ఆరోగ్యాన్ని ప్రోత్సహించడం, సాంకేతికతను మరింత అందుబాటులోకి తీసుకురావడం, ప్రజల నైపుణ్యాలను మెరుగుపరచడం వంటి అనేక పనులను చేయడం ద్వారా ఆరోగ్య సంరక్షణను మెరుగుపరచాలని పాలసీతెలిపింది. ఇది నాణ్యతతో పాటు సరసమైన ఆరోగ్య సంరక్షణను నిర్ధారించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఇది 2025 నాటికి కేన్సర్, హృదయ సంబంధ వ్యాధులు, దీర్ఘకాలిక శ్వాసకోశ వ్యాధులు, మధుమేహం, అకాల మరణాలను 25శాతం తగ్గించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇండియా ఏజింగ్ రిపోర్టు 2023 ప్రకారం భారతదేశం వృద్ధాప్యజనాభా 2050నాటికి మొత్తంజనాభాలో 20.8 శాతానికి రెట్టింపు అవుతుందని అంచనా. ఈ పెరుగుతున్న వృద్ధాప్య జనాభా వయస్సు సంబంధిత ఆరోగ్య సవాళ్లలో పెరుగుదలతో కూడి ఉంటుంది. 2022 ఆర్థిక సర్వేలో ఆరోగ్య సంరక్షణపై భారతదేశం ప్రభుత్వ వ్యయం2021-22లో జిడిపిలో 2.1శాతంగా ఉంది. ఇంతకుముందు 2019-20లో 1.3శాతంగా, 2020-21లో 1.8శాతంగా ఉన్నాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్దేశించిన ప్రకారం ప్రతి వెయ్యిమంది జనాభాకు ఒక డాక్టర్ అవసరమని తెలుపగా మనదేశంలో 834 మంది జనాభాకు ఒక డాక్టర్ ఉన్నారు. జాతీయ వైద్య కమిషన్ ప్రకారం 5.65 లక్షల ఆయూష్ వైద్యులు 13.809 లక్షల అల్లోపతి వైద్యులు ఉన్నారు. అంతేకాక 34 లక్షల నర్సింగ్ సిబ్బంది, 13 లక్షల అనుబంధ ఆరోగ్యసంరక్షణ నిపుణులు ఉన్నారని తెలిపింది.ప్రపంచంలో అనారోగ్యాలతో బాధపడుతున్న వారిలో అత్యధిక సంఖ్యలో మనదేశంలోనే ఉన్నారు. ఇందులో 2019, 2021 మధ్య నిర్వహించిన జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే ఐదవ రౌండ్ ప్రకారం 15-49 సంవత్సరాల వయస్సు గల స్త్రీలలో 6.4 శాతం, పురుషులు 4.0శాతం ఊబకాయంతో ఉన్నారు. దేశంలో కేన్సర్ కేసుల సంఖ్య 2022లో 14.6లక్షల నుంచి 2025 నాటికి 15.7లక్షలకు పెరుగుతుందని అంచనా. భారతదేశంలో ప్రస్తుతం దాదాపు 80 మిలియన్ల మంది మధుమేహంతో బాధపడుతున్నారు. 2045నాటికి ఈ సంఖ్య 135 మిలియన్లకు పెరుగుతుందని అంచనా. హృదయ సంబంధ వ్యాధులు మనదేశంలో ప్రధాన ఆరోగ్య సమస్య. ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక ప్రకారం ప్రపంచవ్యాప్తంగా గుండెపోటు కారణంగా సంభవించే 17.9మిలియన్ల మరణాలలో ఐదవ వంతు భారతదేశంలోనే సంభవిస్తున్నాయి. అదనంగా రక్తపోటు, అవయవాల జబ్బులు మొదలైనవి అదనం. ఒత్తిడితో కూడిన జీవనశైలి పెద్ద కారణం. క్రమరహిత ఆహారపు అలవాట్లతో మాంసాహారం, జంక్‌ఫుడ్ ఎక్కువగా తీసుకుంటున్నారు. రాత్రులు ఆలస్యంగా నిద్రపోతున్నారు.కనీసం వ్యాయామం చేయడం లేదు. ఒకే దగ్గర కూర్చొని పనిచేసే ఉద్యోగాలు చేస్తున్నారు. యువతలో నిత్యం పొగాకు, మద్యం సేవించే వారి సంఖ్య పెరుగుతూ ఉంది. వీటి వినియోగం వలన ఊపిరితిత్తులు, కాలేయం, కిడ్నీలు పాడైపోతున్నాయి.వివిధ కేన్సర్లు రావడానికి ఎక్కువ అవకాశంఉంది. నిర్మాణ కార్యకలాపాలు పెరుగుదల, ఎక్కువవుతున్న కర్మాగారాలు, వాహనాల సంఖ్య పెరగడం వలన గాలి కాలుష్యం అవుతుంది. దీనివలన ఆస్తమా, బ్రాంకైటిస్ వంటి శ్వాసకోశ వ్యాధులు పెరుగుతన్నాయి. నీటి కాలుష్యం వలన పొట్టకు సంబంధించిన వ్యాధులు పెరుగుతున్నాయి. ప్రభుత్వాలు వాటి పరిధిలో ఆరోగ్య సమస్యలు తగ్గించడానికి బాగానే కృషి చేస్తున్నాయి.మారుమూల ప్రాంతాలకు ప్రత్యేక సేవలను అందించడానికి భారతీయ అంతరిక్ష పరిశోధాన సంస్థ (ఇస్రో) టెలిమెడిసిన్ ప్రాజెక్టును ప్రారంభించింది. ●

# గ్యాస్ లీక్ అయినప్పుడు అప్రమత్తంగా ఉండాలి..



**అంబాజీపేట, జూన్ 1, ప్రభాతవార్త..**
వంట గ్యాస్ సిలిండర్ లీకై ప్రమాదం జరిగినప్పుడు అప్రమత్తంగా ఉండాలని అమాలాపురం అగ్నిమాపక అధికారులు జి.శ్రీనివాస్, ఎం.బాలరవిలు అన్నారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా అంబాజీపేట జెడ్పీ హైస్కూల్ ప్రాంగణంలో ఫైర్ అగ్నిమాపక అధికారులు, సిబ్బంది మాక్ డ్రిల్లు శనివారం నిర్వహించి అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహణ కల్పించారు. ఈ సందర్భంగా వంట గ్యాస్ సిలండర్ల వాడకం విషయంలో తీసుకోవల్సిన జాగ్రత్తలను మహిళలకు వివరించారు. వంట గ్యాస్ సిలిండర్ల ద్వారా గ్యాస్ లీకై అగ్నిప్రమాదం సంభవిస్తే తీసుకోవల్సిన చర్యలపై డెమో నిర్వహించారు. గ్యాస్ స్టౌవ్ పై వంటకాలు చేసే సమయంలో అతి జాగ్రత్తగా ఉండాలన్నారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ప్రమాదం సంభవించినా, ఎల్పీజీ వంట గ్యాస్ వాడుతున్నప్పుడు ఏదైనా ప్రమాదం జరిగితే ఏవిధంగా నిర్మూలించాలో వివరించారు. కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది, విద్యార్థులు, మహిళలు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన పథకంపై శిక్షణ



**రావులపాలెం, జూన్ 01 (ప్రభాతవార్త) :** రావులపాలెం డాన్ బాస్కో స్కూల్లో శనివారం మండలంలోని ప్రభుత్వ పాఠశాలల మధ్యాహ్న భోజన పథకం (ఎం.డి.ఎం) వంటవారికి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా సోమవారం నుంచి శనివారం వరకు ప్రతిరోజు పాఠశాలల్లో విద్యార్థులకు వండే భోజనం మెనూకి సంబంధించి తిరుపతి తాజ్ హోటల్ రూపొందించిన వీడియోలను ప్రొజెక్టర్ ద్వారా ప్రదర్శించారు. ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదాలు సంభవిస్తే నివారించడానికి తీసుకోవలసిన జాగ్రత్తలపై కొత్తపేట ఫైర్ సిబ్బంది డి.విజయ్, ప్రసాద్ అవగాహన కల్పించారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా విద్యాశాఖ ఎం.డి.ఎం అధికారి సురేష్ శిక్షణా కార్యక్రమాన్ని సందర్శించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా రోజువారి వంటల పోటీలు నిర్వహించగా ఊబలంక జిల్లా పరిషత్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రథమ స్థానం, పొడగట్లిలపల్లి జిల్లా పరిషత్ ఓరియంటల్ ఉన్నత పాఠశాల పొడగట్లపల్లి ద్వితీయ స్థానం, వెదిరేశ్వరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తృతీయ స్థానం సాధించాయి. మండల విద్యాశాఖాధికారి బి. శ్రీనివాసరాజు కోర్సు డైరెక్టర్ గా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఏ. శ్రీనివాస్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ జి.రాజేంద్ర ప్రసాద్, గోపాలపురం జెడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు పి. శ్రీరామచంద్రమూర్తి, పాల్గొన్నారు.సూపర్ వైజర్లు హిమశ్రీ, బేగం, యూటిఎఫ్ నాయకుడు బాలాజీ, ఎస్టీయు నాయకుడు అడపా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# కిషోర్ బాలికలు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి

## రుతుక్రమ పరిశుభ్రతపై అవగాహన సదస్సు - శంఖవరం సిడిపిఓ టి డి ఆర్ పద్మావతి



**శంఖవరం జూన్ 1 ప్రభాతవార్త**
కిషోర్ బాలికలు ఆరోగ్య విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహిస్తే ఆరోగ్య ఉండవచ్చని శంఖవరం శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ అధికారిని టీడీఆర్ పద్మావతి పేర్కొన్నారు శంఖవరం ప్రాజెక్టు పరిధిలో కత్తిపూడి సెక్టర్ పరిధి లోని కత్తిపూడి లో గల అంగన్వాడి కేంద్రం 1లో శనివారం రుతుక్రమ పరిశుభ్రత దినోత్సవం పురస్కరించుకొని కిషోర్ బాలికలకు మహిళలకు అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కిషోర్ బాలికలు రుతుక్రమ పరిశుభ్రత పై వ్యక్తిగత శ్రద్ధ వహిస్తే ఆరోగ్యంగా ఉండవచ్చని నెలసరి సరిగా జరగాలంటే పోషకాహారం తీసుకోవాలని సూచించారు. నెలసరి సమయంలో స్నేహపూర్వకంగా ఉండాలని ఈ సమయంలో శారీరకంగా మానసికంగా మహిళలు ఇబ్బందులు ఎదుర్కొంటారని ప్రధానంగా కిషోర్ బాలికల రక్తహీనత సమస్య లేకుండా పోషక విలువలు గల ఆహారాన్ని స్వీకరించడం ద్వారా ఆరోగ్యం ఉండవచ్చని పేర్కొన్నారు రుతుక్రమ సమయంలో ఎటువంటి ఆహారం తీసుకుంటే ఆరోగ్యంగా ఉండవచ్చు ఎటువంటి ఆహారం తీసుకోకూడదు అనే విషయాలను తెలియజేశారు ఈ కార్యక్రమంలో కత్తిపూడి సూపర్వైజర్ బీవీ రజని అంగన్వాడి సిబ్బంది ఆశా వర్కర్లు కిషోర్ బాలికల తల్లిలు మహిళలు పాల్గొన్నారు

# నేలకొరిగిన భారీ వృక్షం..

## విద్యుత్ స్తంభాలు,కొబ్బరి చెట్లు, అరటి తోటలు ధ్వంసం..



**అంబాజీపేట, జూన్ 1, ప్రభాతవార్త..**
అంబాజీపేట మండలంలో శనివారం ఉదయం వీసిన భారీ గాలులకు భారీ వృక్షాలు నేల కొరగడంతో పాటు కొబ్బరి చెట్లు, విద్యుత్ స్తంభాలు, అరటి తోటలు ధ్వంసం అయ్యాయి. బలమైన ఈదురు గాలులకు మాచవరం గ్రామ పంచాయతీ కార్యాలయ పక్క వీధిలో ఉన్న భారీ వృక్షం నేలకొరిగి ఓ ఇంటిపై పడింది. అలాగే రెండు కొబ్బరి చెట్లు, మూడు విద్యుత్ స్థంబాలు, విద్యుత్ వైర్లు తెగి పడిపోయాయి. మాచవరం పంచాయతీ కార్యదర్శి జి.జి.వి.కె.కుమార్,విద్యుత్ సిబ్బంది హుటాహుటిన నేలకొరిగిన భారీ వృక్షాన్ని తొలగించే చర్యలు చేపట్టారు. స్థానికులు నాగాబత్తుల వెంకట సుబ్బారావు,అత్తిలి వెంకటేశ్వరరావు,దాసరి వాసు తదితరులు పనులను పర్యవేక్షించారు.అలాగే పసుపల్లి, వాకలగరువు, నందంపూడి, మాచవరం, పోతాయిలంక గ్రామాల్లో విద్యుత్ వైర్లపై కొబ్బరి చెట్లు, భారీ వృక్షాల కొమ్మలు పడి విద్యుత్ వైర్లు, కండెన్సర్లు పూర్తిగా ధ్వంసమయ్యాయి. పలు చోట్ల అరటి చెట్లు విరిగి నేలమట్టమయ్యాయి. విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో విద్యుత్ శాఖ అధికారులు స్పందించి సరఫరాను పునరుద్ధరించారు. వేకువజామున ఉరుములు భయంకర శబ్దాలు చేయడంతో వృద్ధులు, చిన్నారులు భయాందోళనకు గురయ్యారు.

# గోదావరి డెల్టాలకు సాగునీరు విడుదల....

## పంట కాల్వలకు నీరు... - సాగు కు రైతులు సమాయత్తం...



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జూన్ 1 ప్రభాతవార్త**
ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల డెల్టాల భూముల ఖరీఫ్ సాగుకు నీరు విడుదల చేసారు. ధవళేశ్వరం బ్యారేజ్ వద్ద గోదావరి మాతకు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి తూర్పుగోదారిజిల్లా కలెక్టర్ మాధవి లత గోదావరి డెల్టాకు సాగు నీరు విడుదల చేశారు. ధవళేశ్వరం గోదావరి డెల్టా సిస్టం చీఫ్ ఇంజనీరు ఆర్.సతీష్ కుమార్, ధవళేశ్వరం ఇరిగేషన్ సర్కిల్ ఇరిగేషన్ అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఖరీఫ్-2024 వరి సాగుకు తూర్పు, మధ్యమ, పశ్చిమ డెల్టాల మూడు ప్రధాన పంట కాలువలకు సాగునీరు విడుదల చేశారు. తూర్పు డెల్టా కాల్వ ద్వారా సామర్ల కోట కెనాల్ కు అక్కడ నుండి మండపేట ప్రధాన కాల్వకు నీళ్లు విడుదల చేస్తారు.రైతులు సకాలం లో నాట్లు వేసుకుని , ముంపు బారిన పడకుండా పంటలు చేతికి అందేలా చూసుకునేందుకు ఖరీఫ్ సాగుకు సాగునీరు ముందుగానే విడుదల చేశారు.రైతులకు అవసరమైన విత్తనాలు అన్నీ అందుబాటులో ఉంచారు. మండపేట నియోజక వర్గ వ్యాప్తంగా రైతులు వ్యవసాయ పనులకు సంసిద్ధమౌతున్నారు. వాతావరణం అనుకూలించి నైరుతి ఋతుపవనాలు వస్తే నాట్లు వేయనున్నారు. ఆకుమడిలు ఇప్పటికే కొన్ని చోట్ల సిద్ధం చేశారు. రైతులకు అవసరమైన సూచనలు వ్యవసాయ శాఖ అధికారులు చేస్తున్నారు.

# హనుమాన్ జయంతోత్సవాలు

## కోరుకొండ, శ్రీరంగపట్నం

## ఆలయాలలో ప్రత్యేక పూజలు, అన్నదానాలు



**కోరుకొండ జూన్ 1( ప్రభాతవార్త)**
హిందువులకు పవిత్ర పర్వదినమైన శ్రీ హనుమాన్ జయంతోత్సవాలు కోరుకొండ, పలు ప్రాంతాలలో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ నేపథ్యంలో శ్రీరంగపట్నం బస్టాండ్ ఆంజనేయస్వామి విగ్రహం వద్ద మహిళలతో ప్రత్యేక పూజలు నిర్వహించి హనుమాన్ చాలీ నిర్వహించారు అదేవిధంగా కోరుకొండ దేవుని చెరువు వద్ద గల శ్రీ భక్తాంజనేయ స్వామి వారి ఆలయం లో స్వామివారికి ప్రత్యేక, అభిషేకాలు, పూజలు నిర్వహించారు. అదేవిధంగా శ్రీరంగపట్నం కోరుకొండ పోలిమేరలో గల శ్రీ సంకట వీరాంజనేయ స్వామి వారి విగ్రహం వద్ద వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా ఉదయం నుంచి అధిక సంఖ్యలో భక్తులు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయాలకు పోటెత్తారు. హనుమాన్ జయంతిని పురస్కరించుకొని స్వామివారి ఆలయాల వద్ద భక్తులకు అన్న సమారాధన ప్రసాద వితరణ భారీ స్థాయిలో నిర్వహించారు. అలాగే దాదాపు ప్రతి గ్రామంలోనూ శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయాల వద్ద వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాలను జరిపారు.

# భక్తులతో హనుమ మందిరాలు కిటకిట



**అమలాపురం,జూన్1,ప్రభాతవార్త**
అమలాపురం పట్టణంలోని ఆరయాల్లో హనుమాన్ జయంతి ఘనంగా నిర్వహించారు.శక్తి చైతన్య యంత్ర పూర్వక సకల కార్యసిద్ధి మరకత హనుమాన్ మందిర్ ఎర్రమిల్లి వారి వీధి హనుమాన్ జయంతి పూజ కార్యక్రమం వైభవంగా నిర్వహించ బడ్డాయి. ఈ కార్యక్రమంలో భాగంగా 108 అరటి మొక్కల మధ్య స్వామివారిని ఉంచి పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మన్యుసూక్త పూర్వకం గా మూలవిరాట్కు అభిషేకము నిర్వహించారు. పూజలో పాల్గొన్నటువంటి భక్తులకే కాక గుడికి దర్శనానికి వచ్చిన ప్రతి ఒక్కరికి మామిడిపండు, అరటి పండు, అరటి మొక్క ప్రసాదంగా అందించారు. శనివారం సందర్భం గా నిర్వహించిన అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో సుమారు 200 మందికి పైగా భక్తులు పాల్గొన్నారు.అలాగే స్థానిక వెంకటేశ్వరస్వామి ఆలయంలో క్షేత్రపాలకులు హనుమంతునికి, నూతనంగా నెలకొల్పిన పంచముఖ ఆంజనేయ స్వామికి, శ్రీరాంపురం సెంటర్, పుల్లయ్య రామాలయం సెంటర్, కూచిమంచి అగ్రహారం తదితర ప్రాంతాల్లో ఉన్న స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తమలపాకులు, పూలతో పాటు అప్పాలు ,గారెలు తదితరాలతో విశేష అలంకరణ చేసి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేసారు. పలు ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి.

# సంతృప్తిగా తినేలా వంటకాలు ఉండాలి..

## మిడ్ డే మీల్స్ ఏడి సురేష్..



**అంబాజీపేట, జూన్ 1, ప్రభాతవార్త..**
విద్యార్థులు సంతృప్తిగా తినేలా వంటకాల తయారీ ఉండాలని,మధ్యహ్న భోజన పథక నిర్వాహకులు విద్యార్థులకు అందించే భోజనాన్ని శుచి,శుభ్రతతో అందించాలని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా మిడ్ డే మీల్స్ ఏడీఎన్.సురేష్ పేర్కొన్నారు. అంబాజీపేట జెడ్పీ హైస్కూల్లో ఎంఈఓ - 1,2కె.వెంకటేశ్వరరావు,మోకా ప్రకాష్ ల ఆధ్వర్యంలో మధ్యహ్న భోజన పథకనిర్వాహకులకు ఒక రోజు శిక్షణ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగాసురేష్ మాట్లాడుతూ విద్యార్థులందరికీ పోషకాహారాన్ని అందించాలనే ప్రభుత్వ లక్ష్యాన్ని ప్రతీ ఒక్కరూ పాటించాలన్నారు.శుచిగా, రుచికరంగా వండడంలో ఏజెన్సీల నిర్వాహకులు నైపుణ్యం చూపాలన్నారు. ముందుగా విద్యాశాఖాధికారులు సూచించిన ప్రకారం మధ్యాహ్న భోజన పథక వీడియోలు చూపించి వంటకంఎలా చేయాలో వివరిస్తూ పీపీటీలను స్మార్ట్ టీవీల ద్వారా ప్రయోగాత్మకంగా చూపించారు. అలాగే భోజనం తయారు చేసే సమయంలో పొరపాటున జరిగే విపత్తుల నివారణకు తీసుకొనే చర్యలను ప్రయోగాత్మకంగా చూపించారు.అనంతరం మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకులు తయారు చేసిన వంటకాలను అధికారులు రుచి చూశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం కడలి సాయిరామ్, పీహెచ్సీ వైద్యాధికారి కె.నాగ శ్రీనివాస్, సీహెచ్ ఓ బి.అప్పారావు, హెల్త్ సూపర్వైజర్ ఎన్.మధుబాబు,డీఈఓ కార్యాలయ సిబ్బంది మౌనిక,సౌజన్య, సీఆర్పీలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఐటిఐలో ప్రవేశానికి ఆన్లైన్ దరఖాస్తులు ఆహ్వానం...

**యానం జూన్ 1, ప్రభాతవార్త:** యానం నియోజకవర్గం యానం 2024 - 25 విద్యా సంవత్సరానికి సంబంధించి స్థానిక నేతాజీ సుభాష్ చంద్రబోస్ ప్రభుత్వ ఐటిఐలో కోర్సుల ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ చింతపల్లి కృష్ణసుధాకర్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు . కళాశాలలో ఎలక్ట్రీషియన్, ఎలక్ట్రానిక్స్ మెకానిక్, ఫిట్టర్,ఫ్యాషన్ డిజైనింగ్ అండ్ టెక్నాలజీ, కంప్యూటర్ ఆపరేటర్ అండ్ ప్రోగ్రామింగ్ అసిస్టెంట్ కోర్సులకు శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ప్రతినెల రూ.1000 స్టైయిఫండ్, రూ. 1000మెరిట్ స్కాలర్షిప్,ఉచిత భోజనం, ఐడెంటిటీ కార్డు,యూనిఫామ్ విద్యార్థులకు అందజేస్తామని తెలిపారు.శిక్షణకు జూన్ 3 నుండి ఆన్లైన్లో దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు.దరఖాస్తులకు జూన్ 30న ఆఖరి తేదీ అన్నారు. దరఖాస్తు చేసుకునే అభ్యర్థులకు కనిష్ట వయసు 14 సంవత్సరాలు ఉండాలన్నారు.మరిన్ని వివరాలకు 0884 2951001,9491441164 నెంబర్లను లేదా ఐటిఐ ని సంప్రదించాలన్నారు.

# కొత్త ట్రాన్స్ఫర్ ఇప్పించాలి

## కరెంటు సమస్య నుంచి విముక్తి కలిగించండి

## కోరుకొండ 10వ వార్డు ప్రజలు



**కోరుకొండ జూన్ 1 (ప్రభాతవార్త )**
కోరుకొండ పదవ వార్డు,ఏడవ వార్డు నిత్యం పవర్ కట్ తో ఇబ్బంది పెడుతున్నారు సుమారుగా ఒక 200 పైగా ఇల్లు వున్నాయి. గోకరకొండ వారి వీధి, రిజిస్ట్రేషన్ ఆఫీస్ వీధి, బాలాజీ థియేటర్, వినాయక వీధి లలో జనం ఎప్పుడు చిన్న గాలి వేసిన, వర్షం పడిన, పైన పవర్ కట్ అయినా, అందరితో పాటు కరెంట్ మాకు రాదు. కచ్చితంగా రాగానే మళ్ళీ పోతుంది ఫీజు కోటేసింది అని మళ్ళీ లైన్ మాన్ గారు వచ్చి ఫీజు వేసేంత వరకు కరెంట్ రావడం లేదు, కారణం మా ఏరియా లో ఉన్న ట్రాన్సఫర్మర్ సరిపోవడం లేదు పవర్ వున్నా రాత్రి సమయం లో ఫ్యాన్లు నెమ్మదిగా తిరగడం ం లైట్స్ డిమ్ గా కళ్ళు పోయేలా వెలగడం అసలు ఏ ఎలక్ట్రికల్ వస్తువులు సరిగ్గా పని చేయవు దయచేసి మా ఏరియా లో కొత్త ట్రాన్సఫర్మర్ వెయ్యాలని కరెంటు ఆఫీస్ లో లెటర్స్ ఇవ్వడం జరిగింది కానీ ఏ ప్రయోజనం లేదు. 10వ వార్డు ప్రజలు

# రాష్ట్రంలో 160కిపైగా అసెంబ్లీ, 22కిపైగా పార్లమెంటు స్థానాలు గెలుచుకుంటాం

## - మాజీ మంత్రి, వైఎస్సార్సీ నేత పేర్ని నాని



**విజయవాడ,జూన్1,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో తమ అంచనాలకు అనుగుణంగా 160కిపైగా అసెంబ్లీ, 22కిపైగా పార్లమెంటు స్దానాలు లభిస్తాయని మాజీ మంత్రి పేర్ని వెంకట్రామయ్య (నాని) స్పష్టం చేసారు. ఆయన శనివారం మీడియాతో మాట్లాడుతూ మేజార్టీ ఎగ్జిట్ పోల్స్ తమ విజయాన్ని స్పష్టం చేసాయన్నారు. కొన్ని సంస్దల అంచనాలు హస్యాస్పదంగా ఉన్నాయన్నారు. తమ పార్టీ అధికారాన్ని కంపర్ట బుల్ మేజార్టీతో గెలుస్తుందన్నారు. ప్రజలు సీఎం జగన్‌ను విశ్వసించారన్నారు. అందుకే ఆయనకు తిరిగి అధికారాన్ని అందిస్తున్నారన్నారు. సీఎం జగన్ అయిదేళ్ళ ఇచ్చిన వాగ్దానాలన్నింటిని అమలు చేసారన్నారు. అందుకే జనం ఆయనకు అండగా ఉన్నారన్నారు. ఆయన కుడా పనితీరు నచ్చితేనే ఓటు వేయమని అడిగారన్నారు. ఆయన ఎక్కడా ఏ విషయంలో రాజీ పడలేదన్నారు. కచ్చితంగా సీఎం జగన్ ఈ నెల 9న రెండవ సారి ప్రమాణ స్వీకారం చేస్తారన్నారు. ప్రజలు కులాలు, మతాలు రెచ్చగొట్టినా తమకు అండగా నిలిచారన్నారు. చంద్రబాబు ఆరు పాయింట్లు అంటూ మేనిఫెస్టోలో ప్రకటించినా, అవన్ని వదిలేసి చివరికి ల్యాండ్ టైటిల్ యాక్ట్ అంటూ, జగన్ అధికారంలోకి వస్తే మీ భూములు తీసుకుంటాడంటూ విష్ప్రచారాన్ని చేసి భంగపడ్డారన్నారు. ల్యాండ్ టైటిలింగ్‌కు ఆ పార్టీ నేత పయ్యావుల కేశవ్ అసెంబ్లీలో జై కొట్టారన్నారు. భూములు రిజిస్ట్రేషన్లు జరగని పరిస్దితి ఉంటే నందమూరు బాలకృష్ణ, పవన్ కల్యాణ్ భూములు కొన్నారన్నారు.



స్టార్టప్‌ల కోసం రూపొందించిన ఫ్లైట్ టెర్మినేషన్ సిస్టం

# 'అగ్నిబాణ్' విజయంతో స్టార్టప్‌లకు ఇస్రో సహకారం

## ఇప్పటికే వీఎస్ఎస్‌సి కేంద్రంగా పలు పరిశోధనలు

## త్వరలోనే శ్రీహరికోట నుంచి వివిధ కంపెనీల స్టార్టప్ రాకెట్ల ప్రయోగాలు

**శ్రీహరికోట (తడ), జూన్ 1 ప్రభాతవార్త:** ఇటీవల అగ్నిబాణ్ ప్రయోగం విజయవంతం కావడంతో భారత అంతరిక్ష రిశోధన సంస్థ మరిన్ని ప్రైవేట్ స్టార్టప్‌లకు సంపూర్ణ సహకారం అందిస్తోంది. అగ్నికుల్ కాస్మోస్ వారి అగ్నిబాణ్ రాకెట్‌కు ముందే స్కైరూట్ వారి విక్రమ్-ఎస్ రాకెట్‌ను కూడా ఇస్రో సహకారంతో ప్రయోగించారు. మరిన్ని స్టార్టప్‌లు ముందుకు రావడంతో భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఈ లోఎర్త్ ఆర్బిటల్ ప్రయోగాలకు ఊతమిస్తోంది. భూమికి దగ్గర ఎత్తులో ఉపగ్రహాలను ప్రవేశపెట్టడం కోసం ప్రైవేటు స్టార్టప్‌ల మినీ రాకెట్ల అవసరాన్ని శాస్త్రవేత్తలు గుర్తించారు. ఇస్టాక్, ఇస్రో సంయుక్తంగా టెలిమెట్రి అండ్ ట్రాకింగ్ సిస్టంలో కొన్ని పరిశోధనలు చేశారు. త్రివేండ్రంలోని విక్రమ్ సారాభాయ్ స్పేస్ సెంటర్‌లో 15 నిమిషాల పాటు అగ్నిలెట్ సెమీ క్రయోజనిక్ ఇంజన్‌కు సంబంధించిన హాట్ టెస్ట్ నిర్వహించారు. వీఎస్ఎస్‌సి కేంద్రంగా ఫ్లైట్ టెర్మినేషన్ సిస్టం అభివృద్ధిపరిచే క్రమంలో మరికొన్ని పరిశోధనలు చేశారు. ఇస్రో వారు శ్రీహరికోటలో ప్రైవేటు స్టార్టప్‌కు ఏకంగా రాకెట్ ప్రయోగ వేదిక నిర్మించుకోవడం కోసం మిషన్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటు చేసుకోవడానికి సహకరించిన కారణంగా భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు మరిన్ని జరుగుతాయని, రాకెట్లు ఎక్కువ సంఖ్యలో నింగికి ఎగురుతాయని పలువురు ఆశిస్తున్నారు.

# వివాహిత అనుమానాస్పద మృతి!

## పంచనామాకోసం పూడ్చిన శవం వెలికితీత

**వరదయ్యపాలెం(నారాయణవనం), జూన్ 1 ప్రభాతవార్త :** చిత్తూరు జిల్లా సత్యవేడు నియోజకవర్గం వరదయ్యపాలెం మండలం గోపాలపురం కాలనీకి చెందిన సుమయా(20) అనుమానస్పదంగా మృతి చెందింది. ఆమె మృతదేహానికి దహనక్రియలు చేసినప్పటికి బంధువుల అనుమానంతో పూడ్చి శవాన్ని బయటకు తీసి పోస్టుమార్టం చేశారు. సత్యవేడు సిఐ దివాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో స్మశాన వాటికలోనే పూడ్చిన మృతదేహాన్ని బయటకు తీసి పంచనామా చేశారు. ఈ సందర్భంగా సిఐ మీడియాతో మాట్లాడుతూ సుమయా మృతిపై అనుమానం రావడంతోనే శవపంచనామా చేసినట్లు చెప్పారు. శవ పంచనామాలో నిజం బయట పడుతుందన్నారు. ఆమె భర్త ఫాసిల్‌ను అదుపులోకి తీసుకున్నట్టు చెప్పారు. ఇప్పటికే ఆమెకు రెండు సంవత్సరాల కుమారై, మరో చిన్నారి ఉన్నారు. సుమయా మృతిపై గ్రామస్తులు రకరకాలుగా చర్చించుకుంటున్నారు. శవ పంచనామాలో వచ్చే రిపోర్టు మేరకు స్పందిస్తామని సిఐ తెలిపారు.

# శ్రీకాళహస్తీశ్వరుని దర్శనానికి భక్త జనులు

## సెలవులతో ఆలయం కిట కిట



స్వామి దర్శనం కోసం నిరీక్షిస్తున్న జనం

**శ్రీకాళహస్తి,జూన్ 1 ప్రభాతవార్త** వేసవి సెలవులతో శ్రీకాళహస్తీశ్వరాలయం భక్తులతో కిట కిట లాడుతుంది. సాధారణంగానే శని, ఆది, సోమవారాల్లో ఆలయంలో రద్దీ అధికంగా ఉంటుంది. ఇక వేసవి సెలవులు కావటంతో మండుటెండలను సైతం లెక్క చేయక భక్తులు సునామిలా కదలి వచ్చారు. శనివారం ఒక్కసారిగా ఆలయానికి భక్తుల తాకిడి పెరిగింది. దేవస్థానం అందించిన సమాచారం మేరకు సుమారు 30వేల మంది శనివారం స్వామి అమ్మవార్లను దర్శనం చేసుకున్నారని ఆలయాధికారులు చెబుతున్నారు. రికార్డు స్థాయిలో రాహుకేతుదోష నివారణ పూజలు జరిగినట్లు వివరించారు. దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శివానందైక నిలయం శనివారం భక్తులతో కిట కిట లాడింది. దక్షిణ కైలాసంలో వెలసిన వాయులింగేశ్వరుడు భక్తులు తమ ఇష్టదైవం ముక్కంటీశునికి దర్శించుకొని శుభాలు పొందాలని పరుగులు తీశారు. ఓ వైపు సామాన్యభక్తుల తాకిడి మరో వైపు అతిథుల తాకిడితో ఆలయం కిట కిట లాడింది. అడుగు తీసి అడుగు వేయలేని స్థితి చోటు చేసుకుంది. అయితే వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా ఆలయ ఇఓ ఎస్‌వి నాగేశ్వరరావు, ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా సుదర్శనం కోసం సిబ్బంది పరుగులు తీయించారు. తిరుమలేశుని దర్శనానికి వచ్చిన భక్తులకు దర్శనం ఆలస్యం అవుతుండటంతో సమీపంలోని ఆలయాల దర్శనానికి రద్దీ ఏర్పడింది. ఒక్కసారిగా జనం తండోపతండాలుగా కదలి తరంగాల్లా కదలి వచ్చారు. రెండు రోజులుగా శ్రీకాళహస్తీశ్వరాలయంలో భక్తుల రద్దీ అధికమైంది. పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రం శ్రీకాళహస్తీశ్వరాలయం. శ్రీకాళహస్తీశ్వరాలయంతో పాటు పరిసర దేవాలయాలు భక్తులతో కిట కిట లాడాయి. ఈ నేపధ్యంలో తమిళనాడు, కర్నాటకల సరిహద్దుల్లో ఉన్న 'దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి చెందిన శ్రీకాళహస్తీశ్వరాలయంలో శనివారం భక్త జనంతో కిటకిట లాడింది'.

కలియుగ దైవమైన వెంకటేశ్వరస్వామిని దర్శించుకునే భక్తులు సమీపంలోని శాంతి సౌఖ్యాల్ని అందించే ముక్కంటీశుని దర్శనానికి తరలి వస్తున్నారు. తిరుమలేశుని సన్నిధికి వచ్చిన భక్తులకు దర్శనం ఆలస్యం కావటంతో సమీపంలోని ముక్కంటీశుని దర్శనానికి విచ్చేస్తున్నారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఎలాంటి ఇబ్బంది లేకుండా సిబ్బంది ఆలయ ఎఇఓ ధనపాల్, సతీష్‌మాలిక్, టెంపుల్ ఇన్స్పెక్టర్లు హరియాదవ్, సుదర్శనం, వెంకటముని వారి సహచరులు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

# నవగ్రహాలను మించిన శక్తిమంతుడు గురువు

## ప్రముఖ తాత్వికులు గెంటేల వెంకటరమణ

### హనుమంతుని అనుగ్రహంతో సాధించలేనిది లేదు

### కన్నుల పండువగా శ్రీహనుమజ్జయంతి ఉత్సవం



హనుమజ్జయంతి వేడుకలో ప్రముఖ తాత్వికులు గెంటేల వెంకటరమణ-వసంతలక్ష్మి దంపతులు, ఆనంద శంకర, వెంకట హర్షిత

**జగ్గయ్యపేట, జూన్ 1, ప్రభాతవార్త :** భారతీయతకు నిలువెత్తు నిదర్శనం భక్తి అవుతుందని, నవగ్రహాల ప్రభావాన్ని మంచిన శక్తివంతుడే గురువని, హనుమంతుని ఆరాధన ద్వారా సాధించలేనిది లేదని ప్రముఖ తాత్వికులు, డాక్టర్ ఏపిజె అబ్దుల్ కలాం ఇంటర్నేషనల్ అవార్డు గ్రహీత గెంటేల వెంకటరమణ ప్రవచించారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం బలుసుపాడు గ్రామంలోని శ్రీగురుధామ్ ధర్మక్షేత్రంలో శనివారం శ్రీహనుమజ్జయం తోత్సవం శోభాయమానం అయ్యింది. వెంకటరమణ-వసంతలక్ష్మి గురు దంపతుల పర్యవేక్షణలో శ్రీశివానందగురు ఎడ్యుకేషనల్-కల్చరల్ ట్రస్టు ఆధ్వర్యంలో శ్రీహనుమజ్జయంతోత్సవం కన్నుల పండువగా జరిగింది. శాస్త్రోక్తంగా నిర్వర్తించిన శ్రీసీతారామ పట్టాభిషేక మహోత్సవాన్ని వేలాదిగా పాల్గొన్న భక్తులు తిలకించారు. శ్రీగురుధామ్‌లోని కైలాస గిరిపై ఏర్పాటుచేసిన వేదికపై వేద పండితులు పరివేష్టితులై హనుమత్ సహస్రనామార్చన, మహాపూర్ణాహుతి, మహదాశీర్వాదం, ఋత్విక్ సన్మానం కార్యక్రమాలను నేత్రపపర్వంగా నిర్వహించారు. ఈసందర్భంగా వెంకటరమణ అనుగ్రహభాషణచేస్తూ భగవంతుని దర్శనం కావాలని ప్రతిఒక్క భక్తుడు కోరుకుంటారని, అందుకు దైవం మానవరూపంలో వచ్చి కోరిక తీరుస్తారన్నారు. అయితే భగవంతుడిని గుర్తించే శక్తి సంపాదించుకోవాలని, భగవంతుడు గురువుగా వచ్చి హితబోధ చేస్తారన్నారు.



# గోదావరి డెల్టాకు సాగునీరు విడుదల!

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జూన్ 1, ప్రభాతవార్త :** ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల డెల్టాల భూముల ఖరీఫ్ సాగుకు శనివారం నీరు విడుదల చేశారు. ధవళేశ్వరం బ్యారేజీ వద్ద గోదావరి మాతకు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ మాధవీలత గోదావరి డెల్టాకు సాగునీరు విడుదల చేశారు. ధవళేశ్వరం గోదావరి డెల్టా సిస్టం చీఫ్ ఇంజనీరు ఆర్. సతీష్‌కుమార్, ధవళేశ్వరం ఇరిగేషన్ సర్కిల్ అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఖరీఫ్-2024 వరి సాగుకు తూర్పు, మధ్యమ, పశ్చిమ డెల్టాల మూడు ప్రధాన పంట కాలువలకు సాగునీరు విడుదల చేశారు. తూర్పు డెల్టా కాల్వ ద్వారా సామర్లకోట కెనాల్‌కు అక్కడ నుండి మండపేట ప్రధాన కాల్వకు నీళ్లు విడుదల చేస్తారు. రైతులు సకాలంలో నాట్లు వేసుకుని, ముంపు బారిన పడకుండా పంటలు చేతికి అందేలా చూసుకునేందుకు ఖరీఫ్ సాగుకు సాగునీరు ముందుగానే విడుదల చేశారు. రైతులకు అవసరమైన విత్తనాలు అన్నీ అందుబాటులో ఉంచారు. మండపేట నియోజకవర్గం వ్యాప్తంగా రైతులు వ్యవసాయ పనులకు సంసిద్ధ మౌతున్నారు. వాతావరణం అనుకూలించి నైరుతి రుతుపవనాలు వస్తే నాట్లు వేయనున్నారు. ఆకుమడిలు ఇప్పటికే కొన్ని చోట్ల సిద్ధం చేశారు. రైతులకు అవసరమైన సూచనలు వ్యవసాయశాఖ అధికారులు చేస్తున్నారు.

# సైనిక్ స్కూలు ప్రవేశ పరీక్షలో ఆలిండియా ర్యాంక్ సాధించిన అనుమంచిపల్లి విద్యార్థి కార్తికేయ రోహన్



**జగ్గయ్యపేట, జూన్ 1, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలంలోని అనుమంచి పల్లి గ్రామానికి చెందిన విద్యార్థి, బాలమేధావి ఆర్ కార్తికేయ రోహన్ (11) 6వ తరగతిలో ప్రవేశం కోసం జనవరి 28న నిర్వహించిన అఖిల భారత సైనిక్ స్కూలు ప్రవేశ పరీక్షల్లో 300ల మార్కులకు గాను 265 మార్కులు సాధించి ప్రతిష్టాత్మకమైన విజయనగరం జిల్లాలోని కోరుకొండ సైనిక్ స్కూల్లో సీటు సంపాదించాడు. బాలుడి తలిద ండ్రులు గాయత్రి-అనిల్ బ్యాంక్ ఉద్యోగులు. 12న స్కూలులో విద్యార్థి చేరనున్నట్లు వారు తెలిపారు.

# జయంతిపురం గ్రామంలో తెలంగాణ మద్యం సీసాలు పట్టివేత

**జగ్గయ్యపేట, జూన్ 1, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలంలోని జయంతిపురం గ్రామంలో 1572 తెలంగాణా మద్యం సీసాలు సెబ్ యంత్రాంగం సీజ్‌చేసింది. శనివారం తెల్లవారుఝామున గం.3ల సమయంలో తెలంగాణాలోని మేళ్ళచెరువు గ్రామం నుండి నందిగామ మండ లం పెద్దవరం గ్రామానికి మహీంద్ర రెనాల్ట్ వ్యాన్‌లో తరలి స్తున్న 303 లీటర్ల తెలంగాణా మద్యం సీసాలను జగ్గయ్యపేట సెబ్ ఇన్స్పెక్టర్ ఎస్ మణికంఠరెడ్డి ఆధ్వర్యంలో సిబ్బంది పట్టు కున్నారు. ఈనెల 4వ తేదీన ఎన్నికల ఓట్ల లెక్కింపు నేప థ్యంలో ప్రభుత్వం మద్యం దుకా ణాలకు సెలవు ప్రకటించటంతో లాభాలు గడించాలని పెద్ద ఎత్తున మద్యం సీసాలను తరలిస్తున్నట్లు విచారణలో తేలిందని మణికంఠరెడ్డి తెలిపారు. నిందితులు పెద్దవరం గ్రామానికి చెందిన

సింగంశెట్టి శ్రీకాంత్‌ను అరెస్ట్ చేశామని, చెరువుకొమ్ముపాలెం గ్రామానికి చెందిన దూలం నరేంద్రరెడ్డి ఎలియాస్ గోపిరెడ్డి పరారీలో ఉన్నాడని అన్నారు.



వ్యాన్‌లో తరలిస్తున్న మద్యాన్ని సీజ్‌చేసిన సెబ్ సిబ్బంది

# ఇంద్రకీలాద్రిలో ఘనంగా హనుమత్‌జయంతి

**ఇంద్రకీలాద్రి, జూన్ 1, ప్రభాత'వార్త' :** దుర్గమ్మ ఆలయానికి అనుబంధంగా కొనసాగుతున్న శ్రీమద్విరాట్ కోదండ రామాంజనేయ స్వామివార్ల దేవస్థానంలో శనివారం హనుమత్‌జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రీ స్వామివార్కి 1100 మామిడి పండ్లతో చూత ఫల సహస్ర నామార్చన, మన్యుసూక్తాది హోమాలు నిర్వహించి అనంతరం హనుమత్‌జయంతి వేడుకలకు పూర్ణాహుతి జరిపి స్వస్తి పలికారు. పూజల అనంతరం భక్తులకు తీర్ధప్రసాద వితరణ చేశారు. అలాగే శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలోని క్షేత్రపాలక హనుమ ఆలయంలో హనుమత్‌జయంతిని నిర్వహించారు. పూజల నంతరం పూర్ణాహుతి కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా కొలనుకొండలోని దుర్గమ్మ ఆలయానికి దత్తత దేవాలయమైన రామాలయంలో హనుమజయంతి ఉత్సవాలను భక్తిశ్రద్దలతో నిర్వహించారు. ఇక పూర్ణానందంపేట ఏలూరు లాకూలు వద్ద వేంచేసియున్న శ్రీ కోదండ రామస్వామి ఆంజనేయ స్వామివార్ల దేవస్తానంలో వేడుకగా హనుమజ్జయంతి ఉత్సవాలు నిర్వహించారు. అర్చకస్వాములు గోపీ కృష్ణమాచార్యులు, నారాయణ, బాబు లు శ్రీ స్వామివార్లకు అభిషేకం, తమలపాకు పూజలు నిర్వహించిన అనంతరం వడమాలలు, తమలపాకు దండలు, దివ్య పుష్పాలంకరణ గావించారు. పూజలు నిర్వహిస్తున్న సమయంలో పెద్ద ఎత్తున పాల్గొన్న భక్తజనం హనుమాన్‌చాలీసా పఠిస్తూ శ్రీ స్వామివారి వైభవాన్ని చాటారు. పూజల అనంతరం భక్తులకు తీర్ధప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో ఆలయ పాలకమండలి సభ్యులు వేముల హజరత్తయ్య గుప్తా, తదితర ప్రముఖులు పాల్గొన్నారు.



**- 3న హుండీల లెక్కింపు:** దుర్గమ్మకు భక్తులు హుండీల ద్వారా సమర్పించిన కానుకలను ఈనెల 3న నిర్వహిస్తున్నట్లు శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇఓ కెఎస్ రామారావు తెలిపారు.

**- అలరించిన నృత్యనీరాజనం:** దుర్గమ్మను ఆరాధిస్తూ జరిగే ధర్మపథంలో భాగంగా శనివారం దుర్గమ్మ ఆలయంలో వరంగల్‌కు చెందిన నాట్యాచారిణి సిరిమల్ల చంద్రస్మిత నేతృత్వంలో శిష్యబృందం గణనాయకాయ, కులుకగనడవరే, దేవిస్తుతి, కృష్ణశబ్దం, ఒకపరి ఒకపరి వయ్యారమే, కామాక్షి స్తుతి, అఖిలాండేశ్వరి వంటి కీర్తనలకనుగుణంగా నృత్యాభినయం అందించి ఆహుతుల మన్ననలందుకున్నారు.

# అధికారం అడ్డుపెట్టుకుని పేదల భూములు కొట్టేసేందుకు కుట్ర

## - కీలకపాత్రధారిగా 'పెద్ద' సారే - మీడియా సమావేశంలో టిడిపి నేత వర్ల రామయ్య



**అమరావతి, జూన్ 1, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో దాదాపుగా రూ.2వేల కోట్లు విలువ చేసే పేదల భూములను పెద్దసారుగా చెప్పబడుతున్న సిఎస్, ఆయన కుమారుడు, వారి బినామీలు కొట్టేసేందుకు యత్నిస్తున్నారని, దాన్ని ప్రశ్నించిన జనసేన నేత మూర్తి యాదవ్‌ను బెదిరిస్తున్నారని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య మండిపడ్డారు.. భూ దందా ఆరోపణలు ఎదుర్కొంటున్న జవహర్‌రెడ్డి సిఎస్‌గా కొనసాగితే, 4వ తేదీన ఎన్నికల కౌంటింగ్ సక్రమంగా జరిగే అవకాశం లేదని అన్నారు. భూ దందాలో ఆరోపణలు ఎదుర్కొంటున్న సిఎస్‌పై రాష్ట్రగవర్నర్ వెంటనే విచారణకు ఆదేశించాలని కోరారు. ఎలక్షన్ కమిషన్ సిఎస్ పదవి నుంచి జవహర్‌రెడ్డిని తప్పించాలని, భూ దందాపై వెంటనే సుమోటో కేసు నమోదు చేయాలని వర్ల రామయ్య డిమాండ్ చేశారు. శనివారం ఇక్కడి పార్టీ ప్రధాన కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు.

**విశాఖలో భూదందాపై ప్రశ్నల వర్షం... త్రిలోక్ అనే వ్యక్తి ఎవరు?** ఈ త్రిలోక్ అనే వ్యక్తి ఎవరు? విశాఖ కలెక్టర్ మల్లికార్జున, విజయనగరం జిల్లా కలెక్టర్ నాగలక్ష్మిలకు ఇతను ఎలా తెలుసు? అని వర్ల రామయ్య ప్రశ్నించారు. తెలిస్తే ఎలా తెలుసో చెప్పాలన్నారు. తెలిస్తే ఎవరు పరిచయం చేశారు? పెద్దసారేనా, వారి తనయుడా? పేదల భూములను కొట్టేయటానికి పంపారా? పేదల భూములను అప్పనంగా అతి తక్కువ ధరకే ఎలా కొట్టేశారు అని అన్నారు. అక్రమంగా పేదల భూములను ఎలా రిజిస్ట్రేషనప్ చేయించుకున్న తీరే వీర భూదందాకు ఉదాహరణ అని అన్నారు.

**సిఎస్‌పై గవర్నర్ విచారణ జరపాలి:** అధికారులపై అరోపణలు వస్తే పాలనా యంత్రాంగం , ఎసిబి ఊరుకుంటుందా? అని నిలదీశారు. వెంటనే విచారణకు ఆదేశించి నిర్దోషిత్వాన్ని నిరూపించుకోమని చెబుతారని, ఇపుడు చేతులు అన్ని సిఎస్‌వైపు చూపిస్తున్నాయని అన్నారు. వెంటనే గవర్నర్ సిఎస్‌పై విచారణకు ఆదేశించాలని కోరారు. సిఎస్ పదవి నుంచి జవహర్‌రెడ్డిని పక్కనపెట్టాలన్నారు. భూదందాపై ఎసిబి చీఫ్ వెంటనే సుమోటో కేసు నమోదు చేయాలన్నారు. ఏసిబిలో నిజాయితీగల అధికారికి ఆ కేసును అప్పగించాలన్నారు. అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న సిఎస్ అధికారంలో ఉంటే ఎన్నికల కౌంటింగ్ సక్రమంగా జరిగే అవకాశం లేదని, కౌంటింగ్‌కు సంబంధించిన ఏ ఒక్క ప్రకటన సిఎస్ చేయటానికి వీలులేకుండా చూడాలన్నారు. వెంటనే కేంద్ర ఎన్నికల సంఘం చర్యలు తీసుకుని, సిఎస్‌ను పదవి నుంచి తొలగించాలన్నారు. ఎన్నికల కౌంటింగ్ సజావుగా జరిగేలా చూడాలన్నారు. విశాఖ భూదందాపై సిబిఐతో విచారణ చేపట్టాలి: 8 పట్టాలు ఇచ్చిన ఎస్సీ, ఎస్టీ, బిసీల భూముల దగ్గరకు వెళ్లి సిఎస్ చూసి వస్తారని, తర్వాత త్రిలోక్ ముఠా గద్దలాగా అక్కడ వాలి పేదలను భ్రమ పెట్టి భూములను కొట్టేస్తున్నారని అన్నారు. రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధిని కోరాల్సిన అధికారి ఇలా చేయటం సరైనదేనా? అని అన్నారు.

# అసెంబ్లీ, పార్లమెంటు స్థానాల్లో విజయం మాదే: సజ్జల రామకృష్ణారెడ్డి



**విజయవాడ,జూన్1,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో అసెంబ్లీ, ఎంపీ ఫలితాలు ఒకే విధంగా ఉంటాయని ప్రభుత్వ సలహదారులు సజ్జల రామకృష్ణారెడ్డి వ్యాఖ్యానించారు. ఏపీలో తిరిగి సీఎం జగన్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తారన్న తమ నమ్మకాన్ని ఎగ్జిట్ పోల్స్ స్పష్టం చేసారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎగ్జిట్ పోల్స్ అన్ని తమ పార్టీ విజయాన్ని ఖాయం చేసాయన్నారు. కొన్ని చిన్నచితక సంస్దలు కూటమికి అనుకూల రీతిలో ఇచ్చాయన్నారు. అత్యధిక సంస్దలు తమకు అనుకూలరీతిలో ఇచ్చాయన్నారు. మహిళల్లో 90శాతం వరకు తమ పార్టీకి ఓటు వేసారన్నారు. సంక్షేమ పథకాల లబ్దిదారులు 80శాతం వరకు వేసారన్నారు. ఇది గ్రాస్‌రూట్ స్దాయి నుంచి తాము చేసిన అంతర్గత సర్వేలో స్పష్టమైందన్నారు. సీఎం జగన్ అన్ని అంశాలను క్రోడీకరించిన తరువాతనే తాము ఎన్ని స్దానాలు గెలుస్తామో పోలింగ్ అనంతరం వెల్లడించారన్నారు. తమ పార్టీ ప్రచారం పాజిటీవ్‌గా జరిగిందన్నారు. సీఎం జగన్ నేను మీకు మంచి చేసాననుకుంటే ఓటు వేయాలని ప్రజలను అభ్యర్దించారన్నారు. ఆయన మంచి చేసారు కాబట్టే ప్రజలు అండగా నిలిచారన్నారు. సీఎం జగన్ ఎన్నికల ప్రచారాన్ని హుందాగా నిర్వహించారన్నారు. రాజకీయ ప్రత్యర్దులపై చేసిన విమర్శల్లోను ఆయన పరిధి దాటలేదన్నారు. అందుకు భిన్నంగా పవన్ కల్యాణ్, చంద్రబాబు వ్యవహరించారన్నారు. ప్రజాబలం, మన స్దయిర్యం సీఎం జగన్‌కు అండగా నిలిచాయన్నారు. ఆయన భారతంలో అర్జునుడి మాదిరిగా విజయం సాధిస్తారన్నారు. కొన్ని జాతీయ సంస్దల్లో అసెంబ్లీ ఎన్నికల్లో తమకు ఘనవిజయాన్ని చూపిస్తూ ఎంపీ స్దానాలకు క్రాస్ ఓటింగ్ జరుగుతుందని అంచనా వేసాయన్నారు. ఎంపీ స్దానాలు తాము గెలుస్తామన్నారు. కూటమికి అనుకూల రీతిలో అంచనాలు చెప్పిన సర్వే సంస్దలు కేవలం కొన్ని మీడియాలపై ఆధారపడ్డాయన్నారు.

# తెలంగాణలో రాయితీ లేని సన్నాలు.. నిలిచిన రూ.1,000 సబ్సిడీ

**హైదరాబాద్, జూన్ 1, ప్రభాతవార్త:** తెలంగాణలో సన్నరకం వరి ధాన్యం కొనుగోళ్లలో రూ.500ల చొప్పున బోనస్ ఇస్తామని రాష్ట్ర సర్కార్ ప్రకటిం చడంతో రైతాంగం రకం సాగుపై దృష్టి సారిం చింది. అయితే సన్న రకాల వరి సాగు భారంగా పరిణమించడంతో పాటు, ఇదే సమయంలో దొడ్డ రకాలకు పెట్టుబడి తక్కువ కావడాన్ని దృష్టిలో ఉంచుకుని రైతులు ఆచితూచి వ్యవహరి స్తున్నారు. మరోపక్క రాష్ట్రంలో సన్న రకం వరి వంగడాల సాగుకు వ్యవసాయ శాఖ ఎటువంటి ప్రోత్సా హాన్ని ఇవ్వడం లేదు. సన్న రకాలకు విత్తన రాయితీని వర్తింప చేయక పోవడం, అధిక ధరలకు ప్రైవేటు సంస్థలు అమ్మడం, చీడ పీడలు, తెగుళ్ల అధికంగా వ్యాపించడం వంటి వాటితో రైతులు సన్నాల పట్ల అంతగా ఆసక్తి కనపరచడం లేదు.

దీనికి తగినట్లుగా గత రెండేళ్ల క్రితం సన్నరకం వరి ధాన్యాం కొనుగోలు చేయడంలో పౌరసరఫరాలు, మార్కెటింగ్ అధికారులు ముప్పు తిప్పలు పెట్టి మూడు చెరువుల నీళ్ల తాగించడంతో విసుగెత్తిన రైతులు సన్నాలు సాగు చేసేందుకు ముందుకు రావడం లేదు. దీంతో రైతులు దొడ్డ రకం వరినే సాగు అధికంగా సాగు చేస్తున్నారు.

# ప్రజాస్వామిక తెలంగాణ నిర్మాణానికి కాంగ్రెస్ కట్టుబాటు

## పార్టీ రాష్ట్ర ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ



**హైదరాబాద్, జూన్ 1, ప్రభాతవార్త:** ప్రజాస్వామిక తెలంగాణ నిర్మాణం కోసం కాంగ్రెస్ కట్టుబడి ఉందని గత పదేళ్లుగా కొనసాగిన గడీల పాలనను బద్దలు కొట్టి ప్రజలు స్వేచ్ఛను, స్వాతంత్రాలను పొందారని తెలంగాణ కాంగ్రెస్ ఇన్‌చార్జి ఏఐసిసి కార్యదర్శి దీపాదాస్ మున్షీ అన్నారు. శనివారం తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవ శకటాన్ని లాంఛనంగా టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేశ్ కుమార్‌గౌడ్‌లో కలిసి దీపాదాస్ మున్షీ ప్రారంభించారు. తెలంగాణలో గత పదేళ్ల అభివృద్ధి లేకుండా కుంటుపడిందని ఆవేదన చెందారు. తెలంగాణలో ప్రజాపాలనతో అభివృద్ధి సంక్షేమం సమపాళ్లలో ప్రజల వద్దకు తీసుకొస్తామని తెలిపారు. గత పదేళ్లుగా రాష్ట్ర వనరులు కొంతమందికి మాత్రమే దక్కాయని ఇక ప్రజలందరికి సమన్యాయం చేయడానికి సమగ్ర కులగణన చేసి వారి ఆర్థిక సామాజిక అభివృద్ధికి బాటలు వేయాలని సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ ఇప్పటికే ఆదేశాలు ఇచ్చారని తెలిపారు. తెలంగాణ ప్రజల పట్ల సోనియాగాంధీకి ఉన్న మమకారం వల్లే తెలంగాణ రాష్ట్రం కొత్తగా ఏర్పాటైందని తెలిపారు. తెలం గాణ ప్రజల స్వప్నం సాకారమైంది ఆమె సంకల్పం వల్లే అని అన్నారు.

**గాంధీభవన్‌లో ఉదయం జాతీయజెండా ఆవిష్కరణ**

గాంధీభవన్‌లో ఉదయం 8:30 జాతీయజెండాను ఆదివారం ఎగురవేస్తామని టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ ఎమ్మెల్సీ మహేశ్‌కుమార్‌గౌడ్ తెలిపారు. సీనియర్ నాయకులు ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు, పెద్దఎత్తున హాజరుకావాలని అన్నారు. గాంధీభవన్‌లో తెలంగాణ సాంస్కృతిక కార్యక్రమాలను కూడా నిర్వహిస్తారు.

# ఫోన్ ట్యాపింగ్ రాష్ట్రానికే మచ్చ

## అవినీతికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కళ్లెం వేయాలి

### సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి

**హుస్నాబాద్, జూన్ 1, ప్రభాతవార్త:** ఫోన్ ట్యాపింగ్ తెలంగాణ రాష్ట్రానికి మచ్చ లాంటిదని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి అన్నారు. శనివారం హుస్నాబాద్‌లోని అణభేరి సింగిరెడ్డిల అమరుల భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో చాడ మాట్లా డుతూ రాష్ట్రంలో గత పదేళ్ళ పాలనలో ఎన్నో అక్రమాలు జరిగాయని జరిగిన అన్యా యాలకు ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కళ్లెం వేయడంతోపాటు రాష్ట్ర ప్రజల ఉద్యమ ఆకాంక్ష లను నెరవేర్చాలన్నారు. ఫోన్ ట్యాపింగ్‌తో గత బిఆర్ఎస్ ప్రభుత్వం కోట్ల రూపాయలు సంపాదించిందని ఆరోపించారు.



మాట్లాడుతున్న చాడ వెంకటరెడ్డి

తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ మాజీ ముఖ్య మంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి తరహాలో ప్రజా దర్బార్ నిర్వహించి, ఉద్యమ నినాదాలను అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర సమితి సభ్యులు గడిపె మల్లేష్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# నేటితో ముగియనున్న టెట్-2024 పరీక్షలు

## మొదటిసారి ఆన్‌లైన్‌లో నిర్వహించిన విద్యాశాఖ

**హైదరాబాద్, జూన్ 1, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష(టెట్)- 2024 పరీక్షలు నేటి(ఆదివారం)తో ముగియనున్నారు. ఈ నెల 20 నుంచి టెట్- 2024 పరీక్షలు ప్రారంభమైన విషయం తెలిసిందే. 20 నుంచి 24 వరకు పేపర్-2 పరీక్షలు జరగగా.. రాష్ట్రంలో మే 27న నల్గొండ- వరంగల్- ఖమ్మం గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఉప ఎన్నిక నేపథ్యంలో 25, 26, 27 తేదిల్లో టెట్ పరీక్షలకు విశ్రాంతినిచ్చారు. 28 నుంచి తిరిగి టెట్ పరీక్షలు ప్రారంభమయ్యాయి.. మే 29తో పేపర్-2 పరీక్షలు ముగిశాయి. మే 30 (గురువారం) నుంచి పేపర్-1 పరీక్షలు ప్రారంభమయ్యాయి. నేటి(ఆదివారం)తో పేపర్-1 పరీక్షలు ముగియనున్నాయి. రాష్ట్రంలో 10 రోజులపాటు టెట్-2024 పరీక్ష లను నిర్వహించారు. మొదటిసారి టెట్ పరీక్షలను ఆన్‌లైన్‌లో నిర్వహించారు. రాష్ట్రంలోని 11 జిల్లా కేంద్రాల్లో టెట్‌పరీక్షలను ఆన్‌లైన్ విధానంలో నిర్వహిం చారు. టెట్-2024కి 2,86,386 మంది దరఖాస్తు చేసుకున్నారు.

# సోనియా చలవతోనే తెలంగాణ ఆవిర్భావం

## హాజరుకాకపోయినా ఆమె ఆశీస్సులు ఉంటాయి

### మాజీ ఎంపి, మాజీ పిసిసి అధ్యక్షుడు వి.హనుమంతరావు

**హైదరాబాద్, జూన్ 1, ప్రభాతవార్త:** సోనియా గాంధీ చలువతోనే తెలంగాణ స్వప్నం సాకరమైందని పార్లమెంట్‌లో ఆంధ్ర ఎంపిపిలు అడ్డుపడినా గట్టిగా తెలంగాణ ఎంపిలు కొట్లాడినారని మాజీ ఎంపి పిసిసి అధ్యక్షుడు వి.హనుమంతరావు అన్నారు.

శనివారం గాంధీభవన్‌లో మీడియా సమావేశం మాట్లా డుతూ 1969లో తెలంగాణ ఉద్యమం ఖమ్మంలో పవార్ ప్లాంట్‌లో ప్రారంభ మైందని ఆయన తెలిపారు. లేక్‌వ్యూ గెస్ట్‌హౌజ్‌లో సోనియాగాంధీకి 42 మంది ఎమ్మెల్యేల సంతకాలతో వినతి పత్రం అందజేసి ఆంధ్రపెద్దతనంలో ఉండలేం అని చెప్పారు. ఆరు గ్యారెంటీలను సోనియాగాంధీ ప్రకటించినతప్పక అమలు చేస్తుందని ఆయన తెలిపారు. సోనియాగాంధీ అనారోగ్య కారణాలతో హారుకాకపోయినా ఆమె ఆశీస్సులు తెలంగాణపై ఉంటాయని అన్నారు. తెలం గాణ సంస్కృతిక సంప్రదాయాలు కళారూపాలు వంటకాలు ఉత్సవాలలో పెట్టాలని ఆయన సూచించారు.

# రేపు పాలిసెట్-2024 ఫలితాలు

## విడుదల చేయనున్న విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం

**హైదరాబాద్, జూన్ 1, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాలిటెక్నిక్ కాలేజీల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన పాలిటెక్నిక్ కామన్ ఎంట్రెన్స్ టెస్ట్(పాలీసెట్)-2024 పరీక్ష ఫలితాలను రేపు(సోమవారం) విడుదల చేయనున్నారు. సోమవారం మధ్యాహ్నం 12 గంటలకు మాసబ్ ట్యాంక్‌లోని ఎస్‌వీ భవన్‌లో విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం విడుదల చేయను న్నారు. పాలీసెట్-2024 మే 24న ప్రశాంతంగా జరిగింది. పరీక్షకి 89.23 శాతం మంది విద్యార్థులు హాజరయ్యారు. పరీక్షకి 92,808 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో బాలురు 51,618 మంది ఉన్నారు.

**20 నుంచి కౌన్సెలింగ్**

తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాలిటెక్నిక్ కాలేజీల్లో ప్రవేశాల కోసం నిర్వహించే పాలిటెక్నిక్ కామన్ ఎంట్రెన్స్ టెస్ట్(పాలీసెట్)-2024 కౌన్సెలింగ్‌ను జూన్ 20 నుంచి ప్రారంభించనున్నారు. జూన్ 22 నుంచి సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను ప్రారంభించనుండగా.. అదే రోజు నుంచి వెబ్ ఆప్షన్లకు అవకాశం కల్పించారు. జూన్ 20 నుంచి విద్యార్థులు తమ వివరాలను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. సీటు పొందిన విద్యార్థులు జూన్ 30 నుంచి జులై 4 వరకు ట్యూషన్ ఫీజు చెల్లించి.. ఆన్‌లైన్‌లో సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాలి.

# మూసివేసిన పాఠశాలల్ని తెరిచి టీచర్లను నియమించాలి

## సిఎంకు టిఆర్‌టిఎఫ్ విజ్ఞప్తి

**హైదరాబాద్, జూన్ 1, ప్రభాతవార్త:** రాష్ట్రంలో మూసిన ప్రతిపాఠశాల తెరవాలని, ప్రతి గ్రామపంచాయతీ, తండాలో ఖచ్చితంగా ప్రభుత్వ పాఠశాలలు ఉండాలన్న ప్రభుత్వ ఉద్దేశం నెరవేరాలంటే .. బడిబాట ప్రారంభించేకంటే ముందే ఆయా పాఠశాలల్లో ఒక ఉపాధ్యాయున్ని లేదంటే.. విద్యా వాలంటీర్‌ను అయినా నియమించాలని తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్(టీఆర్‌టీఎఫ్) ముఖ్య మంత్రికి విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు ప్రభుత్వానికి వినతిపత్రం సమర్పించినట్టు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కావలి అశోక్ కుమార్ తెలిపారు. ప్రతి పాఠశాలలోనూ.. పాఠశాల ప్రారంభానికి ముందే స్కావెంజర్‌ను నియమించాలని కోరారు. పాఠశాల నిర్వహణ గ్రాంట్ 50 శాతం నిధులను జూన్ మాసంలోనే పాఠశాలలకి కేటాయించాలని కోరారు. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.

# హైదరాబాద్‌ను దేశానికి రెండో రాజధానిగా చేయాలి

## ప్రొ. గాలి వినోద్‌కుమార్

**హైదరాబాద్ (సైఫాబాద్), జూన్ 1, ప్రభాతవార్త:** హైదరాబాద్ నగరాన్ని తెలంగాణ రాష్ట్రానికి రాజధానిగా కొనసాగిస్తూనే దేశానికి రెండో రాజధానిగా చేయాలని సౌత్ ఇండియా జాయింట్ యాక్షన్ కమిటి కో-ఆర్డినేషన్ కమిటీ కన్వీనర్ ప్రొఫెసర్ గాలి వినోద్‌కుమార్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇందుకోసం పెద్దఎత్తున ఉద్యమం చేపడతామని చెప్పారు. శనివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశానికి హైదరాబాద్ నగరాన్ని రెండో రాజధానిగా చేస్తే లక్షలాది ఉద్యోగాలు ప్రత్యక్షంగా, పరోక్షంగా వస్తాయని, ప్రపంచంలో గొప్ప నగరంగా అభివృద్ధి చెందుతుందన్నారు. విభజన హామీలను పదేళ్లలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం విస్మరించిందన్నారు.

# గ్రూప్-1 పరీక్షలు నెల రోజులు వాయిదా వేయాలి

## లేదంటే నిరుద్యోగుల్లో తిరుగుబాటు: ఎంపి ఆర్.కృష్ణయ్య



నిరుద్యోగుల సమావేశంలో మాట్లాడుతున్న ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్ (సైఫాబాద్), జూన్ 1, ప్రభాతవార్త:** ప్రభుత్వం గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షలను నాలుగు వారాలపాటు వాయిదా వేయాలని నిరుద్యోగ అభ్యర్థులు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్దఎత్తున రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని వారు హెచ్చరించారు. శనివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో తెలంగాణ రాష్ట్ర నిరుద్యోగ జెఎసి ఛైర్మన్ నీల వెంకటేష్, జి.అనంతయ్య, నిరుద్యోగ అభ్యర్థుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పాల్గొన్న రాజ్యసభ సభ్యుడు, జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య మాట్లా డుతూ 13 యేళ్ల తరువాత గ్రూప్-1 ఉద్యోగాల భర్తీ కోసం నోటిఫికేషన్ విడుదల చేసిందని, నిరుద్యోగ అభ్యర్థులు పరీక్షలకు సిద్ధం కావడానికి సమయం సరిపోదన్నారు. 9న హెచ్ఎ ఎల్, ఐబి పరీక్షలు కూడా ఉన్నందున పరీక్షలు నెల రోజులు వాయిదా వేయాలని కోరుతున్నారని, లేదని ప్రభుత్వం బలవంతంగా పరీక్షలు నిర్వహించాలని ప్రయ త్నిస్తే నిరుద్యోగులలో తీవ్రమైన వ్యతిరేకత వస్తుందని ఆయన హెచ్చరించారు. సౌత్ ఇండియా జాయింట్ యాక్షన్ కమిటీ కో-ఆర్డినేషన్ కమిటీ కన్వీనర్ ప్రొఫెసర్ గాలి వినోద్‌కుమార్ మాట్లాడుతూ తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం పరీక్షలను వాయిదా వేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆమరణ నిరాహారదీక్ష చేపడతానని హెచ్చరించారు. కార్యక్రమంలో తెలంగాణ బిసి ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు జి.అనంతయ్య, నాయకుడు శివకుమార్, నిరుద్యోగులు పాల్గొన్నారు.

# రాచరిక ఆనవాళ్లున్న జిల్లాల పేర్లను మార్చండి

## కొన్ని పట్టణాలవి కూడా మార్చాలి

### బిజెపి శాసనసభపక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి



శనివారం బిజెపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతున్న పార్టీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి

**హైదరాబాద్, జూన్ 1, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వ లోగోలో రాచరికపు ఆనవాళ్లు ఉన్నాయని, లోగోను మారిస్తే కొన్ని పట్టణాల పేర్లు కూడా మార్చాలని బిజెపి శాసనసభపక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి డిమాండ్ చేశారు. పట్టణాలు, జిల్లాల్లో పేర్లలో కూడా రాచరికపు ఆనవాళ్లు ఉన్నాయని వాటిని మార్చాలన్నారు. శనివారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఆదిలాబాద్- ఎదులాపురంగా, నిజామబాద్- ఇందూర్‌గా, జహీరాబాద్-పెద్దెక్కిలిగా, కరీంనగర్-ఎలగందలగా, సికిందరా బాద్- లష్కర్/ఉల్వులుగా, మహబూబ్‌నగర్- పాలమూరుగా, మహబూబా బాద్-మానుకోటగా పేర్లు ఇంకా స్థానికులు వాడుతున్నారన్నారు. వాటిని కాంగ్రెస్ సర్కార్ అధికారికంగా పునరుద్ధరణ చేయాలన్నారు. తెలంగాణ సాంస్కృతిక పునరు జ్జీవనానికి బాటలు వేయాలన్నారు. ఇక రాచరికపు గుర్తులను రాష్ట్ర చిహ్నంలోనే కాకుండా అసలు రాచరికపు ఆనవాళ్లను ప్రత్యేకించి తెలంగాణ హిందువుల రక్త మాంసాలతో, ఆడబిడ్డల మానాభిమానాలతో ఆటలాడుకుని క్రూరంగా హింసించి, నిరంకుశ పాలన సాగించిన ముస్లిం పాలకుల గుర్తులన, ఆనవాళ్లను తెలంగాణ నుంచి లేకుండా చేయాలనేది బిజెపి డిమాండ్ అన్నారు. మరి ముస్లిం ఓట్ల కోసం పాకులాడే రేవంత్‌రెడికి ముస్లిం పాలకుల గుర్తు అయినా చార్మినార్‌ను తొలగించే దమ్ము, ధైర్యం ఉందా అంటూ ప్రశ్నించారు.

నిజంగా రాచరికపు గుర్తులను తొలగించాలనే చిత్తశుద్ధి ముఖ్యమంత్రికి ఉంటే తెలంగాణ నుంచి దుగ్రక్రమణ దారులైన ముస్లిం పాలకుల ఆనవాళ్ల లేకుండా చేయాలని, ప్రజల ఆదరణ పొందిన కాకతీయుల వంటి హిందూ పాలకుల గుర్తులను తొలగించడం సరికాదన్నారు. ఇక ప్రభుత్వం రూపొందించిన కొత్త లోగోలో అమరవీరుల స్థూపం పెట్టడాన్ని స్వాగతిస్తున్నామని చెప్పిన మహేశ్వర్‌రెడ్డి, ముందు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో, హైదరాబాద్ యూత్ డిక్లరేషన్‌లతో అమరుల కుటుంబాలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. తెలంగాణ తొలి, మలి దశ ఉద్యమాలలో ప్రాణాలర్పించిన యువతీ, యువకులను ఉద్యమ అమరవీరుగా గుర్తించి వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగంతో పాటు వారి తల్లికిగానీ, తండ్రికిగానీ, భార్యకుగానీ ప్రతినెల రూ. 25వేలు గౌరవ పెన్షన్, ఇళ్ల స్థలాలు అందజేస్తామన్న హామీలను అమలు చేయాలన్నారు.

ఇక తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సోనియాగాంధీని ఆహ్వానిం చిన రాష్ట్ర ప్రభుత్వానికి తెలంగాణ ఏర్పాటుకు కీలకంగా వ్యవహరించిన బిజెపి నేతలను విస్మరించడం సరికాదన్నారు. ఉద్యమ సమ యంలో తెలంగాణకు సోనియాగాంధీని బలి దేవతగా మారారని ఆరోపించిన ఆనాటి టిడిపి నేత, నేటి ముఖ్యమంత్రి ఇప్పుడు బలిదేవతకు భక్తుడిగా మారాడని ఎద్దేవా చేశారు. బిజెపి పాత్రను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విస్మరించిన, తెలంగాణ ప్రజలకు తెలుసు బిజెపి నేతలు ఎంత మంది సహకరించారో అన్నారు. దివంగత నేత సుష్మాస్వరాజ్‌ను తెలంగాణ చిన్నమ్మగా తెలంగాణ ప్రజలు కొనియాడారు అన్నారు.

# రాష్ట్ర ప్రజలందరూ ఆనందంగా ఉండాలి

## రాజ్యసభ సభ్యురాలు రేణుకాచౌదరి

**ములుగు, జూన్ 1, ప్రభాతవార్త:** వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలు బాగా పండడంతో పాటు రాష్ట్ర ప్రజలందరూ ఆనందంగా ఉండాలని శ్రీ అభయాంజనేయస్వామిని కోరినట్లు రాజ్యసభ సభ్యురాలు రేణుకాచౌదరి తెలిపారు. ములుగు మండలం మామిడ్యాల గ్రామ శివారులోని తన వ్యవసాయ క్షేత్రంలో నిర్మించిన శ్రీ అభయాంజనేయస్వామి ఆలయ 15వ వార్షికోత్సవ వేడుకలు, హనుమాన్ జయంతిని పురస్కరించుకొని శనివారం ఆలయ ప్రధాన అర్చకులు తీగుల్ల బాలకృష్ణశర్మ ఆధ్వర్యంలో వేదపండితులచే రేణుకాచౌదరి ఆమె భర్త శ్రీధర్‌చౌదరి, కూతురు, అల్లుడు కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇందులో భాగంగా ఆంజనేయ స్వామికి పంచామృ తాలతో అభిషేకం, చందనం సమ ర్పించి హోమం, పూర్ణాహుతి చేశారు. అనంతరం ఆమె విలేకరులతో మాటా డుతూ తన వ్యవసాయ క్షేత్రంలో హనుమాన్ దేవాలయం నిర్మించే అవకాశం తమకు కలగడం, ప్రతి ఏటా హనుమాన్ జయంతి రోజున ప్రత్యేక పూజలు నిర్వహిం చడం అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు. వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండి ప్రజలు సుభిక్షంగా ఉండాలని పూజలు నిర్వహించి స్వామివారి ఆశీర్వాదం కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొనగా వారికి తీర్థ ప్రసాదాలతో పాటు అన్న ప్రసాదం అందజేశారు. కార్యక్రమానికి విచ్చేసిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.



ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న రాజ్యసభ సభ్యురాలు రేణుకాచౌదరి

# రేపు లాసెట్, పిజి లాసెట్-2024 పరీక్షలు

## 50,684 మంది దరఖాస్తు

### ఎపి, తెలంగాణలో పరీక్షా కేంద్రాలు

**హైదరాబాద్, జూన్ 1, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని న్యాయ శాస్త్ర కోర్సుల్లోని 3 సంవత్సరాలు, 5 సంవత్సరాల లా కోర్సులో చేరడానికి నిర్వహించే లాసెట్- 2024తో పాటు పీజీ లా కోర్సుల్లో చేరడానికి నిర్వహించే పీజీలాసెట్-2024కి సంబంధించిన పరీక్షలు రేపు(సోమవారం) నిర్వహించనున్నట్టు లాసెట్-2024 కన్వీనర్ ప్రొఫెసర్ బి విజయలక్ష్మి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందుకు సంబంధించిన హాల్ టికెట్లను ఇప్పటికే విద్యార్థులకు అందుబాటులో ఉంచారు. మొత్తం 50,684 దరఖాస్తులు వచ్చాయి. తెలంగాణతోపాటు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోనూ పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. లాసెట్ నోటిఫికేషన్‌ను ఫిబ్రవరి 28న జారీ చేయగా.. మార్చి 1 నుంచి దరఖాస్తులను ఆన్‌లైన్‌లో స్వీకరిస్తున్నారు. అపరాధ రుసుం రూ. 2000తో ఈ మే నెల 23 వరకు స్వీకరించారు. లాసెట్-2024 పరీక్షకి ఎక్కువ మంది దరఖాస్తు చేసుకోవడంతో.. ఈసారి రెండు సెషన్‌లలో నిర్వహించనున్నారు. విద్యార్థుల నుంచి ఎక్కువ దరఖాస్తులు వచ్చిన నేపథ్యంలో రేపు(జూన్3న) రెండు సెషన్‌లలో పరీక్షను నిర్వహించాలని నిర్ణయించారు. 3 సంవత్సరాల లాసెట్ పరీక్షను సోమవారం ఉదయం 9 గంటల నుంచి 10.30 గంటల వరకు మరో సెషన్‌ను మధ్యాహ్నం 12,30 గంటల 2 గంటల వరకు నిర్వహించనున్నారు. ఇందుకోసం 36,079 మంది దరఖాస్తు చేసుకున్నారు. మొత్తం 68 కేంద్రాల్లో పరీక్షలను నిర్వహిస్తున్నారు. తెలంగాణలో 64 కేంద్రాలు ఏర్పాటు చేయగా.. ఏపీలో 4 కేంద్రాల్లో పరీక్షను నిర్వహించ నున్నారు. పీజీలాసెట్‌తోపాటు.. 5 సంవత్స రాల లాకోర్సులో ప్రవేశాల కోసం పరీక్షను మధ్యాహ్నం 4 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పరీక్షను నిర్వహించ నున్నారు. 5 సంవత్సరాల లా కోర్సుకి 10,197 మంది దరఖాస్తు చేసుకోగా.. పీజీ లా కోర్సులో ప్రవేశాల కోసం 4408 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఈ పరీక్షలను 50 కేంద్రాల్లో నిర్వహించనున్నారు. తెలంగాణలో 46 కేంద్రాలుండగా.. ఏపీలో 4 కేంద్రాలున్నాయి.

# కార్పొరేట్ కాలేజీలకు ఇంటర్‌బోర్డు రెడ్‌కార్పెట్

## గుర్తింపులేని కాలేజీలపై చర్యలేవి? : ఎఐవైఎఫ్

**హైదరాబాద్, జూన్ 1, ప్రభాతవార్త:** రాష్ట్రంలో గుర్తింపులేని ప్రైవేటు, కార్పొరేట్ కాలేజీలపై చర్యలు తీసుకోవాలని అఖిల భారత యువజన సమాఖ్య(ఏఐవైఎఫ్) డిమాండ్ చేసింది. గుర్తింపులేకుండా కొనసాగిస్తున్న కాలేజీలపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదంటూ కొండాపూర్‌లోని ఒక గుర్తింపులేని కాలేజీ ముందు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వలి ఉల్లాఖాద్రీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర నిరసన కార్యక్రమం చేశారు. అనంతరం డీఐఈవోకి వినతిపత్రం ఇచ్చినట్టు తెలిపారు. గుర్తింపులేని కార్పొరేట్ కాలేజీలపై ఇంటర్ బోర్డు చర్యలు తీసుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గుర్తింపులేని కాలేజీలను సీజ్ చేయకుండా కేవలం నోటీసులు జారీ చేసి ఇంటర్ బోర్డు అధికారులు చేతులు దులుపు కుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.

# తెలంగాణ పునర్నిర్మాణానికి మనమంతా కృషి చేయాలి

## ప్రొఫెసర్లు హరగోపాల్, కోదండరాం

### రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాలలో ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలు



ప్రొఫెసర్ హరగోపాల్‌ను సన్మానిస్తున్న దృశ్యం

**హైదరాబాద్ (అత్తాపూర్) జూన్ 1, ప్రభాతవార్త :** తెలంగాణ పునర్నిర్మాణానికి మనమందరం కృషి చేయాలని హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యా లయం విశ్రాంత అధ్యాపకుడు ప్రొఫెసర్ హరగోపాల్, ప్రొఫెసర్ జయ శంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులకు పిలుపుని చ్చారు. పిజెటిఎస్ఎయు తెలంగాణ వ్యవసాయ శాస్త్రవేత్తల సం ఘం(టిఎస్ఎ) బోధనేతర సిబ్బంది సంఘం ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ వ్యవ సాయ కళాశాల ఆడిటోరియంలో శనివారం నిర్వహించిన తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్స వాల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. గత దశాబ్దం విషాదంగా మిగిలిపోయిందన్నారు. ప్రభుత్వాలు నిరంతరం ప్రజలతో చర్చలు సాగిస్తుండాలని ఆయన అభిప్రాయపడ్డారు. రైతుల్లో అధికశాతం సన్న, చిన్నకారు రైతులేనని వారి అభ్యున్నతిలో వ్యవసాయ విశ్వవిద్యాల యానిది కీలకపాత్రని ఆయన పేర్కొన్నారు. అనంతరం తెలంగాణ జన సమితి అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం మాట్లాడుతూ.. వ్యవసాయ పరంగా తెలంగాణ అభివృద్ధి జరగడానికి అవకాశాలు ఎన్నో ఉన్నా గత ప్రభుత్వాలు ఆ దిశగా కృషి చేయలేదని అన్నారు.

పిజెటిఎస్ ఎయు రిజిస్ట్రార్ డాక్టర్, రఘురామిరెడ్డి మాట్లా డుతూ.. తెలంగాణ పునర్నిర్మాణానికి మన అందరం మన బాధ్యతలను నిర్వర్తించి తెలంగాణ రాష్ట్రాన్ని పురోగతి దిశగా నడిపించనప్పుడే అమరవీరుల త్యాగాలకి అసలైన ఫలితం ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథులను ఉద్యమ కాలంలో చురుకుగా పనిచేసిన పూర్వ అధ్యాపకులను, పాత్రికేయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ అధికారులు, బోధనేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# ఐదు జిల్లాల నిరుద్యోగులే వారి టార్గెట్

## ఉద్యోగాల పేరిట నమ్మించి రూ. 6 కోట్లతో పరారైన దంపతులు

**హైదరాబాద్ (పేట్‌బషీరాబాద్), జూన్ 1, ప్రభాతవార్త:** ఐదు జిల్లాల నిరుద్యోగులనే టార్గెట్‌గా చేసుకుని ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ అకాడమీలో ఉద్యోగాలు ఇప్పిస్తానని వారిని నమ్మించి దంపతులు పరారైన సంఘటన పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నిజామాబాద్ జిల్లా పిట్లం మండలానికి చెందిన షెకావత్ సంతోష్, సుగుణ భార్యభర్తలు. బతుకుదెరువు కోసం వలసవచ్చి కొంపల్లి మున్సిపల్ జయభేరిపార్క్ బాలాజీ అపార్ట్‌మెంట్ లో మూడేళ్లుగా నివాసం ఉంటున్నారు. పేట్ బషీరాబాద్‌లో రాధ చికెన్ సెంటర్‌ను ప్రారంభించి బల్కంపేటకు చెందిన ప్రవీణ్ ద్వారా అపార్ట్‌మెంట్‌లో ఫ్లాట్ తీసుకున్నాడు. ఇండియన్ ఎయిర ఫోర్స్ అకాడమీలో అకౌంటెంట్‌గా పనిచేస్తున్నానని పరిచయం పెంచుకున్నాడు. ఎయిర్‌ఫోర్స్ అకాడమీలో ఉద్యోగాలు ఇప్పిస్తానని నమ్మించాడు. ప్రవీణ్ బంధువు నవీన్‌గౌడ్‌ను నమ్మించి నిరుద్యోగులకు ఫేక్ హాల్‌టికెట్స్‌తో ఎయిర్ ఫోర్స్ అకాడమీ సమీపంలో కారులో పరీక్షలు నిర్వహించి ఉత్తీర్ణ పొందినట్లుగా సర్టిఫికెట్స్‌ని ఇచ్చాడు. ఇలా ఒక్కొక్కరి నుంచి ఆరు లక్షల నుండి పది లక్షల చొప్పున మొత్తం 54 మంది వద్ద తీసుకున్నాడు. ఇదంతా నిజామాబాద్ జిల్లా, కామారెడ్డి, మహబూబ్‌నగర్, మేడ్చల్, సిద్దిపేట జిల్లాల పరిధిలోని నిరుద్యో గులను నమ్మించి రూ.4 నుండి 6 కోట్లతో ఉడాయించాడు. ఫేక్ కాల్‌లెటర్స్, సర్టిఫికెట్‌తో బేగంపేటలోని ఎయిర్ ఫోర్స్ అకాడమీకి చేరుకోగా స్పందిం చిన అధికారులు షెకావత్ సంతోష్ గుట్టురట్టు చేశారు. తాము మోస పోయామని గ్రహించిన కొందరు నిరుద్యోగులు శనివారం సంతోష్ ఇంటికి వెళ్లి చూడగా తాళం వేసి ఉంది. ఓ పది మంది నిరుద్యోగుల పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.



పరారీలో ఉన్న షెకావత్ సంతోష్

## పలు గ్రామాల్లో ఘనంగా హనుమత్ జయంతి వేడుకలు



**మామిడికుదురు.జూన్01 ప్రభాతవార్త.**
మామిడికుదురు మండల పరిధిలో ని పలు గ్రామాల్లో శనివారం హనుమత్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆంజనేయ స్వామికి పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించి అత్యంత ప్రీతికరమైన నేతి గారెలను స్వామి వారికి సమర్పించారు. పెదపట్నంలంక, బి.దొడ్డవరం, అప్పనపల్లి, పాశర్లపూడి, పాశర్లపూడి లంక,నగరం, మామిడికుదురు, మొగలికుదురు, పెదపట్నం, గెద్దాడ, మగటపల్లి, లూటుకుర్రు గ్రామాల్లో ని ఆంజనేయస్వామి వారి ఆలయాల్లో ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిగాయి.ఆలయాల వద్ద ఆధ్యాత్మిక గీతాలతో ఏకాహం జరిపించారు.పలు ఆలయాల వద్ద అన్నసమారాధనలు ఏర్పాటు చేశారు.అధిక సంఖ్యలో భక్తులు స్వామి వారిని దర్శించుకొని తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు.

## భక్తిశ్రద్ధలతో హనుమాన్ జయంతి



**కాకినాడ రూరల్,జూన్ 1(ప్రభాతవార్త):** రూరల్ మండలం సర్పవరం గ్రామంలో పూల మార్కెట్ సమీపంలో వేం చేసియున్న ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో భక్తిశ్రద్ధలతో హనుమాన్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఆలయ పురోహితులు కొండబాబు శర్మ అంజనీ సుతుడు ఆంజనేయస్వామికి లక్ష తమలపాకులతో అభిషేకం, ప్రత్యేక పూజలు, విశేషాలంకరణ,అర్చన చేసి భక్తులకు ప్రసాదాలను పంచిపెట్టారు.ఉదయం నుంచి భక్తులు విశేషంగా పాల్గొని సింధూరం తో స్వామి వారిని అభిషేకించారు. ఆలయ కమిటీ సభ్యులు మజ్జిగ, పులిహోర లను భక్తులకు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు రెడ్డి సత్యానందం, పుల్ల రామకృష్ణ, యేసు, మామిడాల శ్రీను, కొమర్తి మురలీకృష్ణ, పూల మార్కెట్ వర్తక సంఘం సభ్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## హనుమాన్ చాలీసా పారాయణకు ఏర్పాట్లు



**అమలాపురం,జూన్1,ప్రభాతవార్త**
విశ్వహిందూపరిషత్ వారిచే జూన్ 2వ తేదీన అమలాపురం కాపు కల్యాణ మండపంలో నిర్వహించ నున్న సహస్ర గళ హనుమాన్ చాలీసా పారాయణ మహాయజ్ఞం కు వి.హెచ్. పి జిల్లా అధ్యక్షుడు అక్కిరెడ్డి సుబ్రహ్మణ్యం ఆధ్వర్యం లో ఏర్పాట్లు పూర్తయ్యాయి. ముందుగా ఆధ్యాత్మిక వేత్త రేలంగి కుమార్ శంకర్ గౌడ్ పూజాధికాలు నిర్వహించి, తదుపరి ఆయన పర్యవేక్షణలో చాలీసా పారాయణ కార్యక్రమాలు జరుగుతాయి. విశిష్ఠ అతిధులుగా సాయిదత్త నాగానంద సరస్వతి స్వామీజీ, స్వామి సూర్య భాస్కరేంద్ర సరస్వతి,స్వామి వాసుదేవా నంద, ఆత్మీయ అతిధిగా మెట్ల రమణబాబు,ముఖ్య వక్తగా వి. హెచ్.పి ఉత్తరాంధ్ర ప్రాంత కార్యదర్శి తనికెళ్ళ సత్యరవి కుమార్ విచ్చేయనున్నారు. కావున కుల,మత,వర్గ,లింగ, వయో భేదం లేకుండా యావన్మంది భక్తులు భక్తి శ్రద్ధలతో, క్రమశిక్షణతో హనుమాన్ చాలీసా పారాయణంలో పాల్గొనిస్వామి వారి తీర్ధ ప్రసాదాలు స్వీకరించ వలసిందిగా స్థానిక కాపు కల్యాణ మండపం వద్ద జరిగిన వి. హెచ్ .పి జిల్లా ముఖ్య కార్యవర్గ సమావేశం లో వి. హెచ్. పి జిల్లా కార్యదర్శి ప్రయాగ నరసింహమూర్తి విజ్ఞప్తి చేశారు.


## అధిక ధరలకు ఎరువులు విక్రయిస్తే చర్యలు తప్పవు

### వ్యవసాయ అధికారి ఈశ్వరరావు



**రౌతులపూడి, జూన్ 1( ప్రభాతవార్త ):** ప్రభుత్వం నిర్దేశించిన ధరలు కంటే అధిక ధరలకుఎరువులు,విత్తనాలు, పురుగు మందులు విక్రయిస్తే చర్యలు తప్పవని మండల వ్యవసాయ అధికారి రెడ్డి ఈశ్వరరావు దుకాణదారులకు తెలియజేశారు. శనివారం ఎరువుల దుకాణాలను ఆయన తనిఖీ చేశారు. తనిఖీలో దుకాణంలో ఉన్న స్టాకును, రికార్డులను పరిశీలించారు. దుకాణంలో ప్రతిరోజు స్టాకు, ధరల పట్టికను వెల్లడించాలన్నారు. దుకాణదారులు అధిక ధరలకు విక్రయించినట్లయితే తమ దృష్టికి తీసుకురావాలని రైతులకు సూచించారు.

## పదవీ విరమణ చేసిన వెంకటరమణకు ఘనంగా సత్కారం



**కాకినాడ రూరల్,జూన్ 1(ప్రభాతవార్త):** రమణయ్యపేట గ్రామపంచాయతీ కార్యదర్శి గ్రేడ్ 1 గా విధులు నిర్వహిస్తున్న దవులూరి వెంకటరమణ శుక్రవారం పదవీ విరమణ చేశారు. సర్పవరం జంక్షన్ లో ఒక ప్రైవేటు అతిథి భవనంలో మండల స్థాయి ఉన్నత అధికారులు, తోటి ఉద్యోగులు వెంకటరమణ, విజయలక్ష్మి దంపతులను పూలమాలను వేసి దుస్సలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సమావేశంలో ఎండిఓ రమేష్ నాయుడు మాట్లాడుతూ ఉద్యోగ విరమణ ప్రభుత్వ ఉద్యోగులకు తప్పనిసరి అని , రూరల్ మండలం లో రమణ వాకలపూడి, వలస పాకల, రమణయ్యపేట గ్రామాలలో పనిచేసి సహ ఉద్యోగులందరినీ కలుపుకొని, ముఖ్యంగా శానిటేషన్ పై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ ప్రత్యేక చర్యలు తీసుకునే వారని ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు చిక్కాల రామచంద్రరావు, డిఎల్డిఓ పారంశెట్టి నారాయణమూర్తి, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## అపర్ణ ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు

### సింధూరంతో అలంకారం



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో జూన్ 1 ప్రభాతవార్త**
గొల్లప్రోలు మండలం తాటిపర్తి గ్రామంలో వేంచేసి ఉన్న హనుమాన్ ఆలయంలో హనుమాన్ జయంతోత్సవం ఘనంగా నిర్వహించారు ప్రసిద్ధి చెందిన అపర్ణాదేవి ఆలయ సమీపంలో గల అపర్ణ పుష్కరిణి గట్టుపై రావి చెట్టు కింద కొలువై ఉన్న ఆంజనేయ స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు ఆలయ అర్చకులు ప్రభాకర శాస్త్రి ఆంజనేయ స్వామి వారికి మహాన్యాస మన్యు సూక్త పూర్వకంగా పంచామృతాలతో అభిషేకం, నాగవల్లి దళార్చన (తమలపాకులు), సహస్రనామాలతో సింధూర పూజ నిర్వహించారు... హనుమాన్ చాలీసా పారాయణ తో...రామనామంతో, హనుమ నామంతో భక్తులు సమర్పించిన తమలపాకులతో పూజలు చేశారు. ఈ సందర్భంగా అర్చకులు మాట్లాడుతూ నిరంతరం హనుమంతుడిని పూజించడం ద్వారా ఆరోగ్యవంతంగా ఉండటంతో పాటు చెడు ప్రభావాలు దరి చేరమని ఆయన పేర్కొన్నారు సేవా సభ్యులు భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు

## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో జూన్1 ప్రభాతవార్త**
గొల్లప్రోలు మండలం దుర్గాడ శివాలయంలో హనుమాన్ జయంతోత్సవం సందర్భంగా శ్రీ దాసాంజనేయ స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు ఆలయ అర్చకులు చెరుకూరు వీరబాబు దత్తు సోదరులు ఆంజనేయ స్వామి వారికి మహాన్యాస మన్యు సూక్త పూర్వకంగా పంచామృతాలతో అభిషేకం, నాగవల్లి దళార్చన (తమలపాకులు), సహస్రనామాలతో సింధూర పూజ నిర్వహించారు... హనుమాన్ చాలీసా పారాయణ తో...రామనామంతో, హనుమ నామంతో భక్తులు సమర్పించిన తమలపాకులతో పూజలు చేశారు.. సేవా సభ్యులు భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు



## ఘనంగా వెంకటేశ్వర స్వామి శ్రీపుష్పయాగ మహోత్సవం

### విశేషంగా పాల్గొన్న మహిళలు

**శంఖవరం జూన్ 1 ప్రభాతవార్త**
మండల కేంద్రమైన శంఖవరంలో వేంచేసి ఉన్న శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామివారి శ్రీ పుష్పయాగ మహోత్సవం శనివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. స్వామి వారి కళ్యాణ మహోత్సవం పురస్కరించుకొని



ఆలయ పురోహితులు ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు కళ్యాణ దంపతులు కేలింగి జనార్ధన్ సుజాత దంపతుల చేతుల మీదుగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు ముందుగా వివిధ రకాల సుగంధ పుష్పాలతో సుందరంగా అలంకరించిన ఉయ్యాలపై స్వామి అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలు వుంచి విఘ్నేశ్వర పూజ అష్టోత్తర శతనామావళి మంత్రపుష్పం జనం వేద స్వస్తి వంటి కార్యక్రమాలను నిర్వహించారు పుష్పయాగ మహోత్సవం యొక్క విశిష్టత వేద పండితులు తెలియజేశారు స్వామివారికి తొమ్మిది రకాల స్వీట్లు వివిధ రకాల పండ్లతో పాటు చిలకలు పాలు కొబ్బరి బొండాలు పూజాకార్యక్రమాలు నిర్వహించారు అనంతరం ముత్తైదువులకు దంపతుల తాంబూలాలు కల్యాణ దంపతుల చేతుల మీదుగా అందించారు స్వామి వారిని దర్శించుకునే మహిళలు అందరికీ స్వీటు రవిక తాంబూలాలను అందించారు భారీ ఎత్తున బాణాసంచా కాల్చారు ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ పర్వత కృష్ణ వెంకటలక్ష్మి తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన్ జన్మ దినోత్సవం..

**అంబాజీపేట, జూన్ 1, ప్రభాతవార్త..**
మండలంలో హనుమాన్ జన్మదినోత్సవంను భక్తులు భక్తిశ్రద్ధలతో శనివారం ఘనంగా నిర్వహించారు. అంబాజీపేట పశువుల మార్కెట్లో అభయాంజనేయస్వామి, పెద్దవీధిలోని నాగమల్లె చెట్టు వద్ద ఉన్న దాసాంజనేయ స్వామి, గంగలకుర్రు అగ్రహారం ముషిణివారిపాలెం హనుమాన్ సెంటర్ లోను, ఇరుసుమండలోని భక్తాంజనేయ స్వామి, వ్యాఘేశ్వరం, మాచవరం, గంగలకుర్రు, వక్కలంక, ముక్కామలలో ఆంజనేయ స్వామికి లక్ష తులసి, తమలపాకుల పూజ, సింధూర పూజలు నిర్వహించారు. పోతాయిలంకలో భక్తాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయా ఆలయ ప్రాంగణాల వద్ద భారీ అన్నసమారాధన జరిపారు. పసుపల్లిలో సీతారామ పట్టాభిషేకం ఆలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు.



## ఘనంగా హనుమాన్ జయంతి వేడుక

**రౌతులపూడి, జూన్ 1 ( ప్రభాతవార్త ):** మండలంలో వాడవాడలా ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలను నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో వేద మంత్రోచ్ఛారణలతో హనుమంతుడికి ప్రత్యేక పూజలు చేశారు. హనుమాన్ దేవాలయాలను విద్యుత్ దీపాలతో అలంకరణ చేశారు. స్వామికి ప్రీతిపాత్రమైన తమలపాకుల దండలతో అలంకరణ చేసి అప్పాలు నైవేద్యంగా సమర్పించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు.



## జూన్ 9 వరకు దివ్యాంగుల విద్యార్థుల సర్వే



**రావులపాలెం, జూన్ 01 (ప్రభాతవార్త) :** ఆంధ్రప్రదేశ్ సమగ్ర శిక్ష ఆదేశాల మేరకు రావులపాలెం మండలంలో ప్రత్యేక అవసరాలు ఉన్న విద్యార్థుల సర్వే చేస్తున్నామని ఐఈఆర్టీ లు జి.దుర్గా నాగలక్ష్మి, సి.హెచ్.పాప తెలిపారు. ప్రతి అంగన్వాడు కేంద్రం, సచివాలయాలను సందర్శించే 0-18 ఏళ్లలోపు దివ్యాంగుల వివరాలు సేకరిస్తున్నామని చెప్పారు. సర్వేలో ఏ పాఠశాలలోనూ నమోదు కాని పిల్లలను గుర్తించి వారి నివాసానికి దగ్గరలో ఉన్న పాఠశాలలో చేర్పించేలా తల్లిదండ్రులకు సూచనలు ఇస్తున్నామన్నారు. వారికి ప్రభుత్వం కల్పిస్తున్న రాయితీలను తల్లిదండ్రులకు వివరిస్తామని తెలిపారు. ఇప్పటివరకు మండలంలో 26 దివ్యాంగ పిల్లలను గుర్తించామని, జూన్ 9 వరకు ఈ సర్వే నిర్వహించడం జరుగుతుందని చెప్పారు.

## పొగాకు వ్యతిరేక ర్యాలీ




**అమలాపురం, జూన్1ప్రభాతవార్త**
కిమ్స్ దంత వైద్యకళాశాలలో ఓరల్, మాక్సిల్లోఫేసియల్ సర్జరీ ఆధ్వర్యంలో ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవ అవగాహన ర్యాలీ జరిగింది.ఈ సందర్భముగా ప్రజలలో పొగాకు గురించి, పొగాకు వల్ల కలిగే నష్టాలు గురించి అవగాహన తెలియచేస్తూ ర్యాలీ చేసారు.పొగాకు వ్యతిరేక దినోత్సవం మీద వివిధ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఇందులో కిమ్స్ చైర్మన్ కే.వి.వి.సత్యనారాయణ రాజు,మ్యానేజింగ్ డైరెక్టర్ కే.రవి వర్మ, దంత వైద్యశాల ఎం.డి,శేష పవిత్ర, ప్రినిసిపాల్ కే.శివ కుమార్, డిపార్టుమెంట్ హెడ్ కే.అర్జున్ గోపీనాథ్,కోనసీమ బ్రాంచ్ దంత వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

## మామిడికుదురులో ద్విచక్రవాహనాల తనిఖీ

**మామిడికుదురు.జూన్01 ప్రభాతవార్త.**
మామిడికుదురు సెంటర్లో పోలీసులు శనివారం ద్విచక్రవాహనాల విస్తృత తనిఖీ నిర్వహించారు.నగరం ఎస్.ఐ. పి.సురేష్ ఆధ్వర్యంలో పోలీసులు ద్విచక్ర వాహనాల రికార్డులను ,వాహనదారుల డ్రైవింగ్ లైసెన్సు లను పరిశీలించారు.



Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96, Editor : Damerla Sai Baba, Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

# చెమటకు చుండ్రు తోడైతే..



కాలమేదైనా కొందరిలో చుండ్రు పలకరిస్తూనే ఉంటుంది. ఈ ఉక్కబోతకు అది తోడైతే చిరాకు మామూలుగా ఉండదు. మాడు పొడిబారడం, నూనెలు అతిగా విడుదలవ్వడం వల్లే కాదు.. కొన్నిసార్లు కొన్నిరకాల ఫంగస్‌లు కూడా కారణమవుతాయి. పోగొట్టుకోవాలా.. ఈ చిట్కాలు ప్రయత్నిస్తే సరి!

**యాపిల్ సెడార్ వినెగర్:** ఒక పాత్రలోకి పావుకప్పు చొప్పున నీరు, యాపిల్ సెడార్ వినెగర్ తీసుకోవాలి. తలస్నానం చేసిన తలకు ఆ మిశ్రమాన్ని పట్టించి, పావుగంట ఆరనివ్వాలి. తరవాత గోరువెచ్చని నీటితో కడిగేసేనత సరిపోతుంది. దీనిలోని యాంటీ ఫంగల్ గుణాలు ఈస్ట్ వంటి ఫంగస్‌ల కారణంగా వచ్చే చుండ్రును చక్కగా అరికడతాయి.

**కలబంద :** ముఖానికి కాదు.. మాడుకీ ఇది తగినంత తేమను అందిస్తుంది. కలబంద గుజ్జును మెత్తగా మిక్సీ పట్టుకొని మాడు నుంచి కురుల వరకు పట్టిస్తే సరి. అరగంటయ్యాక గాఢత తక్కువున్న షాంపూతో కడగాలి. దీనిలోని యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్ గుణాలు చుండ్రుకు చెక్ పెట్టేస్తాయి. కురులూ మృదువుగా మారి, నిగనిగలాడతాయి.

**టీ ట్రీ ఆయిల్:** ఈ నూనె చుండ్రునే కాదు.. దాని కారణంగా ఏర్పడే దద్దుర్లు, గాయాలనూ మాన్పుతుంది. పావుకప్పు కొబ్బరినూనెకు చిన్న స్పూను టీ ట్రీ ఆయిల్ కలపాలి. ఆపై ఆ మిశ్రమాన్ని మాడుకి పట్టించి, అయిదు నిమిషాలు మృదువుగా మర్దనా చేయాలి. రెండు గంటలయ్యాక రసాయనాల్లేని షాంపూతో తలస్నానం చేస్తే సరిపోతుంది. □

# కాటన్ వ్యర్థాలతో స్టేషనరీ ఉత్పత్తులు


**ఈ సృష్టిలో వృథా అనేదే ఉండదు. ఆఖరికి వ్యర్థం అంటూ పడేసే వాటినీ మనం నిత్యం ఉపయోగించే వస్తువులుగా తీర్చి దిద్దుకోవచ్చు. ఇదే చేసి చూపిస్తోంది సూరత్ అమ్మాయి రాశీ అగర్వాల్. ఆర్కిటెక్చర్ చదివిన రాశి ఇవే డిజైనింగ్ నైపుణ్యాల్ని పర్యావరణహితమైన వస్తువుల ఉత్పత్తి కోసం వినియోగిస్తోంది. కాటన్ వ్యర్థాలతో అందమైన స్టేషనరీ ఉత్పత్తుల్ని తయారుచేస్తూ ఏడాది తిరిగేసరికి కోట్ల ఆదాయాన్ని ఆర్జిస్తోంది. అంతేనా.. తన వ్యాపారంతో ఓవైపు కళాకారుల్ని ప్రోత్స మిస్తూనే.. మరోవైపు వారికి ఉపాధి కల్పిస్తూ సమాజాభివృద్ధికీ పాటుపడుతున్న రాశీ బిజినెస్ జర్నీ గురించి తెలుసుకుందాం..**

రాశికి చిన్నప్పట్నుంచి డిజైనింగ్ అంటే మక్కువ. ఈ ఇష్టంతోనే ఆర్ట్స్, క్రాఫ్ట్స్.. వంటివి తయారుచేసేది. వాటిని స్నేహితులకు బహుమతిగా అందించడం, స్కూల్లో జరిగే ఎగ్జిబిషన్లలో ప్రదర్శించడం, డిజైనింగ్‌కు సంబంధించిన పోటీల్లో పాల్గొనడం.. ఇలా తన డిజైనింగ్ నైపుణ్యాల్ని మరింతగా మెరుగుపరచుకుంది. ఎప్పటికైనా తనలో ఉన్న ఈ డిజైనింగ్ నైపుణ్యాలతో వ్యాపారం ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకున్న రాశి బ్యాచిలర్ ఆఫ్ ఆర్కిటెక్చర్ పూర్తి చేసింది.

**వాళ్లను కలిశాకే...** ఆర్కిటెక్చర్ చదివే క్రమంలోనే భారతదేశ కళలు, క్రాఫ్ట్స్, డిజైనింగ్ నైపుణ్యాల గురించి మరింత లోతుగా తెలుసు కోవాలనుకుంది. ఈ క్రమంలోనే ఢిల్లీ నుంచి జైపూర్, కచ్ నుంచి అహ్మదాబాద్, పుదుచ్చేరినుంచి పుణే వరకు ప్రయాణించి.. ఆయా ప్రాంతాల్లో ఉన్న కళాకారుల్ని కలుసుకుంది. వారిలో ఉన్న కళా నైపుణ్యాల గురించి తెలుసుకొని వాటిపై అవగాహన పెంచుకుంది. అంతేకాదు.. ప్రింటింగ్ మెషీన్లు వచ్చాక చేత్తో రూపొందించే కళలకు డిమాండ్ తగ్గుతోందన్న విషయం కూడా తన అధ్యయనంలో భాగంగా తెలుసుకున్న ఆమె. ఈ అంశాలన్నీ రంగరించి థీసిస్‌గా రూపొందించి కాలేజీలో సమర్పించింది రాశి. చదువు పూర్తయ్యాకా రాశిని ఒకే ఒక ప్రశ్న వేధించేది. తాను కలిసిన చేతి వృత్తి కళాకారులకు తానెలా ఉపాధి కలినపంచగలను? అని ఈ ఆలోచనే 2020లో రూహానీ రంగ్ డిజైన్ స్టూడియోను ప్రారంభించేలా చేసిందంటోంది .

కాటన్ వ్యర్థాలతో.... నేను కలిసిన కళాకారుల్లో చాలావరకు పేపర్ తయారీలో నైపుణ్యాలునన వారే ఉన్నారు. మరి పేపర్ తయారీ అంటే చెట్ల కలపను ఉపయోగించాలి. దీనివల్ల పర్యావరణానికి నష్టం జరుగుతుంది. అందకే పర్యావరణహితంగానే పేపర్. ఇతర స్టేషనరీ వస్తువులు తయారుచేయాలనుకున్నా. ఈ ప్రత్యామ్నాయాల గురించి ఆలోచిస్తున్నప్పుడే కాటన్ వ్యర్థాలు గుర్తొచ్చాయి. అనుకున్నదే తడవుగా ఈ వ్యర్థాల్ని సేకరించి.. రీసైక్లింగ్ చేసి.. మొదట డైరీలకు కవర్ పేజీలు తయారుచేయడం, వాటిపై పెయింటింగ్‌తో హంగులద్దడం ప్రారంభించా. స్నేహితులు, తెలిసిన వారి నుంచి వీటికి మంచి స్పందన రావడంతో.. పేపర్ తయారీలో నైపుణ్యాలున్న కళాకారుల్ని రిక్రూట్ చేసుకొని స్టేషనరీ ఉత్పత్తుల తయారీ మొదలుపెట్టా. ఇలా డైరీలతో మొదలుపెట్టి.. ప్రస్తుతం ప్లానర్స్, క్యాలండర్స్, పాకెట్ నోట్‌బుక్స్, నోట్‌ప్యాడ్ సెట్స్, స్కెచ్‌బుక్స్.. వంటి స్టేషనరీ ఐటమ్స్ ఎన్నో తయారుచేస్తున్నాం. వీటిపై మినియేచర్ పెయింటింగ్, గోండ్ ఆర్ట్, మధుబనీ ఆర్ట్, తంజాపూర్ పెయింటింగ్.. వంటి ప్రాచీన కళారీతులతో హంగులద్దుతున్నా.. అంటూ తన వ్యాపార ప్రయాణం గురించి చెప్పుకొచ్చింది రాశి.

**5 వేలతో మొదలు పెట్టా....** తాను రూపొందించే స్టేషనరీ ఐటమ్స్ కోసం.. టెక్స్‌టైల్ ఫ్యాక్టరీల నుంచి కాటన్ వ్యర్థాల్ని సేకరిస్తోంది రాశి. దారాలు, దుస్తులు తయారు చేసే క్రమంలో మిగిలినపోయిన చిన్న చిన్న కాటన్ వ్యర్థాల్ని పేపర్ తయారీ కోసం ఉపయోగిస్తున్నాం. ఇవి ప్రాథమికంగానే తెలుపు రంగులో ఉంటాయి కాబట్టి వీటిని తిరిగి శుద్ధి చేయడానికి రసాయనాల అవసరం ఉండదు. కాటన్ వ్యర్థాల్ని రీసైక్లింగ్ చేయడం దగ్గరుననంచి వాటిని ఆరబెట్టడం, ప్రింటింగ్, పేపర్ తయారీ, బైండింగ్, ప్యాకింగ్.. లా ప్రతి దశలోనూ మెషీన్ల వినియోగం లేకండుడా చేత్తోఏ తయారుచేయిసునతన్నాం. చేత్తో తయారుచేసే పేపర్ కంటే మిల్లులో తయారుచేసే పేపర్‌కు నీటిని ఎక్కువగా వాడాల్సి ఉంటుంది. పైగా మా వద్ద పేపర్ తయారీలో ఎలాంటి రసాయనాలూ ఉపయోగించం. ఇలా ఇప్పటివరకు సుమారు 9వేల కిలోలకు పైగా కాటన్ వ్యర్థాలతో 15 వేల స్టేషనరీ ఉత్పత్తుల్ని తయారుచేసి విక్రయించాం. అంటే.. సుమారు 100 అడవుల కలపను రక్షించగలిగాం. ప్రస్తుతం మా వద్ద 50 మంది కళాకారులు, 15 మంచి ఉద్యోగులు పనిచేస్తున్నారు. ఓవైపు పర్యావరణాన్ని కాపాడుతూనే.. మరోవైపు చేతివృత్తుల కళాకారులకు ఉపాధి కల్పించడం సంతోషంగా ఉంది. అంటోంది రాశి. ప్రస్తుతం ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ వేదికగా తన స్టేషనరీ ఉత్పత్తుల్ని విక్రయిస్తోన్న ఆమె.. తొలుత 5 వేలతో ప్రారంభించిన ఈ వ్యాపారంలో ప్రస్తుతం కోట్ల రూపాయలు ఆర్జిస్తోంది. □





# మూత్ర సమస్యలకు శలభాసనం

**శలభ అంటే మిడత. ఈ ఆసనం మిడత, గొల్లభామనే పోలి ఉంటుంది. రక్తాన్ని శుద్ధి చేసి ట్యాక్సిన్లను బయటకు పంపించే కిడ్నీలు ఎప్పుడూ ఆరోగ్యంగా ఉండాలి.** ఎండవేడికి ఎంత నీరు తాగినా ఒంట్లోని నీరంతా ఆవిరైపోవడంతో ఎన్నిరకాల జాగ్రత్తలు తీసుకున్నా వృథాగానే పోతున్నాయి. పిల్లల నుంచి పెద్దల వరకు ఈ వేసవిలో మూత్ర సమస్యల బారినపడుతుంటారు. దీనినుంచి బయటపడేందుకు ఒకసారి 'శలభాసనం' ప్రయత్నించి చూడండి.



ముందుగా బోర్లా పడుకోవాలి. రెండు చేతులను ఫొటోలో చూపిన మాదిరిగా తొడల కిందకి వచ్చేలా నేలమీద ఆనించాలి. శ్వాస వదులుతూ గడ్డం నేలకు తాకేలా చూసుకోవాలి. రెండుకాళ్లూ పైకి పెట్టి ఇరవై సెకన్లపాటు గాల్లో ఉంచాలి. ఈ భంగిమలో శరీరం బరువు మొత్తం పొత్తికడుపు, బొడ్డు భాగాల్లో పడేలా చూసుకోవాలి. రోజుకి ఇలా మూడుసార్లు చేయాలి. దీంతోపాటు సాత్విక ఆహారాన్ని తీసుకుంటూ, వ్యాయామం తగినంత నిద్ర ఉండేలా చూసుకోవాలి. ప్రొటీన్ ఎక్కువ ఉండే.. బాదం, పప్పు ధాన్యాలు, పీచు పదార్థాం, ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్ ఉండే పదార్థాలను ఆహారంలో భాగం చేసుకోవాలి. ఈ ఆసనం వేయడం వల్ల వెన్నెముు బలంగా మారుతుంది. డెలివరీ అనంతరం సాగిన పొట్ట తుగ్గుతుంద. నెలసరి, గర్భాయశయం సమస్యలు తగ్గుతాయి. మూంత్రాశయ ఇన్ఫెక్షన్లు నియంత్రలోకి వస్తాయి. జీవక్రియ మెరుగుపడుతుంది. □

## చెలి చిట్కా

★ అవకాయపచ్చడి జాడీలో కొంచెం బెల్లంపొడిపైన చెల్లితే బూజుపట్టదు.


★. అటుకులు రుచిగా వుండాలంటే కొబ్బరి కోరు యాలకులపొడి కొద్దిగా కలపండి.

★ నెమలి ఈకలు గోడలకు వేలాడదీస్తే బట్టలరావు.

□

# ఒకేసారి రెండు పనులు







ఆదివారం వచ్చిందంటే పని ఎక్కువ ఉంటుంది. కానీ ఉన్నవి రెండు చేతులే కదా! ఎంత వేగంగా చేసినా సమయానికి వంట పూర్తవుతుందో లేదోననే టెన్షన్ ఉంటుంది. ఆ బాధ లేకుండా చేస్తుంది ట్విన్ వెజిటబుల్ చాపర్ అండ్ బ్లెండర్. పెద్దమొత్తంలో ఉల్లిపాయలు కోయాలన్నా, పిండి కలపాలన్నా.. ఈ పరికరం ఉంటే చాలు. ఒకేసారి చకచకా చేసేయొచ్చు. సమయం ఎక్కువ పట్టదు. పని తేలిక, దాన్ని శుభ్రం చేయడమూ తేలిక.

□

# మామిడితో రుచులు

పచ్చిమామిడిని పచ్చడి పెట్టడానికి ఏడాది పొడవునా ఎదురుచూసే ఆవకాయ ప్రియులు ఉంటారు! వీళ్ల అంతటితో ఆగిపోతే విశేషమేముంటుంది. మామిడిని మటన్‌తో మిక్స్ చేసి మజారుచులను వారుస్తారు. రొయ్యలతో కలిపి వండి అదిరిందిరయో అనిపిస్తారు. ఇలా ఒక్కటికాదు..జిహ్వకు పనిచేపే రుచులు మేళాలే జరుపుకొంటారు అందులో ఇవీ కొన్ని..



## మామిడి మటన్ కర్రీ

**కావాల్సినవి :** మామిడికాయ-ఒకటి, ఎముకల్లేని మటన్-అరకేజీ, ఆమ్‌చూర్‌పొడి-టీస్పూన్, పెరుగు-ముప్పావుకప్పు, పసుపు-టీస్పూన్, నూనె-నాలుగు టేబుల్ స్పూన్లు, ఆవాలు-టీస్పూన్, జీలకర్ర- టీస్పూన్, కరివేపాకు రెబ్బలు-పది, లవంగాలు-అయిదు, దాల్చిన చెక్క-చిన్నముక్క, పెద్ద ఉల్లిపాయలు-రెండు, అల్లం పేస్టు-



టేబుల్‌స్పూన్, ధనియాల పొడి-టేబుల్‌స్పూన్, కారం-టేబుల్‌స్పూన్, గరంమసాలా-టీస్పూన్, ఉప్పు-తగినంత.

**తయారీ :** మటన్ ముక్కలకు పెరుగు, ఆమ్‌చూర్‌పొడి, పసుపు పట్టించి ఫ్రిజ్‌లోపెట్టాలి. మందపాటి గిన్నెలో నూనె పోసి వేడిచేసి ఆవాలు, జీలకర్ర, కరివేపాకు, లవంగాలు, దాల్చినచెక్క వేయాలి. ఆవాలు చిటపటలాడాక ఉల్లిపాయలు వేసి గోధుమ రంగులోకి వచ్చేంతవరకు వేయించాలి. ఇప్పుడు మటన్ ముక్కలు, అల్లం పేస్టు వేయాలి. స్టవ్ మంట బాగా పెంచి బాగా వేయించాలి. తర్వాత ధనియాల పొడి, కారం, గరంమసాలా పొడి, మామిడికాయ ముక్కలు వేయాలి. వీటిని బాగా కలుపుతూ కొన్ని నిమిషాలు వేయించాలి. తర్వాత రెండు కప్పుల నీళ్లు పోసి మరిగించాలి. ఇప్పుడు మంట తగ్గించి, మూత పెట్టి అరగంటపాటు లేదా మటన్ ముక్కలు మెత్తగా అయ్యేంతవరకు ఉడికించాలి. ఉప్పువేసి సన్నటి మంట మీద కూడ దగ్గరకు అయ్యేంతవరకు ఉంచాలి.

ఈ కూర అన్నం చపాతీల్లోకి బాగుంటుంది.

## మామిడి రొయ్యల వేపుడు

**కావాల్సినవి :** రొయ్యలు-అరకేజీ, తురిమిన మామిడికా-ఒకటి, ఉల్లిపాయలు-రెండు, పచ్చిమిర్చి-నాలుగు, కారం-రెండు టేబుల్‌స్పూన్లు, గరంమసాలా పొడి-టీస్పూన్, ధనియాల పొడిటీస్పూన్, పసుపు-టీస్పూన్, నూనె-మూడు టేబుల్ స్పూన్లు, ఉప్పు-సరిపడా.



**తయారీ :** రొయ్యలను శుభ్రంగా కడిగి పెట్టుకోవాలి. కడాయిలో నూనె పోసి వేడిచేసి ఉల్లిపాయ ముక్కలు వేసి గోధుమ రంగులోకి వచ్చేంత వరకు వేయించాలి. ఇప్పుడు రొయ్యలు వేసి ఎర్రగా వేయించాలి. తర్వాత పసుపు, కారం, ధనియాల పొడి, గరంమసాలా వేసి కాసేపు వేయించాలి. ఇందులో మామిడికాయ తురుము వేసి బాగా కలిపి పావుగంట సేపు ఉడికించాలి లేదా నూనె పైకి తేలేంతవరకు ఉంచాలి.

## మామిడి చికెన్ కూర

**కావాల్సినవి :** స్కిన్‌లెస్ చికెన్-కేజీ, ఉడికించిన మామిడికా గుజ్జు-కప్పు, పసుపు-టీస్పూన్, కారం-రెండు టేబుల్‌స్పూన్లు, ధనియాల పొడి6టీస్పూన్, జీలకర్ర పొడి టీస్పూన్, నూనె-నాలుగు టేబుల్ స్పూన్లు, పచ్చిమిర్చి-ఆరు, చిన్న ముక్కలుగా కోసిన ఉల్లిపాయలు-రెండు, అల్లం వెల్లుల్లి పేస్టు- టేబుల్ స్పూన్, గరంమసాలా పొడి- టీస్పూన్, ఆమ్‌చూర్ పొడి-టీస్పూన్, ఉప్పు-తగినంత, కొత్తిమీర తురుము-టేబుల్‌స్పూన్.



**తయారీ :** గిన్నెలో మామిడికాయ గుజ్జు, పసుపు, కారం, జీలకర్ర, ధనియాల పొడి, గరంమసాలా పొడి, టేబుల్ స్పూన్ నూనె వేసి కలపాలి. ఈ మిశ్రమాన్ని చికెన్ ముక్కలకు బాగా పట్టించి రెండు గంటలపాటు పక్కన పెట్టాలి. మందపాటి గిన్నెలో మిగిలిన నూనె పోసి వేడిచేసి పచ్చిమిర్చి, ఉల్లిపాయ ముక్కలు వేసి రంగు మారేంతవరకు వేయించాలి. తర్వాత అల్లంవెల్లులి పేస్టు, మసాలా పట్టించిన చికెన్ వేసి మూతపెట్టి మధ్యస్థంగా ఉండే మంట ఈద పది నిమిసాల పాటు ఉడికించాలి. ఇప్పుడు అరకప్పు నీళ్లు పోసి ఇరవై నిమిషాల పాటు ఉడికించి నూనెపైకి తేలిన తర్వాత స్టవ్ కట్టేయాలి. చివరగా కొత్తిమీర తురుము వేయాలి. అన్నం చపాతీల్లోకి ఈ కూర చాలా బాగుంటుంది.

## పెసర మామిడి పచ్చడి

**కావాల్సినవి :** మామిడికాయ ముక్కలు-ముప్పావు కప్పు, పెసరపప్పు-అరకప్పు, ఎండుమిర్చి-ఎనిమిది, జీలకర్ర-టీస్పూన్, బెల్లం-అర టీస్పూన్, ఉప్పు తగినంత.

తాలింపు కోసం: ఆవాలు-అర టీస్పూన్, మినపప్పు-అర టీస్పూన్, ఎండుమిర్చి-రెండు, ఇంగువ - చిటికెడు, కరివేపాకురెబ్బ- ఒకటి, నూనె టేబుల్ స్పూన్.



**తయారీ :** పెసరపప్పును తక్కువ మంట మీద ఎర్రగా వేయించి చల్లార్చుకోవాలి. అలాగే జీలకర్ర, ఎండుమిర్చిలను కూడా వేయించి,చల్లార్చాలి. ఇప్పుడు పెసరపప్పు; జీలకర్ర, ఎండుమిర్చిలను మిక్సీలో వేసి పొడి చేయాలి. తర్వాత మామిడికాయ ముక్కలు, ఉప్పు, బెల్లం వేసి కొద్దిగా నీళ్లు పోసి మిశ్రమంలా తయారుచేసుకుని పక్కన పెట్టాలి. ఇప్పుడు కడాయిలో నూనె పోసి ఆవాలు, మినపప్పు వేసి కాస్త వేగాక ఎండుమిర్చి, కరివేపాకు, ఇంగువ వేసి కొనినన సెకన్లపాటు వేయించి స్టవ్ కట్టేయాలి. ఈ తాలింపును పచ్చడిలో వేయాలి. ఈ మామిడికాయ, పెసర పచ్చడి అన్నం, రోటీల్లోకే కాకుండా దోసెల్లోకీ బాగుంటుంది.

□

# పసిమనసు మనకుండాలి

అంతర్వాణి



తన సహోదరుని హృదయపూర్వకముగా క్షమింపనియెడల నా పరలోకపు తండ్రియు ఆ ప్రకారమే మీయెడల చేయుననెను' (మత్తయి 18:35). పైమూడు వాక్యాలన్ని మత్తయి సువార్త 18వ అధ్యాయంలోనివే. శిష్యులు యేసుక్రీస్తును పరలోకంలో ఎవడు గొప్పవాడని అడిగినప్పుడు యేసు ఇచ్చిన సమాధానం ఇది. ఇక్కడ శిష్యులు 'పరలోకరాజ్యములో ఎవరు గొప్పవారు' అని అడిగితే దానికి ప్రభువు గొప్పవారు కాదు అసలు ఎవరు ప్రవేశించేందుకు అర్హులో దాన్ని ప్రభువు మొదటగా చెప్పారు. మీరు మార్పునొంది బిడ్డలవంటి వారైతేనేగాని పరలోకరాజ్యములో ప్రవేశింపరని మీతో నిశ్చయంగా చెబుతున్నాను అన్నారు ప్రభువు. గొప్పవారి సంగతి తర్వాత అసలు ప్రవేశించేందుకు కావాల్సిన అర్హత గురించి ఆలోచించమని ప్రభువు శిష్యులతో పాటు మనల్ని కూడా హెచ్చరిస్తున్నాడు. అంటే మన మనస్తత్వం పసిపిల్లల్లా ఉండాలి. పిల్లల స్వభావం ఏమిటి? వారిని ఎవరు కొట్టినా, తిట్టినా కొద్దిసేపటికే మర్చిపోయి, మళ్లీ వారితో స్నేహంగా ఆడుకుంటారు. తర్వాత తమమధ్య గొడవ జరిగిందనే సంగతి కూడా పిల్లలు గుర్తుపెట్టుకోరు. అందుకే వారి మనసు స్వచ్ఛమైనదిగా ఉంటుంది.

మనం కూడా ఇలాగే ఉంటే తప్ప పరలోకరాజ్యంలో ప్రవేశంచలేమని ప్రభువు హెచ్చరిస్తున్నారు. మనదైనందిన జీవితంలో ఎన్నో ఆటుపోట్లు జరుగుతుంటాయి. మనల్ని బాధపెట్టే వారు, తప్పుగా అపార్థం చేసుకునేవారు, మనపై నిందల్ని వేసేవారు, లేదా మనమే ఎన్నో పొరపాట్లను చేస్తుంటాం. నిరంతరం మనం మెత్తటి మనసుతో దేవుడిని సేవించాలి. మనల్ని బాధించేవారిని, హింసించేవారిని క్షమించడం మాత్రమే కాదు, ఆ విషయాల గురించి పట్టించుకూడదు. ఇక రెండవ విషయంలో దేవుడికి ఏఒక్కరూ నశించిపోవడం ఆయన చిత్తం కాదు. మూడోవిషయం దేవుడు మనల్ని కనికరించి, మన తప్పుల్ని క్షమించినట్లే మనం కూడా ఇతరుల తప్పులను క్షమిస్తూ ఉండాల్సిందే. క్షమించడం, ప్రేమించడం, కనికరించడం ఇవ్వన్ని ప్రభువు సహజగుణాలు. దేవుడి విశ్వాసులమైన మనం కూడా ఈ గుణాలు కలిగి ఉన్నప్పుడే దేవుడి భక్తులుగా, శిష్యులుగా పిలవబడతాం. అప్పుడే సదాకాలం పరలోకరాజ్యంలో దేవుడిని సేవించగలం. ఆధ్యాత్మిక జీవితమంతా ధీనత్వంతోనే ముడిపడి ఉంటుంది అనే సత్యాన్ని విస్మరించకుండా, మెత్తటి మనసుతో దేవుడిని సేవిద్దాం. అట్టి ఓర్పు, సహనాన్ని ఇవ్వమని ప్రభువును వేడుకుందాం.

'మీరు మార్పునొంది బిడ్డలవంటి వారైతేనే గాని పరలోకరాజ్యములో ప్రవేశింపరని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను' (మత్తయి 18:3), 'అలాగుననే ఈ చిన్నవారిలో ఒకడైనను నశించుట పరలోకమందున్న మీ తండ్రి చిత్తముకాదు' (మత్తయి 18:14), 'మీలో ప్రతివాడును

-పి.వాణిపుష్ప

# నూనె పారేస్తున్నారా ?

ఇంట్లో పదార్థాలని వండగా మిగిలి పోయిన కాక నూనెలని సింకుల్లో, బయట ఇష్టం వచ్చినట్టుగా పారేస్తున్నారా? అలా చేసే డ్రైనేజీలు పూడుకుపోతాయి. వాటిని తొలగించడం చాలా పెద్దపని. అలాగని మట్టిలో వంపినా కూడా అది పరానయవరణానికి చేటు చేస్తుంది. మరి మిగిలిన నూనెలని ఎలా పారేయాలి అంటారా? వాటి కోసం గ్రీజ్ బ్యాగులు వస్తున్నాయి. మిగిలిన నూనె ఇందులో వేసి దానిని చెత్తబుట్టలో వేసేయడమే. ఇవి భూమిలో తేలిగ్గా కరిగిపోతాయి. డ్రైనీజీలు పూడుకుపోవడం వంటి ఉండవు. □



# 'మనమే' స్ట్రాంగ్ ఎమోషనల్ మూవీ

- హీరోయిన్ కృతిశెట్టి

డైనమిక్ హీరో శర్వానంద్ తన ల్యాండ్‌మార్క్ 35వ మూవీ 'మనమే'తో హోల్సమ్ ఎంటర్‌టైన్మెంట్ అందించడానికి రెడీగా వున్నారు. ఈ చిత్రంలో కృతిశెట్టి హీరోయిన్‌గా నటిస్తున్నారు. ట్యాలెంటెడ్ డైరెక్టర్ శ్రీరామ్ ఆదిత్య దర్శకత్వంలో, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై రామ్‌సే స్టూడియోస్ ప్రొడక్షన్‌లో నిర్మాత టిజి విశ్వప్రసాద్ అత్యంత గ్రాండ్‌గా నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన పాటలు, టీజర్ ప్రమోషనల్ కంటెంట్ ట్రెమండస్ రెస్పాన్స్ హ్యూజ్ బస్‌ని క్రియేట్ చేశాయి. 'మనమే' జూన్ 7న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో హీరోయిన్ కృతి శెట్టి మూవీ విశేషాలని విలేకరుల సమావేశంలో పంచుకున్నారు.



**'మనమే'లో మీ క్యారెక్టర్ ఎలా వుండబోతోంది?**

ఇందులో నాక్యారెక్టర్ పేరు సుభద్ర. ఇప్పటివరకూ నేను చేసిన క్యారెక్టర్స్‌కి డిఫరెంట్‌గా వుంటుంది. నాకు చాలా కొత్తగా వుంటుంది. ఇప్పటి వరకూ క్యూట్, సాఫ్ట్, బబ్లీ క్యారెక్టర్స్ చేశాను. కానీ ఈ క్యారెక్టర్ చాలా స్ట్రిక్ట్‌గా వుంటుంది.

**సుభద్ర పాత్రకు మీకు పోలికలు ఉన్నాయా?**

పర్సనల్‌గా నాకు పెద్ద కోపం రాదు. పెద్దగా అరవను. చాలా కామ్‌గా వుంటాను. సుభద్ర క్యారెక్టర్ నాకు పూర్తిగా కొత్త. టీజర్‌లో బేబీ కనిపిస్తోంది.

**ఇందులో మదర్‌గా కనిపిస్తారా?**

అదీ తెలీదు. మీరు సినిమా చూపినప్పుడు తెలుస్తుంది. సినిమా చూసినప్పుడే నా క్యారెక్టర్ ఏమిటనేది పూర్తిగా తెలుస్తుంది.

**శర్వానంద్‌తో వర్కింగ్ ఎక్స్‌పీరియన్స్ ఎలా వుంది?**

శర్వానంద్ వన్‌ఆఫ్‌ది ఫైనెస్ట్ ఫెర్మార్మర్. నిన్న సినిమా చూశాను. ఆయన ప్రతి సీన్‌లో అద్భుతంగా పెర్ఫార్మ్ చేశారు. ఆయన ఎక్స్‌పీరియన్స్ కనిపించింది.

**మనమేలో మ్యూజిక్ ఎలా వుంటుంది?**

హేశం అద్భుతమైన మ్యూజిక్ ఇచ్చారు. పాటలన్నీ ఆకట్టుకుంటాయి. టప్పా టప్పా మంచి డ్యాన్స్ నంబర్. బ్యాక్ గ్రౌండ్ స్కోర్ చాలా కనెక్ట్ అవుతుంది.

**పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మాణంలో పని చేయడం ఎలా అనిపించింది?**

చాలా ఫ్యాషన్ వున్న ప్రొడ్యూసర్స్. లండన్‌లో వున్నప్పుడు చాలా కేర్ తీసుకున్నారు.

# కెసిఆర్ లాంచ్ చేసిన జబర్దస్త్ రాకింగ్ రాకేశ్ 'కెసిఆర్'


జబర్దస్త్ ఫేమ్ రాకింగ్ రాకేష్ హీరోగా తెరకెక్కిన కేసీఆర్ (కేశవ చంద్ర రమావత్) సినిమాలోని తెలంగాణ తేజం పాటను బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆవిష్కరించారు. గోరేటి వెంకన్న అద్భుతంగా రచించిన ఈ పాటను చరణ్ అర్జున్ కంపోజ్ చేశారు. 'పదగతులు స్వరజతులు పల్లవించిన నేల, తేనే తీయని వీణ రాగా తెలంగాణ, ద్విపద దరువు నేల,యక్ష జానపుశాల, పోతనా కవి యోగి, భాగవత స్కందాల, జయ గీతికై మోగేరా, తెలంగాణ జమ్మి కొమ్మై ఊగరా, సింగిడై పొంగిందిరా తెలంగాణ, తంగెడై పూసిందిరా' అంటూ సాగిన లిరిక్స్ పవర్‌ఫుల్, ఇన్స్‌ప్రెషనల్‌గా వున్నాయి. సింగర్ మను, కల్పన, గోరేటివెంకన్న కలిసి ఆలపించిన ఈ పాట అందరిలో ఉత్తేజాన్ని కలిగిస్తోంది.




పాట ఆవిష్కరణ సందర్భంగా సంగీత దర్శకుడు చరణ్ అర్జున్, యాంకర్ జోర్ధార్ సుజాత, సింగర్‌విహ, గీత రచయిత సంజయ్‌మహేష్‌లు, బిఆర్ఎస్ అధినేతకేసీఆర్‌ను గురించి రాకింగ్‌రాకేష్‌ను కేసిఆర్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ పాట ఆవిష్కరణ కార్యక్రమంలో ఎంపీ దీవకొండ దామోదర్ రావు, ప్రణాళిక సంఘం మాజీ ఉపాధ్యక్షుడు బోయపల్లి వినోద్‌కుమార్, మాజీ ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్, ఎమ్మెల్సీ, మాజీ స్పీకర్ మధుసూధన చారి, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు మారెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, గ్రీన్ ఇండియా ఛాలెంజ్ కో ఫౌండర్ రాఘవ తదితరులు.

# నటిగా నా కల నిజమైంది -నటి శర్వారి

బాలీవుడ్‌లో రూపొందుతోన్న అతిపెద్ద ఫ్రాంచైజీల్లో భాగమైన నేటితరం నటిగా బాలీవుడ్ రైజింగ్‌స్టార్ శర్వారి అందరిదృష్టిని ఆకర్షిస్తున్నారు. దినేష్ విజన్స్ హారర్ కామెడీతో పాటు చోప్రా యష్‌రాజ్ ఫిల్మ్ యూనివర్స్ రూపొందిస్తోన్న స్పైయూనివర్స్‌లో భాగమవుతున్నారు. బాలీవుడ్ స్టార్ హీరోయిన్ అలియాభట్‌తో ఆమె స్క్రీన్ షేర్ చేసుకుంటున్నారు. దినేష్ విజన్ యొక్క హారర్ కామెడీ ఫ్రాంచైజీ ముంజ్యాలో శర్వారి నటిస్తున్నారు. ఈ చిత్రం జూన్ 7న రిలీజ్ అవుతుంది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మన ఇండస్ట్రీలో అతి పెద్ద సినీప్రముఖులతో నేను భాగం అవుతున్నాను. నాకు అవకాశం కలిగించిన మన దర్శకులు, నిర్మాతలకు ధన్యవాదాలు. అయితే ఈ స్థాయికి చేరుకోవడానికి నేను చాలా కష్టపడ్డాను. దినేష్ విజన్ హారర్ కామెడీ యూనివర్స్‌తోపాటు ఆదిత్యచోప్రా యష్‌రాజ్ ఫిల్మ్ రూపొందిస్తోన్న స్పైథ్రిల్లర్‌లో నటించడంతో నటిగా నా కల నేరవేరింది. నేను ఇప్పటి వరకు ఓ సినిమానే చేశారు.అయితే న్యూ టాలెంట్‌ను గుర్తించటంలో ఎప్పుడూ ముందుండే ఇండస్ట్రీ నాకు ఇంత మంచి అవకాశాలను కల్పించటంపై నాకెంతో థ్రిల్లింగ్‌ఉంది. పెద్ద సంస్థలు చేస్తోన్న ఫ్రాంచైజీల్లో పెద్ద సూపర్‌స్టార్ ఉంటారు. ఇలాంటి వాటిలో నేను భాగం కావటం అనేది నేను చేసిన పనికి దొరికిన గొప్ప గుర్తింపుగా భావిస్తున్నాను అన్నారు. దేశంలోని అగ్ర దర్శకులు, నిర్మాతలు శర్వారిని తమ చిత్రాన్ని ఎంపిక చేసుకోవటం అనేది ఆమెలోని నైపుణ్యాన్ని గుర్తించిన దానికి నిదర్శనంగా చెప్పొచ్చు. శర్వారి నేటి తరానికి చెందిన స్టార్స్‌లో బెస్ట్‌గా ఎదగాలని ఆకాంక్షిస్తున్నారు. ముంజ్యా చిత్రంతో యష్‌రాజ్ ఫిల్మ్ చేస్తోన్న స్పైయూనివర్స్ చిత్రంతో పాటు మరో మాస్టర్ ఫిల్మ్ మేకర్స్ నిఖిల్ అద్వానీ సైతం ఆయన తెరకెక్కించబోతున్న వేద చిత్రంలోనూ ఎంపిక చేశారు. ఈ సందర్భంగా శర్వారి స్పందిస్తూ నటనలో అత్యుత్తమ ప్రతిభ కనపరిచిన మన నటీనటులంటే నాకెంతో ఇష్టం, గౌరవం.



# యేవమ్ చిత్రం నుంచి ర్యాంప్ సాంగ్

రొటీన్ భిన్నంగా, కొత్త కంటెంట్‌తో చేసిన సినిమాలకు తెలుగు ప్రేక్షకుల ఆదరణ ఎప్పుడూ వుంటుంది. డిఫరెంట్ అండ్ న్యూ కంటెంట్‌తో రాబోతున్న మా సినిమాపై అందుకే పూర్తి విశ్వాసంతో వున్నా అంటున్నారు. దర్శకుడు ప్రకాష్‌దంతులూరి. ఆయన దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం 'యేవమ్' చాందినిచౌదరి, వశిష్టసింహా, భరత్‌రాజ్, ఆశురెడ్డి ముఖ్యతారలుగా రూపొందుతున్న ఈ చిత్రానికి నవదీప్, పవన్‌గోపరాజు నిర్మాతలు, ఇప్పటి వరకు ఈ చిత్రానికి సంబంధించి విడుదల చేసిన ప్రతి ప్రచార చిత్రానికి మంచి స్పందన వచ్చింది. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన ఏది మంచి, ఏది కాదు అనే ర్యాప్ సాంగ్‌ను ప్రముఖ దర్శకుడు, నటుడు తరుణ్‌భాస్కర్ విడుదల చేశారు. దర్శకుడు మాట్లాడుతూ మహిళ సాధికారికతను చాటి చెప్పే నేపథ్యంలో ఈ సినిమా వుంటుంది. చిత్రంలోని ప్రతి పాత్ర ఎంతో మినింగ్‌ఫుల్, కొత్తగా వుంటుంది. ఈ చిత్రంలో ప్రతి




పాత్రకు ఒక మార్క్‌వుంటుంది. కొత్త కంటెంట్‌తో పాటు ఎంతో డిఫరెంట్ నేరేషన్‌తో ఈ సినిమా వుంటుంది. తప్పకుండా చిత్రం అందరికి నచ్చుతుందనే నమ్మకం వుంది' అన్నారు. చాందిని చౌదరి, వశిష్టసింహా, జైభారత్, ఆషురెడ్డి, గోపరాజురమణ, దేవిప్రసాద్, కల్పిత తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సినిమాటోగ్రాఫర్ ఎస్‌వీ విశ్వేశ్వర్, సంగీతం కీర్తనశేషు, నీలేష్‌మందలపు, అందిస్తున్నారు. సుజనా ఆడుసుమిల్లి ఎడిటర్‌గా, రాజుపెన్మెత్స ఎగ్జిక్యూటివ్ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు.

## గెహ్నా సిప్పీ న్యూలుక్



# 'దేవకీ నందన వాసుదేవ' నుంచి జై బోలో కృష్ణ సాంగ్ రిలీజ్

మ్యూజికల్ ప్రమోషన్లలో భాగంగా సూపర్‌స్టార్ కృష్ణ మనవడు, సూపర్‌స్టార్ మహేష్ బాబు మేనల్లుడు అశోక్ గల్లా సెకెండ్ మూవీ 'దేవకి నందన వాసుదేవ' మేకర్స్ సెకండ్ సింగిల్ జై బోలో కృష్ణపాటతో ముందు కొచ్చారు. డివైన్ వైబ్స్ గల ఈ పాటని సూపర్ స్టార్ కృష్ణ జయంతి సందర్భంగా విడుదల చేశారు. టైటిల్ సూచించినట్లు జై బోలో కృష్ణ జన్మాష్టమి స్పెషల్‌సాంగ్. ఇందులో హీరో తన బ్యాచ్‌తో కలిసి పండుగ సెలబ్రేట్ చేసుకోవడం అలరించింది. భీమ్స్ సిసిరోలియో ఎనర్జిటిక్ బీట్‌లలో ఆకట్టుకునే ఫుట్- ట్యాపింగ్ నంబర్‌ను స్కోర్ చేశాడు. రఘురామ్ అడ్వకేట్ రాసిన లిరిక్స్ హీరో క్యారెక్టర్‌ని అద్భుతంగా ప్రజెంట్ చేశాయి. స్వరాగ్ కీర్తన్ సూపర్బ్ సింగింగ్ తో పాటకు ఎక్స్‌ట్రా ఎనర్జీ అందించాడు. యష్‌మాస్టర్ కొరియో గ్రఫీ చేసాడు. అశోక్ గల్లా డ్యాన్స్ కూల్ అండ్ ఎలిగెంట్‌గా వుంది. విజువల్స్ వైబ్రెంట్, గ్రాండ్‌గా వున్నాయి. ఇది సినిమా ఆల్బమ్‌లోని మరో చార్ట్‌బస్టర్ సాంగ్‌కానుంది. గుణ 369 ఫేమ్ అర్జున్ జంధ్యాల దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం స్పిరిచువల్ ఎలిమెంట్స్‌తో కూడిన ఫ్యామిలీ, యాక్షన్ ఎంటర్‌టైనర్ ప్రముఖ రచయిత సాయి మాధవ్ బుర్రా డైలాగ్స్, హనుమాన్ ఫేమ్ క్రియేటివ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ ఈ చిత్రానికి కథ అందించారు.



లలితాంబిక ప్రొడక్షన్స్‌లో ప్రొడక్షన్ నెం.1గా ఎన్ఆర్ఐ (ఫిల్మ్ డిస్ట్రిబ్యూటర్) సోమినేని బాలకృష్ణ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. నల్లపనేని యామిని సమర్పిస్తున్నారు.రూరల్ ఎల్లోర్‌లో పాటు ప్రసాద్ మూరెళ్ల ఈ చిత్రానికి డీవోపీగా పనిచేస్తున్నారు. టాప్ ప్రొడక్షన్ వాల్యూస్‌తో చాలా గ్రాండ్‌గా ఈ చిత్రం రూపొందుతోంది. ఈ చిత్రానికి తమ్మిరాజు ఎడిటర్. త్వరలోనే ఈ సినిమా రిలీజ్ డేట్‌ని అనౌన్స్ చేయనున్నారు మేకర్స్.

నటీనటులు: అశోక్‌గల్లా, వారణాసి మానస.
కథ: ప్రశాంత్‌వర్మ, దర్శకత్వం: అర్జున్ జంధ్యాల,
నిర్మాత: సోమినేని బాలకృష్ణ, బ్యానర్: లలితాంబిక ప్రొడక్షన్స్, సమర్పణ: నల్లపనేనియామిని, సంగీతం: భీమ్స్‌సిసిరోలియో.

# శరవేగంగా 'హరి హర వీరమల్లు'

పవన్‌స్టార్ పవన్‌కళ్యాణ్ కెరీర్‌లో తొలిసారిగా హిస్టారికల్ ఎపిక్ వారియన్ మూవీ అయిన 'హరిహర వీరమల్లు'లో ఒక యోధుడి పాత్రలో కనిపించనున్నారు. దర్శకుడు జ్యోతికృష్ణ, 'హరి హర వీరమల్లు' చిత్రం యొక్క మిగిలిన షూటింగ్, పోస్ట్ ప్రొడక్షన్ పనులను క్రిష్ జాగర్లమూడి పర్యవేక్షణలో పూర్తి చేయబోతున్నారు. మెగా సూర్య ప్రొడక్షన్స్ పతాకంపై ప్రముఖ నిర్మాత ఏఎం రత్నం అత్యంత భారీ బడ్జెట్‌తో ప్రతిష్టాత్మకంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. 17వ శతాబ్దంలో పేదల పక్షాన పోరాడిన ఒక యోధుడి కథగా రూపొందుతోన్న ఈ యాక్షన్ అడ్వెంచర్ చిత్రం కోసం, నిర్మాతలు ప్రత్యేకంగా చార్మినార్, ఎర్రకోట సహా మచిలీపట్నం ఓడరేవు వంటి భారీసెట్‌లు అంతర్జాతీయ స్థాయి నిర్మాణ విలువలతో ఎక్కడా రాజీ పడకుండా నిర్మించారు. ఈ సినిమా చేస్తున్నట్లు అధికారిక ప్రకటన వచ్చినప్పటి నుంచి పవన్ కళ్యాణ్ అభిమానులు మాత్రమే కాదు యావత్ సినీ ప్రేమికులు సైతం చాలా ఆసక్తికరంగా ఎప్పుడెప్పుడు ఈసినిమా థియేటర్లలో వస్తుందా అని ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలో సినిమా యూనిట్ నుంచి ఒక కీలక అప్డేట్ వచ్చింది. భారతదేశంలో అత్యంత డిమాండ్ ఉన్న ప్రముఖ సినిమాటోగ్రాఫర్ మనోజ్‌పరమహంస ఈ సినిమాకి సంబంధించిన సినిమాటోగ్రఫీ బాధ్యతలు స్వీకరించారు. త్వరలోనే ఈ సినిమా షూటింగ్‌ను ప్రారంభించే పనిలో పడ్డారు. అందులో భాగంగానే నిర్మాత ఏం రత్నం, దర్శకుడు జ్యోతి కృష్ణ పాటు ప్రొడక్షన్ డిజైనర్ తోట తరణి, విఎఫ్ఎక్స్ సూపర్‌వైజర్ శ్రీనివాస్‌మోహన్‌లతో మనోజ్‌పరమహంస చర్చిస్తున్న ఒక పొటోని చిత్ర యూనిట్ అధికారికంగా విడుదల చేసింది. అంతే కాదు సినిమాకి సంబంధించిన షూటింగ్ త్వరతగతిన పూర్తి చేసేందుకు కొత్త లొకేషన్ల కోసం రెక్కీ కూడా పూర్తి చేస్తోంది. సమాంతరంగా మరొకపక్క ఇప్పటి వరకు షూట్ చేసిన సినిమాకి సంబంధించి వీఎఫ్ఎక్స్, పోస్ట్ ప్రొడక్షన్ పనులను కూడా శరవేగంగా పూర్తి చేస్తున్నారు. ఈ ఏడాది చివరి నాటికి హరి హర వీరమల్లు పార్ట్-1 'స్వార్డ్ వర్సెస్ స్పిరిట్'ని విడుదల చేయడానికి టీమ్ సిద్ధమవుతోంది. హరిహర వీరమల్లు టీజర్ విడుదలైన తర్వాత సినిమా మీద అంచనాలు ఒక్కసారిగా పెరిగిపోయాయి. ఎప్పుడెప్పుడు సినిమా విడుదలవుతుందా, ఎప్పుడెప్పుడు ఈ విజువల్ వండర్‌ని వెండితెరపై చూస్తామా అని ప్రేక్షకులు ఆసక్తికరంగా ఎదురుచూస్తున్నారు. ఈ చిత్రంలో పవన్‌కళ్యాణ్ పాటు అందాల నటి నిధిఅగర్వల్, బాబీడియోల్, సునీల్, నోరాఫతేహి తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఆస్కార్ విజేత ఎం.ఎం.కీరవాణి ఈ చిత్రానికి సంగీతం సమకూరుస్తున్నారు. జ్ఞానశేఖర్ వి.ఎస్.మనోజ్ పరమహంస ఛాయాగ్రాహకులుగా వ్యవహరిస్తున్నారు.



# 'బేవార్స్ గాడు' రెండో షెడ్యూల్ పూర్తి

శ్రీ శోభా క్రియేషన్స్ పతాకంపై హర్షవర్ధన్, నిహారిక హీరో హీరోయిన్లుగా జి వి అంజనీ ప్రసాద్ స్వీయ దర్శకత్వంలో యూత్‌ఫుల్ ఎంటర్టైనర్ చిత్రం 'బేవార్స్ గాడు' ఇటీవల ఈ చిత్ర విశేషాలను తెలియజేయడానికి తెలంగాణ ఫిలించాంబర్‌లో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అతిథిగా టి.ఎఫ్ సిసి ఛైర్మన్ డా: ప్రతాని రామకృష్ణ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా దర్శకుడు జి వి అంజనీ ప్రసాద్ మాట్లాడుతూ.. తల్లిదండ్రులనే ప్రత్యక్ష దైవాలుగా భావించాలి అనే కథ అంశంతో 'బేవార్స్‌గాడు' చిత్రం చేయడం జరిగింది. చివరి షెడ్యూల్ జూన్ 9 నుండి హైదరాబాద్ పరిసర ప్రాంతాలో చిత్రీకరణ పూర్తి అవుతుందని, కీలక పాత్రలో సుమన్ నటిస్తున్నారు. ఈ చిత్రంలో నాలుగు పాటలు, నాలుగు ఫైట్లు ఉన్నాయన్నారు. ఆర్‌కెగౌడ్ మాట్లాడుతూ, హీరో హర్షవర్ధన్ హీరోయిన్ నిహారిక కొత్తవారైనా చాలా బాగా చేశారు. చిన్న నాలుగు పాటలు, నాలుగు ఫైట్లు ఉన్నాయన్నారు. ఆర్ కె గౌడ్ మాట్లాడుతూ, హీరో హర్షవర్ధన్ హీరోయిన్ నిహారిక కొత్తవారైనా చాలా బాగా చేశారు. చిన్న సినిమాలలో ఒక మంచి పెద్ద సినిమా అవుతుందని నమ్మకం ఉంది. ఈ చిత్రంలో డాక్టర్ శ్రీధర్ ముఖ్యపాత్ర పోషించడం జరిగింది. వారికి మంచి పేరు రావాలని కోరుకుంటున్నారు. డాక్టర్ శ్రీధర్ మాట్లాడుతూ, ఈ సినిమాలో హీరోయిన్‌గా అవకాశం ఇచ్చిన దర్శక నిర్మాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు అన్నారు. ఇంకా ఆకులు రాజు సునీత రెడ్డి సుద్దాల చంద్రయ్య సీతామహాలక్ష్మి తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి కెమెరా జవహర్‌లాల్ రాజు సంగీతం రాము.



# ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'గం..గం..గణేశా'

ఆనంద్ దేవరకొండ హీరోగా నటించిన లేటెస్ట్ మూవీ 'గం.. గం..గణేశా'. ఆనందర్ సరసన ప్రగతి శ్రీవాస్తవ, నయన్‌సారిక హీరోయిన్స్‌గా కనిపించారు. ఈ సినిమాను హై -లైఫ్ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై కేదార్ సెలగంశెట్టి, వంశీ కారుమంచి నిర్మించారు. ఉదయ్‌శెట్టి ఈ చిత్రంతో దర్శకుడిగా పరిచయం అయ్యారు. ఈ రోజు థియేటర్స్‌లోకి వచ్చిన 'గం..గం..గణేశా' సినిమా అన్ని ఏరియాల నుంచి సూపర్ హిట్ రెస్పాన్స్ తెచ్చుకుంటోంది. ఈ నేపథ్యంలో మూవీ టీమ్ సక్సెస్ మీట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కో ప్రొడ్యూసర్ అనురాగ్ పర్వతనేని మాట్లాడుతూ, మా 'గం..గం. గణేశా' సినిమాను ప్రేక్షకుల మధ్యలో కూర్చుని చూశాము. మంచి రెస్పాన్స్




వస్తోంది. కామెడీ సీన్స్‌కు ఊగిపోతూ నవ్వుతున్నారు. ఫ్యామిలీస్‌తో మీడియా మిత్రులు వచ్చి సినిమా చూశారు. మా దర్శకులు ఉదయ్ ప్రేక్షకులను ఎంటర్‌టైన్ చేసే సినిమాను రూపొందించారు. అన్ని మేజర్ క్యారెక్టర్స్‌కు ఆడియెన్స్ కనెక్ట్ అవుతున్నారు. డైరెక్టర్ ఉదయ్ శెట్టి మాట్లాడుతూ, 'గం..గం.. గణేశా' సినిమాకు థియేటర్స్‌లో క్లాప్స్, విజిల్స్ వినిపిస్తున్నాయి. ప్రేక్షకుల స్పందన చూస్తుంటే హ్యాపీగా ఉంది. ఇది పక్కా ఫ్యామిలీ ఎంటర్‌టైనర్. సినిమా ఇంటర్వెల్ ట్విస్ట్, చెక్‌పోస్ట్ సీన్, క్లైమాక్స్‌లో రివీల్ అయ్యే ట్విస్టులు మంచి రెస్పాన్స్ వస్తోంది. నిర్మాతవంశీ కారుమంచి మాట్లాడుతూ, 'గం..గం..గణేశా' సినిమా మంచి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ అనే రెస్పాన్స్ వస్తోంది. రివ్యూస్ కూడా చాలా పాజిటివ్‌గా ఉన్నాయి. వెన్నెల కిషోర్ ఆర్గాన్ డేవిడ్, ఇమ్మాన్యుయేల్ చేసిన శంకర్ క్యారెక్టర్ ఆడియెన్స్‌కు బాగా రీచ్ అయ్యింది. యాక్టర్‌కృష్ణచైతన్య మాట్లాడుతూ, 'గం..గం..గణేశా'తో మా ఉదయ్ ఫస్ట్ మూవీస్ హిట్ ఇచ్చారు. ఈ సినిమాలో ఆనంద్‌తో స్క్రీన్‌షేర్ చేసుకోవడం హ్యాపీగా ఉంది. ఆయన పర్ఫార్మెన్స్ అదిరిపోయింది. మా చిత్రానికి విజయాన్ని ఇచ్చిన ప్రేక్షకులకు కృతజ్ఞతలు అన్నారు. జబర్దస్త్ ఇమ్మాన్యుయేల్ మాట్లాడుతూ, మేము మూవీ స్టార్ట్ చేసేటప్పుడు ఆనంద్ అన్న నేను అనుకున్నాం. ఈ సినిమాకు కామెడీ వర్కవుట్ అయి ఫ్యామిలీస్ వస్తే మనం సక్సెస్ కొట్టినట్లే అని ఈ రోజు మాట నిజమైంది. హీరో ఆనందర్ దేవరకొండ మాట్లాడుతూ, 'గం..గం..గణేశా' సినిమాకు మీరు ఇస్తున్న రెస్పాన్స్, సపోర్ట్‌కు థ్యాంక్స్.

# ఎగ్జిట్ పోల్స్ చర్చల్లో పాల్గొంటాం

## భేటీ అనంతరం ఇండియా కూటమి నేతల నిర్ణయం, కౌంటింగ్ కేంద్రాల్లో జాగ్రత్తలపై చర్చలు

**న్యూఢిల్లీ, జూన్ 1:** ఎన్నికలనంతరం పోలింగ్ సరళిని సమీక్షించుకునేందుకు ఇండియా కూటమి నేతలందరూ సమావేశం అయ్యారు. ఇద్దరు ముగ్గురుమినహా కూటమి నేతలందరూ ఈ సమావేశంలో పాల్గొని కౌంటింగ్ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఎక్కువ చర్చించారు. ఓట్లలెక్కింపులో పార్టీపరంగా ఏర్పాట్లు ఫారమ్ 17సి, ఈవిఎంల పరంగా కూటమి పార్టీలనాయకులు కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని, శక్తివంచలేకుండా మనం పోరాడామనిప్రజలు మద్దతిచ్చారనే ధీమాతో ఉన్నట్లు నేతలు పలువురు పేర్కొన్నారు. ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే నివాసంలోజ రిగిన ఈ భేటీలో అస్వస్థతకు గురయినప్పటికీ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ హాజరయ్యారు. రాహుల్, ప్రియాంకలు కూడా పాల్గొన్న ఈ సమావేశంలో కూటమి నేతలు ఒకరిద్దరుమినహా అందరూ హాజరయ్యారు. శక్తివంచనలేకుండా పోరాటం



చేసామని, ప్రజలు మాకు మద్దతిచ్చారనే భావిస్తున్నట్లుఖర్గే పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో తమ కూటమికి 295కిపైగా సీట్లు వస్తాయని ఆయన విశ్వాసం వ్యక్తచేస్తూ సమావేశం తర్వాత సోషల్‌మీడియాలో ట్వీట్‌చేసారు. అలాగే కూటమిపై అనవసర ఊహాగానాలకు తావు లేకుండా ఎగ్జిట్‌పోల్స్‌పై జరిగే చర్చల్లోకూడా పాల్గొనాలని కూటమి భేటీలో నిర్ణయించారు. తమ ప్రత్యర్థులు అనవసరంగా కించపరిచే వ్యాఖ్యలకు తావీయకూడదన్న లక్ష్యంతోనే కూటమి నేతలు భాగస్వామ్య పార్టీలు కూడి ఎగ్జిట్‌పోల్ చర్చల్లో పాల్గొనాలని నిర్ణయించారు.

సమావేశానికి కాంగ్రెస్ కార్యదర్శి కెసివేణు గోపాల్, ఎన్సీపీ అధినేత శరద్‌పవార్; ఎస్పీ అధినేత అఖిలేష్‌యాదవ్, ఆర్జేడి అధినేత తేజస్వియాదవ్, అనిల్‌దేశాయ్, సిపిఎంనుంచి సీతారామ్ ఏచూరి, ఆప్ ఢిల్లీ సిఎం అరవింద్‌కేజ్రీవాల్,పంజాబ్‌సీఎం భగవంత్‌మాన్, సంజయ్‌సింగ్; రాఘవ్‌చడ్డా, కల్పానాసోరెన్; చంపై సోరెన్, టిఆర్‌బాలు, ఫరూక్ అబ్దుల్లా, డి.రాజా, ముకేష్ సహాని తదితరులు పాల్గొన్నారు. చివరిదశ ఎన్నికలు ఉన్నందున తాను హాజరుకావడంలేదని పశ్చిమబెంగాల్ సీఎం మమతా బెనర్జీ సమాచారం ఇచ్చారు. అలాగే తమిళనాడు సీఎం డిఎంకె అధినేత ఎంకె స్టాలిన్‌కూడా ముందుగా ఏర్పాటయిన కార్యక్రమాల కారణంగా రాలేకపోతున్నట్లు తెలిపారు. పార్టీనాయకులు టిఆర్‌బాలు వచ్చారు. వ్యక్తిగత కారణాలపై పిడిపి చీఫ్ మెహబూబా ముఫ్తీకూడా ఈ భేటీలో పాల్గొనలేదు.



### భారీగా డ్రగ్స్ పట్టివేత

**గాంధీనగర్, జూన్ 1:** గుజరాత్ రాష్ట్రంలో భారీగా డ్రగ్స్ పట్టుబడ్డాయి. అహ్మదాబాద్‌లో విదేశాల నుంచి వచ్చిన వారి నుంచి సుమారు రూ.కోటికి పైగా విలువైన డ్రగ్స్ కస్టమ్ అధికారులు శనివారం స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసుకు సంబంధించిన ఒకరిని అదుపులోకి తీసుకున్నారు. వివరాల్లోకి వెళితే అహ్మదాబాద్ క్రైమ్ బ్రాంచ్ తోపాటు కస్టమ్స్,ఎక్సైజ్ శాఖ అధికారులు సంయుక్తంగా ఆపరేషన్ చేపట్టారు. ఈ ఆపరేషన్‌లో అమెరికా, కెనడా, థాయ్‌లాండ్ నుంచి వచ్చిన వారివద్ద నుంచి 1.15కోట్ల విలువైన హైబ్రిడ్, సింథటిక్ గంజాయి పొట్లాలను అధికారులను స్వాధీనం చేసుకున్నారు. వీటిని చిన్నారుల ఆట బొమ్మలు, చాక్లెట్లు, లంచ్‌బాక్స్‌లు, క్యాండీ విటమిన్‌లలో దాచి అక్రమంగా తరలిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. ఈ కేసుకు సంబంధించిన ఓ విదేశీయుడిని అదుపులోకి తీసున్నట్లు అధికారులు వెల్లడించారు.

## రెండు బస్సులు ఢీ: ముగ్గురు మృతి, 40 మందికి గాయాలు

**మోదాసా(గుజరాత్), జూన్ 1:** ప్రభుత్వ రవాణా సర్వీసుల్లోని బస్సు ఒకటి మోటారుబైక్‌ను ఢీకొని తర్వాత వెంటనే మరో ప్రైవేటు బస్సుకు ఢీకొనడంతో కనీసంముగ్గురుచనిపోగా మరో 40 మందికి తీవ్ర గాయాలయ్యాయి. గుజరాత్‌లోని ఆర్వాల్లి జిల్లాలో శనివారం ఈప్రమాదం జరిగింది. శనివారం ఉదయం 11 గంటలకు సకారియా గ్రామం వద్ద రాష్ట్ర హైవేపై ఈప్రమాదం జరిగింది. ట్రాన్స్‌పోర్టుబస్సు ముందుగా ఒక మోటార్ బైక్‌ను ఢీకొట్టింది. బస్సు డ్రైవర్‌కు స్టీరింగ్ కంట్రోలు తప్పిందని అందుకే ఈప్రమాదం జరిగిందని చెపుతున్నారు. దీనితో బస్సు రోడ్డుమీద ఉన్న డివైడర్‌ను ఢీకొని అటుగా వస్తున్న లగ్జరీ బస్సును ఢీకొట్టింది. వదోదర



నుంచి సాప్లీకి ప్రయాణీకులతో వెళుతున్న బస్సు ఒడిశాలోని పూరి జగన్నాథుని దర్శించుకుని తిరుగు ప్రయాణంలో శాప్లీకి వెళుతోంది. ఈ ప్రమాదంలో ముగ్గురు వ్యక్తులుచనిపోగా 40 మందికిపైగాప్రయాణీకులు గాయాలపాలయ్యారని ఎస్ఐ అజయ్‌సింగ్ రాథోడ్ చెప్పారు. మోటారు బైక్‌పైవస్తున్న ఇద్దరు బస్సులో ఒక ప్రయాణీకుడు చనిపోయారు. రెండు బస్సులనుంచి గాయాలపాలయిన వారిని సమీపంలో ఉన్న హిమత్‌నగర్ ఆసుపత్రికి తరలించారు. సబర్‌కాంతజిల్లాలోని ఇతర ఆసుపత్రులకు కూడా క్షతగాత్రులను తరలించారు. ప్రస్తుతం మోదాసాలోని ప్రభుత్వ ఆసుపత్రిలో మరికొంత మందికి చికిత్స అందిస్తున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాథోడ్ తెలిపారు.

## నేడు మళ్లీ జైలుకు కేజ్రీవాల్, బెయిల్‌పై 5న కోర్టు నిర్ణయం

**న్యూఢిల్లీ, జూన్1:** మద్యం కుంభకోణానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో బెయిల్ విషయంలో ఆప్ అధినేత, ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్‌కు ఊరట దక్కలేదు. ఆయన మధ్యంతర బెయిల్ పిటిషన్‌పై ఢిల్లీ కోర్టు జూన్ 5న నిర్ణయం తీసుకోనుంది. ఆ రోజు తీర్పు వెలువరించనుంది. దీంతో కేజ్రీవాల్ రేపు జైలు అధికారుల ముందు లొంగిపోవాల్సి ఉంది. మద్యం కుంభకోణం కేసులో మనీలాండరింగ్ ఆరోపణలపై మార్చి 21న కేజ్రీవాల్‌ను ఇడి అధికారులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే. తన అరెస్టును సవాల్ చేస్తూ కేజ్రీవాల్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దానిపై విచారణ ఆలస్యమవుతుండటంతో ఎన్నికల్లో ప్రచారం కోసం చేసిన అభ్యర్థనను అంగీకరిస్తూ కోర్టు షరతులతో కూడిన మధ్యంతర బెయిల్ ఇచ్చింది. జూన్ 2న తిరిగి జైలుకు వెళ్లాలని ఆదేశించింది. నేటితో ఆ బెయిల్ గడువు ముగిసింది. ఈ నేపథ్యంలోనే బరువు తగ్గడం, కిడ్నీ సమస్యలకు సంబంధించి వైద్య పరీక్షలు చేయించుకోవడానికి మధ్యంతర బెయిల్‌ను మరో ఏడు రోజులపాటు పొడిగించాలని కేజ్రీవాల్ ఢిల్లీ కోర్టును ఆశ్రయించారు. దానిపై ఈ రోజు విచారణ జరిగింది. విచారణ సమయంలో కేజ్రీవాల్‌కు ఇడి బెయిల్ వ్యతిరేకించింది. ఆయన వాస్తవాలను తొక్కిపెట్టి, తన ఆరోగ్యంతో సహా పలు విషయాల్లో తప్పుడు



ప్రకటనలు చేశారని దర్యాప్తు సంస్థలు తరఫు న్యాయవాది కోర్టుకు వెల్లడించారు. ఆరోగ్య కారణాలతో బెయిల్ ఇవ్వాలని సిఎం తరఫు న్యాయవాది కోరారు. ఇరుపక్షాల వాదనలు విన్న కోర్టు తీర్పును జూన్ 5కు వాయిదా వేసింది.

## సల్మాన్‌పై లారెన్స్ బిష్ణోయ్ ట్రిగ్గర్.. పాక్ నుంచి ఎకె 47 తుపాకులు!

**ముంబయి, జూన్1:** ఈ యేడాది ఏప్రిల్‌లో బాలీవుడ్ అగ్ర కథానాయకుడు సల్మాన్‌ఖాన్ ఇంటి వద్ద కాల్పుల ఘటన కలకలం సృష్టించిన సంగతి తెలిసిందే. ఇది ట్రైలర్ మాత్రమే. ముందుంది అసలు సినిమా అంటూ గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయ్‌సోదరుడు అన్మోల్ పోస్టు పెట్టాడు. తాజా పరిణామాలు చూస్తుంటే ఆ వార్నింగ్ నిజమేననిపిస్తోంది. గత కొంతకాలంగా సల్మాన్‌ను టార్గెట్ చేసిన బిష్ణోయ్ గ్యాంగ్ పక్కా ప్లాన్‌తో నటుడి హత్యకు కుట్రలు పన్నుతున్నట్లు తెలిసింది. ఇందుకోసం పాక్ నుంచి ఆయుధాలను తెప్పించింది కూడా. మరోవైపు అతడి కదలికలను ఎప్పటికప్పుడు చేరవేసేందుకు 15, 20 మంది నిత్యం రెక్కీ నిర్వహిస్తున్నట్లు పోలీసు వర్గాలు వెల్లడించాయి. బాంద్రాలో నటుడి ఇంటి వద్ద కాల్పుల కేసులో దర్యాప్తు చేపట్టిన ముంబయి పోలీసులకు మరో హత్య కుట్ర గురించి తెలిసింది. సల్మాన్ కారుపై ఎకె47



తుపాకులతో దాడి చేసేందుకు బిష్ణోయ్‌గ్యాంగ్ ప్లాన్ చేసినట్లు నిఘా వర్గాల నుంచి సమాచారం అందింది. ఇందుకోసం ఈ గ్యాంగ్ పాకిస్తాన్‌కు చెందిన ఓ ఆయుధాల సప్లయిర్ నుంచి తుపాకులు కొనుగోలు చేసినట్లు పోలీస్ వర్గాల సమాచారం. ఎకె 47, ఎం16,ఎకె 92 తుపాకులు, హై కాలిబర్ ఆయుధాలను తెప్పించినట్లు తెలుస్తోంది. వీటితో సల్మాన్‌ఖాన్ కారును చుట్టుముట్టి కాల్పులు జరపడం లేదా పన్వేల్‌లోని ఆయన ఫామ్‌హౌస్‌లోకి దూసుకెళ్లి భీభత్సం సృష్టించాలని నిందితులు పథకం రచించినట్లు సదరు వర్గాలు పేర్కొన్నారు. ఈ కుట్రకు సంబంధించి తాజాగా బిష్ణోయ్ గ్యాంగ్‌కు చెందిన నలుగురు వ్యక్తులను నవీ ముంబయి పోలీసులు అరెస్టు చేశారు. గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయ్, అతడి సోదరుడు అన్మోల్, మరో గ్యాంగ్‌స్టర్ గోల్డీబ్రార్ సహా 17 మందిపై పోలీసులు కేసు నమోదు చేశారు. అయితే ఈ ఏడాది ఫిబ్రవరి నుంచి పన్వేల్‌లోని నటుడి ఫామ్‌హౌస్ పరిసర ప్రాంతాల్లో బిష్ణోయ్ గ్యాంగ్‌కు చెందిన 15,20 మంది రెక్కీ నిర్వహిస్తున్నట్లు సమాచారం. రాజస్థాన్‌లో కృష్ణజింకలను వేటాడి చంపిన కేసులో సల్మాన్‌ఖాన్ పేరు బయటకు వచ్చిన నాటి నుంచి బిష్ణోయ్ గ్యాంగ్ నటుడిని టార్గెట్ చేసింది. ఇటీవలి కాలంలో తమ ప్రణాళికలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ వస్తోంది. కెనడా కేంద్రంగా ఈ కుట్రలు జరుగుతున్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు.

### పరువునష్టం కేసులో కర్ణాటక సిఎం సిద్ధరామయ్య, డికె శివకుమార్‌లకు బెయిల్



**బెంగళూరు, జూన్1:** ప్రజాప్రతినిధుల కోర్టులో కర్ణాటక సిఎం సిద్ధరామయ్య, డిప్యూటీ సిఎం శివకుమార్‌లకు ఊరట లభించింది. బిజెపి ప్రధాన కార్యదర్శి కేశవప్రసాద్ దాఖలు చేసిన పరువు నష్టం కేసుకు సంబంధించి వీళ్లిద్దరికి ప్రత్యేక ఎంపి, ఎమ్మెల్యే కోర్టు శనివారం బెయిల్ మంజూరు చేసింది. కాగా గత బిజెపి ప్రభుత్వం అన్ని పనుల్లో 40 శాతం కమిషన్ వసూలు చేసిందని ఆరోపిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం పేపర్లలో ప్రకటనలు ఇచ్చింది. 40 శాతం కమిషన్ ప్రభుత్వం పేర్కొంటూ పూర్తి పేజీ ప్రకటన ప్రచురించింది. వివిధపనుల కోసం గత సర్కార్ అవినీతిరేటు కార్డులు నిర్ణయించిందంటూ ఆరోపిస్తూ పోస్టర్లను కూడా ముద్రించింది. అయితే అప్పటి ముఖ్యమంత్రి బసవరాజ్ బొమ్మై సహా తమ పార్టీ నేతలపై కాంగ్రెస్ నేతలు తప్పుడు ప్రకటనలు ఇస్తున్నారని బిజెపి ఆరోపించింది. ఈ మేరకు సిద్ధరామయ్య, శివకుమార్‌తోపాటు రాహుల్‌గాంధీలపై బిజెపి ఎమ్మెల్సీ, ప్రధాన కార్యదర్శి కేశవ్‌ప్రసాద్ కోర్టులో పరువునష్టం దావా వేశారు. ఈ కేసుపై నేడు విచారణ సందర్భంగా సిద్ధరామయ్య, శివకుమార్ 42వ అదనపు చీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ ఎదుట వ్యక్తిగతంగా హాజరయ్యారు. అనంతరం సిద్ధరామయ్య, శివకుమార్‌లకు బెయిల్ మంజూరు చేస్తున్నట్లు ప్రకటించింది.

## లైంగిక దౌర్జన్యం కేసు.. పరారీలో ప్రజ్వల్ రేవణ్ణ తల్లి!

**బెంగళూరు, జూన్1:** దేశవ్యాప్తంగా కలకలం రేపిన హాసన అశ్లీల వీడియో, కిడ్నాప్ కేసుల్లో సిట్ దర్యాప్తు కొనసాగుతోంది. మహిళలపై లైంగిక దౌర్జన్యం, బ్లాక్‌మెయిల్ ఆరోపణలతో హాసన ఎంపి ప్రజ్వల్ రేవన్నను పోలీసులు అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. ఈ వ్యవహారంలో ప్రజ్వల్ తల్లి భవానీ రేవన్న పైనా ఆరోపణలు వచ్చాయి. దీంతో విచారించేందుకు పోలీసులు ఇంటికి వెళ్లగా ఆమె అందుబాటులో లేరు. ప్రస్తుతం ఆమె పరారీలో ఉన్నట్లు తెలుస్తోంది. రేవన్న ఇంటి పనిమనిషి కిడ్నాప్ ఘటనలో భర్త రేవన్నతో పాటు భవానీకి కూడా సంబంధం ఉన్నట్లు ఆరోపణలు వచ్చాయి. దీంతో విచారించేందుకు సిట్ అధికారులు ఆమెకు నోటీసులు పంపారు. శనివారం ఇంటికి వచ్చి



ప్రశ్నిస్తామని అందులో పేర్కొన్నారు. నేడు ఆమెను అరెస్టు చేసే అవకాశం ఉందని ఊహాగానాలు వినిపించాయి. ఈ క్రమంలోనే నేటి ఉదయం సిట్ అధికారులు హొళెనరసి పురలోని ఆమె నివాసానికి వెళ్లగా భవానీ అక్కడ కనిపించలేదు. ఫోన్ చేయగా స్విచ్ఛాఫ్ వస్తున్నట్లు అధికారిక వర్గాలు వెల్లడించాయి. ఈ కేసులో ఆమె ముందస్తు బెయిల్ కోసం దరఖాస్తు చేసుకోగా న్యాయస్థానం తిరస్కరించింది. కర్ణాటక హాసనలో లోక్‌సభ ఎన్నికలు జరిగిన మరుసటి రోజే ఈ అశ్లీల వీడియోల వ్యవహారం బయటికొచ్చింది. అప్పటికే ప్రజ్వల్ రేవన్న విదేశాలకు వెళ్లిపోయారు. ఆయన తండ్రి రేవన్నపైనా ఆరోపణలు రావడంతో పోలీసులు అరెస్టు చేశారు. ఆ తర్వాత ఆయన బెయిల్‌పై విడుదలయ్యారు. ఈ వివాదం దేశవ్యాప్తంగా తీవ్ర దుమారం రేపడంతో ప్రజ్వల్ లొంగిపోవాలని ఆయన తాత, మాజీ ప్రధాని దేవెగౌడ సహా కుటుంబసభ్యులు హెచ్చరించారు. ఈ క్రమంలోనే బెంగుళూరు చేరిన హాసన ఎంపిని అధికారులు ఎయిర్‌పోర్టులోనే అరెస్టు చేశారు. అనంతరం కోర్టులో హాజరుపరచగా ఈ నెల 6 వరకు సిట్ కస్టడీకి అప్పగించారు.

## పిఒకె విదేశీ భూభాగం.. హైకోర్టులో అంగీకరించిన పాకిస్థాన్ ప్రభుత్వం




**న్యూఢిల్లీ /ఇస్లామాబాద్, జూన్ 1:** పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్ (పిఒకె) విదేశీ భూభాగమని పాకిస్థాన్ అంగీకరించింది. ఆ దేశంలోని హైకోర్టుకు ఈ విషయాన్ని స్పష్టం చేసింది. పిఒకెకు చెందిన కవి, జర్నలిస్ట్ అహ్మద్ ఫర్హాద్ షా కిడ్నాప్ కేసులో కోర్టుకు ఈ మేరకు తెలిపింది. అహ్మద్ ఫర్హాద్ షా పలు నిరసనల్లో పాల్గొన్నారు. పిఒకెపై పాకిస్థాన్ ప్రభుత్వం పెత్తనం, ఆ దేశ ఆర్మీ మోహరింపునకు వ్యతిరేకంగా పలు ఉద్యమాల్లో ఆయన గళమెత్తారు. ఈ నేపథ్యంలో ఆయనపై కేసులు కావడంతో మే 15న ఇంటి ధీర్కోట్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కాగా, పాకిస్థాన్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ తన భర్తను కిడ్నాప్ చేసిందని అహ్మద్ హర్హాద్ షా భార్య ఆరోపించారు. ఇస్లామాబాద్ హైకోర్టును ఆమె ఆశ్రయించారు. దీంతో ఫర్హాద్‌షాను కోర్టులో ప్రవేశపెట్టాలని న్యాయమూర్తి మోహ్సిన్ అక్తర్ కయానీ ఆదేశించారు. మరోవైపు పాకిస్థాన్ అదనపు అటార్నీ జనరల్ శుక్రవారం ప్రభుత్వం తరఫున కోర్టులో వాదించారు. పిఒకెలోని పోలీసు కస్టడీలో ఫర్హాద్ ఉన్నట్లు కోర్టుకు తెలిపారు. సొంత రాజ్యాంగం, సొంత కోర్టులున్న పిఒకె విదేశీ భూభాగమని చెప్పారు. దీనిపై పాకిస్థాన్‌కు ఎలాంటి అధికార పరిధి లేదని ఆయన అన్నారు. పిఒకెలో పాకిస్థాన్ కోర్టుల తీర్పులను విదేశీ కోర్టుల తీర్పులుగా పరిగణిస్తారని అన్నారు. ఈ నేపథ్యంలో అహ్మద్ ఫర్హాద్ షాను ఇస్లామాబాద్ హైకోర్టు ముందు హాజరుపరచలేమని కోర్టుకు వెల్లడించారు. కాగా, పాకిస్థాన్ అదనపు అటార్నీ జనరల్ వాదనలపై ఇస్లామాబాద్ హైకోర్టు న్యాయమూర్తి మోహ్సిన్ అక్తర్ కయానీ మండిపడ్డారు. పిఒకె విదేశీ భూభాగమైతే పాకిస్థాన్ సైన్యం, పాకిస్థానీ రేంజర్లు ఆ భూమిలోకి ఎలా ప్రవేశించారని ఆయన ప్రశ్నించారు. పాకిస్థాన్ గూఢచార సంస్థలు పిఒకె ప్రజలను బలవంతంగా అపహరించే పద్ధతిని కొనసాగిస్తున్నాయని న్యాయమూర్తి కయానీ విమర్శించినట్లు పాక్ మీడియా సంస్థలు పేర్కొన్నాయి. అయితే పిఒకె తమ అంతర్భాగమని ఎప్పటి నుంచో భారత్ చెబుతోంది.

# 'పోల్' పదనిసలు



పశ్చిమబెంగాల్‌లోని చివరి విడత పోలింగ్ సందర్భంగా సందేశ్‌ఖాళీ నార్త్ 24పరగణాస్ జిల్లాలో జరిగిన ఘర్షణలో గాయపడిన వ్యక్తిని ఆసుపత్రికి తరలిస్తున్న దృశ్యం, సౌత్ 24 పరగణాస్‌జిల్లాలోని కుల్‌తాళి వద్ద పోలింగ్ సామాగ్రిని చెరువులో వేసిన దృశ్యం

### ఓటేసిన పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ!

**కొల్‌కత్తా,జూన్1:** పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ లోక్‌సభ ఎన్నికల్లో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. కోల్‌కత్తాలోని ఓపోలింగ్ బూత్‌లో ఆమె ఓటు వేశారు. ఓటు వేయడానికి ముందు పోలింగ్ కేంద్రం ఆవరణలో ఉన్న జవానుతో మమత ముచ్చటించారు. అనంతరం పోలింగ్ బూత్‌కు వెళ్లి ఆమె ఓటువేశారు. ఆ తర్వాత బయటికి వచ్చి ప్రజలకు విక్టరీ సింబల్ చూపించారు. లోక్‌సభ ఏడవ, చివరి విడత పోలింగ్‌లో భాగంగా ఇవాళ పశ్చిమ బెంగాల్‌లోని 9లోక్‌సభ నియోజకవర్గాలకు పోలింగ్ జరుగుతుంది. జూన్ 4న లోక్‌సభ ఎన్నికల ఫలితాలు వెల్లడి కానున్నాయి.



### బిజెపికి 200 సీట్లు కూడా రావు!



**కొల్‌కతా, జూన్ 1:** ఈ లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ 150 -200 సీట్లు కూడా రావని అలనాటి బాలీవుడ్ నటుడు, అసన్‌సోల్ నియోజకవర్గం తృణమూల్ కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి శత్రుఘ్నసిన్హా జోష్యం చెప్పారు. ఈసారి గెలుపు ఇండియా కూటమిదేనని ధీమా వ్యక్తం చేశారు. ఈలోక్‌సభ ఎన్నికల్లో మోడీకి న్యాయానికి మధ్యపోరు జరుగుతోందన్నారు. ప్రధాని మోడీ గడిచిన రెండు లోక్‌సభ ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఎన్నో హామీలు ఇచ్చారని, కానీ వాటిలో ఏ ఒక్క హామీని కూడా నేరవేర్చలేదని శత్రుఘ్నసిన్హా విమర్శించారు. దాంతో మోడీ క్రెడిబిలిటీని కోల్పోయారని అన్నారు. ఈ ఎన్నికల్లో బీజేపీ 200 కంటే ఎక్కువ సీట్లు వచ్చే అవకాశమే లేదని వ్యాఖ్యానించారు.

### ఝార్ఖండ్‌లో 92 ఏళ్లలో తొలిసారి ఓటు వేసిన వృద్ధుడు!

**రాంచీ, జూన్1:** ప్రజాస్వామ్యంలో ఓటు ఎంతో విలువైంది. కానీ తనకు 92 ఏళ్లు వచ్చే వరకు అసలు పోలింగ్ కేంద్రం వైపు చూడని ఓ వ్యక్తి ఎట్టకేలకు జీవితంలో తొలిసారి ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఆయనే ఝార్ఖండ్‌లోని సాహిబ్‌గంజ్‌కు చెందిన ఖలీల్ అన్సారీ. దృష్టిలోపంతో బాధపడుతున్న ఆయన రాజ్‌మహల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధి మండ్రోలోని పదో నెంబరు పోలింగ్ కేంద్రంలో ఓటు వేశారు. ఈ యేడాది ఏప్రిల్‌లో మండ్రో పోలింగ్ కేంద్రాల్లో రాష్ట్ర ఎన్నికల అధికారులు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలోనే ఖలీల్ అన్సారీ తనకు ఓటు లేదని, ఇప్పటివరకు అసలు ఓటే వేయలేదని తెలిపారు. దీంతో వెంటనే ఆయన పేరును ఓటరు జాబితాలో చేర్చాలని జార్ఖండ్ ఎన్నికల ముఖ్య అధికారి రవికుమార్ ఆదేశించారు. ఈ క్రమంలోనే జిల్లా అధికారులు అన్సారీ వివరాలు నమోదు చేసుకున్నారు. మొట్టమొదటిసారి ఓటు హక్కును వినియోగించుకున్నందుకు చాలా సంతోషంగా ఉంది అని ఓటేసిన అనంతరం అన్సారీ తెలిపారు. ఇదిలా ఉండగా జార్ఖండ్‌లో మొత్తం 14 లోక్‌సభ స్థానాలు ఉన్నాయి. చివరిదశలో భాగంగా శనివారం మూడు పార్లమెంట్ నియోజకవర్గాల్లో పోలింగ్ కొసాగుతోంది. మధ్యాహ్నం ఒంటిగంట వరకు మూడుచోట్ల కలిపి 46.80 శాతం ఓటింగ్ నమోదైంది.



### ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన పోలింగ్ స్టేషన్‌లో ఓటింగ్




**సిమ్లా, జూన్1:** ప్రజాస్వామ్య పండుగగా అభివర్ణించే సార్వత్రిక ఎన్నికలు ముగింపు దశకు చేరుకున్నాయి. ఎన్నికల్లో ప్రతి ఒక్క ఓటరును భాగస్వామిని చేసేందుకు కేంద్ర ఎన్నికల సంఘం కృషి చేస్తోంది. అందుకోసం మారుమూల గ్రామాల నుంచి అత్యంత ఎత్తైన ప్రాంతాల్లో కూడా పోలింగ్ కేంద్రాలను అందుబాటులో ఉంచుతోంది. ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన పోలింగ్ స్టేషన్ లోనూ నేడు ఓటింగ్ జరుగుతోంది. ఈ పోలింగ్ బూత్ హిమాచల్‌ప్రదేశ్‌లో ఉంది. హిమాలయ కొండల్లో సుమారు 15,256 అడుగుల ఎత్తులో ఉన్న చిన్న గ్రామం తాషిగంగ్. ఇది భారత్, చైనా వాస్తవాధీనరేఖ సమీపంలో ఉంది. ఇక్కడి పోలింగ్ స్టేషన్ ప్రపంచంలోనే అత్యంత ఎత్తైనదిగా గుర్తింపు పొందింది. మండి నియోజకవర్గం, స్పితి లోయ ప్రాంతం ప్రజలు ఇక్కడ ఓటు వేస్తున్నారు. నేటి ఉదయం హిమాలయాల్లోని ఒడిదొడుకులను దాటుకుని పోలింగ్ సిబ్బంది ఈ ప్రాంతానికి చేరుకున్నారు. పోలింగ్ బూత్‌ను అందంగా ముస్తాబుచేసి ఓటర్లకు స్వాగతం అని రాసి ఉన్న ఫొటోలు సోషల్‌మీడియాలో వైరల్‌గా మారాయి. 2019లో జరిగిన ఎన్నికల్లో ఇక్కడ రికార్డు స్థాయిలో ఓటింగ్ నమోదైంది. ప్రస్తుతం ఈ ప్రాంతంలో నాలుగోసారి ఎన్నికలు జరుగుతున్నాయి. మండి నియోజకవర్గం నుంచి బిజెపి తరఫున బాలీవుడ్ నటి కంగనా రనౌత్, కాంగ్రెస్ నుంచి విక్రమాదిత్య సింగ్ బరిలోకి దిగిన విషయం తెలిసిందే.

### పుట్టెడు దుఃఖంలోనూ.. 'ఓట్లు బాధ్యత మరవలేదు!



**పాట్నా, జూన్ 1:** ఇంటికి పెద్దదిక్కు కన్నుమూసినా.. ఓటు హక్కును మరువలేదు. బీహార్‌లోని ఓ కుటుంబం ఓటు బాధ్యతను నిర్వర్తించాకే అంత్యక్రియలు నిర్వహించింది. ఓటు అంటే బాధ్యత. ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్వర్తించాలని పుట్టెడు దుఃఖంలో ఉన్న ఓ కుటుంబం నిరూపించింది. ఇంటి పెద్ద కన్నుమూసినా.. ఓటు వేశాకే అంత్యక్రియలకు సిద్ధమైంది. బాధ్యతను మరవని ఆ కుటుంబం ఎంతోమంది ఆదర్శంగా నిలిచింది. అసలేం జరిగిందంటే. సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా బీహార్‌లో నేడు పోలింగ్ కొనసాగుతోంది. ఈ క్రమంలోనే జెహనాబాద్ నియోజకవర్గంలోని దేవ్‌కురి గ్రామంలో ఓ కుటుంబంలో విషాదం చోటుచేసుకుంది. ఒకవైపు ఎన్నికల పండగ జరుగుతుండగా మరోవైపు మిథిలేశ్ యాదవ్ తల్లి (80ఏళ్లు) ప్రాణాలు కోల్పోయింది. ఇంటి పెద్దను కోల్పోయి దుఃఖంలోఉన్న ఆ కుటుంబ తమ బాధ్యతను మరవలేదు. దీంతో కుటుంబసభ్యులంతా ఒక నిర్ణయానికి వచ్చారు. ఓటు హక్కును వినియోగించు కున్నాకే ఆమె అంత్యక్రియుల నిర్వహించా లనుకున్నారు. వారు తీసుకున్న ఈ నిర్ణయం ఎంతో మందికి ప్రజాస్వామ్య ప్రాధాన్యాన్ని తెలియజేసిందనటంలో అతిశయోక్తి లేదు. కాగా..చివరి విడతలో భాగంగా 57లోక్‌సభ స్థానాలకు పోలింగ్ కొనసాగింది. బీహార్‌లోని ఎనిమిది స్థానాలకు శనివారం ఓటింగ్ పూర్తయింది.

# వరల్డ్ కప్‌లో యువ ఆటగాళ్ల హవా




## ఈ ప్లేయర్లపైనే స్పెషల్ ఫోకస్

**న్యూఢిల్లీ:** ఐసిసి టి-20 వరల్డ్ కప్-2024 మరికొద్ది గంటల్లో ప్రారంభమవుతోంది. ఈ టోర్నీలో యంగ్ ప్లేయర్ల హవా కనిపించనుంది. ఈ ప్రపంచ కప్‌లో పాల్గొనే ఆయా దేశాల్లోని పలువురు యువ ఆటగాళ్లపై ప్రత్యేక దృష్టి ఉండనుంది. ఈ విధంగానే ఇప్పటి వరకూ జరిగిన టి20 వరల్డ్ కప్ 8 ఎడిషన్లలో పలువురు యువ ప్లేయర్లు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్నారు. అటువంటి వారిలో ఇప్పటి స్టార్ ఆటగాళ్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, బాబర్ అజామ్, కర్లోస్ బ్రాత్ వంటి వారు ఉన్నారు. ఇలా ప్రతీ ఎడిషన్లలో ఆయా దేశాల జట్ల నుండి పాల్గొనే యంగ్ ఆటగాళ్లు ప్రపంచానికి పరిచయం కావడంతో ఇప్పుడు అందరి చూపు వారిపైనే ఉంది. అటువంటి వారిలో టీమిండియాకు చెందిన యశస్వీ జైస్వాల్ ఒకడు. ఈ 21 ఏళ్ల యంగ్ బ్యాటర్ తన కెరీర్‌లో తొలి టి20 ప్రపంచ కప్ కోసం భారత జట్టు తరపున ఆడనున్నాడు. టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మతో ఇన్నింగ్స్ ఓపెనింగ్ చేసే అవకాశం దాదాపు జైస్వాల్‌కే దక్కే అవకాశం ఉంది. గత ఏడాది ఐపిఎల్‌లో రాణించిన జైశ్వాల్‌కు టీమిండియా తరపున అరంగేట్రం చేసే ఛాన్స్ వచ్చింది. దీంతో అంతర్జాతీయ టి20ల్లో 16 ఇన్నింగ్స్‌లో 502 పరుగులు చేశాడు. కాగా ఐపిఎల్-2024లోనూ 435 పరుగులతో అదరగొట్టిన ఈ యువ ప్లేయర్ ప్రపంచ కప్‌లోనూ రాణిస్తే భారత్‌కు మంచి ఆరంభాలు దక్కుతాని క్రీడాభిమానుల అభిప్రాయం. ఇక 25 ఏండ్ల ఇంగ్లండ్ ఆల్ రౌండర్ విల్ జాక్స్ ఒక్కసారి క్రీజులో కుదురు కుంటే విధ్వంసం సృష్టించగలడు. ఇటీవల ముగిసిన ఐపిఎల్ 2024లో గుజరాత్‌తో మ్యాచ్‌లో సాధించిన సెంచరీయే అందుకు ఉదాహరణగా చెప్పుకోవచ్చు. రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరుకు ప్రాతినిధ్యం వహించిన జాక్స్ ఈ మ్యాచ్‌లో 50 నుండి 100 పరుగుల మార్క్ అందుకోవడానికి కేవలం 10 బంతులు మాత్రమే తీసుకున్నాడు. దీంతో ఒక్కసారిగా జాక్స్ పైనే అందరి దృష్టి పడింది. ఈ వరల్డ్ కప్‌లోనూ ఇంగ్లండ్ ఈ యంగ్ ఆల్ రౌండర్ మీదే ఆశలు పెట్టుకుంది. అలాగే మరో దక్షిణాఫ్రికా యంగ్ ప్లేయర్ స్టబ్స్ అంతర్జాతీయ క్రికెట్‌లో పెద్దగా ఇంపాక్ట్ చూపలేదు. అయితే తాజాగా ముసిగిన ఐపిఎల్‌లో మాత్రం స్టబ్స్ ఢిల్లీ క్యాపిటల్స్‌కు మిడిలార్డర్‌లో బలంగా నిలిచాడు. 13 ఇన్నింగ్స్‌లో 378 పరుగులు చేసి తన సత్తా ఏంటో చూపించాడు. దీంతో దక్షిణాఫ్రికా ఈ యువ ప్లేయర్‌ను ప్రపంచ కప్‌కు ఎంపికచేసింది. ఇక ఐపిఎల్ ఫామ్ కొనసాగిస్తే సఫారీలకు ఛేజింగ్‌లో కీలక ప్లేయర్‌గా మారే అవకాశం ఉంది. ఆస్ట్రేలియా యూత్ ప్లేయర్ గ్రీన్ ఇప్పటి వరకూ అంతర్జాతీయంగా టి20లో పెద్దగా రాణించ లేదు. కానీ ఐపిఎల్-2024లో రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు తరపున ఆడిన గ్రీన్ 255 పరుగులు చేసి అందరి దృష్టి ఆకర్షించాడు. దూకుడైన బ్యాటింగ్‌తో పాటు, బౌలింగ్ చేయగల సత్తా, నైపుణ్యం ఉండటం గ్రీన్‌కు కలిసొచ్చే అంశం. ఈ కారణంగానే గ్రీన్ ఆస్ట్రేలియా జట్టుకు ప్రపంచ కప్ టోర్నీకి ఎంపికయ్యాడు. ఒక వేళ తుది జట్టులోస్థానం దక్కితే పవర్ ప్లేలో గ్రీన్ ఇంపాక్ట్ చూపించే ఛాన్స్ ఉంది.




## దక్షిణాఫ్రికాతో టీమిండియా ఢీ

### సిరీస్ మ్యాచ్‌లకై భారత్ మహిళా జట్టు ఎంపిక

### ఈ నెల 16 నుండి జులై 9 వరకూ బెంగళూరు, చెన్నైలో మ్యాచ్‌లు

**న్యూఢిల్లీ:** దక్షిణాఫ్రికాతో ఆల్ ఫార్మాట్ సిరీస్ మ్యాచ్‌ల కోసం భారత్ మహిళా జట్టును భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు ఎంపిక చేసింది. ఈ నెల 16వ తేదీ నుండి ప్రారంభమై జూలై 9వ తేదీతో ముగియనున్నాయి. వన్ డే మూడు సిరీస్‌లు జూన్ 16, 19, 23 తేదీల్లో బెంగుళూరులోను, 28న చెన్నైలో ఒకే టెస్ట్ మ్యాచ్, జూలై 5, 7, 9 తేదీల్లో టీ 20 మూడు సిరీస్‌ల మ్యాచ్‌లు చెన్నైలో జరగనున్నాయి. ఈ మేరకు జట్టు వివరాలను ప్రకటించింది. హర్మన్‌ప్రీత్ కౌర్ మూడు ఫార్మాట్లలో టీమ్ ఇండియాకు నాయకత్వం వహిస్తుంది. స్మృతి మంధాన డిప్యూటీగా ఉంటుంది. జెమియా రోడ్రిగ్స్, ఫాస్ట్ బౌలర్ పూజా వస్త్రాకర్ టీమ్ ఇండియా మూడు స్క్వాడ్‌లలో భాగంగా ఉన్నారు. అయితే వీరిద్దరి ఫిట్‌నెస్‌పై ఆధారపడి ఉంటుంది. ఈ దక్షిణాఫ్రికా పర్యటన మూడు మ్యాచ్‌ల వన్ డే ఇంటర్నేషనల్ సిరీస్‌తో ప్రారంభమవుతుంది. ఆ తర్వాత రెండు జట్ల మధ్య ఒక టెస్ట్ మ్యాచ్ కూడా జరుగుతుంది. వన్డే సిరీస్‌లోని మూడు మ్యాచ్‌లు 2022-2025 ఐసిసి మహిళల ఛాంపియన్‌షిప్‌లో భాగంగా ఉన్నాయి. ఆతిథ్య భారత్‌తో పాటు, ఛాంపియన్‌షిప్‌లోని టాప్ 5 జట్లు ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ మహిళా క్రికెట్ ప్రపంచ కప్-2025కు నేరుగా అర్హత సాధిస్తాయి. ఈ పర్యటన మూడు మ్యాచ్‌ల టి 20తో సిరీస్‌తో ముగుస్తుంది. వన్డే సిరీస్‌కు ముందు జూన్ 13న బెంగుళూరులో బోర్డ్ ప్రెసిడెంట్స్ ఎలెవన్‌తో విజిటింగ్ టీమ్ వార్మప్ మ్యాచ్ ఆడనుంది. బెంగుళూరు వేదికగా వన్డే సిరీస్ జరగనుంది. అదే సమయంలో చెన్నైలో ఏకైక టెస్టు, టీ 20 సిరీస్‌లు జరగనున్నాయి.

**మూడు వన్డేల సిరీస్ జట్టు:** భారత్ మహిళా జట్టులో హర్మన్‌ప్రీత్ కౌర్ (కెప్టెన్), స్మృతి మంధాన (వైస్ కెప్టెన్), షఫాలి వర్మ, దీప్తి శర్మ, జెమీమా రోడ్రిగ్స్, రిచా ఘోష్ (కీపర్), ఉమా ఛెత్రి (కీపర్), దయాళన్ హేమలత, రాధా యాదవ్, ఆశా శోభన, శ్రేయాంక పాటిల్, సైకా ఇషాక్, పూజా వస్త్రాకర్, రేణుకా సింగ్ ఠాకూర్, అరుంధతిరెడ్డి, ప్రియా పునియా.

**ఏకైక టెస్ట్ జట్టు:** హర్మన్‌ప్రీత్ కౌర్ (కెప్టెన్), స్మృతి మంధాన (వైఎస్ కెప్టెన్), షఫాలీ వర్మ, శుభా సతీష్, జెమిమా రోడ్రిగ్స్, రిచా ఘోష్, ఉమా ఛెత్రి (కీపర్లు), దీప్తి శర్మ, స్నేహా రాణా, సైకా ఇసాక్, రాజేశ్వరి గైక్వాడ్, పూజా వస్త్రాకర్, అరుంధతిరెడ్డి, రేణుకా సింగ్ ఠాకూర్, మేఘనా సింగ్; ప్రియా పునియా.

**మూడు మ్యాచ్‌ల టీ 20 సిరీస్ జట్టు:** హర్మన్‌ప్రీత్ కౌర్ (కెప్టెన్), స్మృతి మంధాన (వైస్ కెప్టెన్),షఫాలీ వర్మ, దయాళన్ హేమలత,ఉమాఛెత్రి, రిచాఘోషక్ష, జెమీయారోడ్రిగ్స్, సజ్నాసజీవన్, దీప్తిశర్మ, శ్రేయాంక పాటిల్, రాధాయాదవ్, అమంజోత్, ఆశాశోభన, పూజా వస్త్రాకర్, రేణుకా సింగ్ ఠాకూర్, అరుంధతిరెడ్డి.

## ఒలింపిక్స్‌కు భారత్ బాక్సర్ నిశాంత్



**న్యూఢిల్లీ:** ప్రతిష్టాత్మక విశ్వ క్రీడలకు భారత బాక్సర్ నిశాంత్ దేవ్ అర్హత సంపాదించాడు. ఈ మెగా ఈవెంట్‌కు ఆఖరి అర్హత టోర్నీ అయిన వరల్డ్ ఒలింపిక్ క్వాలిఫయర్స్‌లో నిశాంత్ పురుషుల 71 కేజీల విభాగంలో సెమీ ఫైనల్స్ చేరడ ద్వారా బెర్త్ దక్కించుకున్నాడు. బ్యాంకాక్‌లో జరిగిన క్వార్టర్ ఫైనల్స్‌లో అతను 5-0తో మాల్డోవాకు చెందిన వాసిల్ సెంటరీపై ఏకపక్ష విజయం సాధించాడు. కాగా మహిళల 60 కేజీల క్వార్టర్స్‌లో అంకుశిత 2-3తో స్వీడన్‌కు చెందిన అగ్నెస్ చేతిలోను, స్లోవేకియాకు చెందిన జెస్సికా చేతిలో 4-1తో అరుంధతి ఓడి ఒలింపిక్స్‌కు దూరమయ్యారు. అలాగే 57 కేజీల క్వార్టర్స్‌లో సచిన్ సివాచ్ 4-1తో ఫ్రాన్స్‌కు చెందిన శామ్యూల్ కిస్తోహారీపై గెలిచి సెమీస్ చేరాడు. ఈ వెయిట్ కేటగిరిలో మూడు బెర్తులు మాత్రమే ఉండటంతో సచిన్ ఫైనల్ చేరాలి. లేదంటే బాక్స్ ఆఫ్ బౌట్‌లో గెలిస్తే పారిస్ ఒలింపిక్స్‌కు అర్హత సాధిస్తాడు. పురుషుల 92 కేజీల విభాగం ప్రి కార్వర్టర్ ఫైనల్లో భారత్ బాక్సర్ సంజీత్ 0-5తో అజర్‌బైజాన్‌కు చెందిన అల్ఫోన్సో చేతిలో పరాజయం చెందాడు.

## వరల్డ్ సెమీస్‌లో భారత్ మహిళా జోడి ఓటమి



**న్యూఢిల్లీ:** సంచలన పర్వానికి బ్రేక్ పడింది. ప్రతిష్టాత్మక సింగపూర్ వరల్డ్ ఓపెన్ బ్యాట్‌వెంటన్‌లో సంచలనాలు సృష్టించి సెమీస్‌కు వచ్చిన భారత్ మహిళా జోడీకి చుక్కెదురైంది. సింగపూర్ ఓపెన్ మహిళల డబుల్స్‌లో త్రిసా జాలీ, గాయత్రీ గోపీచంద్ జోడీ ప్రస్థానం ముగిసింది. సంచలన విజయాలతో దూసుకెళుతున్న ఈ భారత్ ద్వయానికి సెమీ ఫైనల్లో ఎదురుదెబ్బ తగిలింది. ఫైనల్ బెర్తు కోసం శనివారం సింగపూర్‌లో జరిగిన పోరులో త్రిసా, గాయత్రీ జంట అనూహ్యంగా ఓటమి పాలైంది. ఆద్యాంతం హోరాహోరీగా సాగిన మ్యాచ్‌లో జపాన్ జోకీ నమి మత్సుయమ, చిహారు షిడా ధాటికి భారత్ జోడీ నిలువ లేకపోయింది. తొలి సెట్‌లో త్రిసా, గాయత్రిలు గట్టిగానే ప్రతిఘటించినా రెండో సెట్‌లో తేలిపోయారు. దాంతో 21-25, 11-21తో మ్యాచ్ చేజారిపోయింది. ఫలితంగా బీడబ్ల్యూఎఫ్ వరల్డ్ టూర్ సూపర్ 750 ఈవెంట్‌లో తొలి టైటిల్ గెలవాలనుకున్న త్రిసా, గాయత్రీల కల చెదిరింది.

## నార్వే చెస్‌లో వైశాలి విజయం



**న్యూఢిల్లీ:** నార్వే చెస్ మహిళల విభాగంలో భారత్ గ్రాండ్ మాస్టర్ ఆర్ వైశాలి తన జోరు కొనసాగిస్తోంది. నాలుగో రౌండ్ గేమ్‌లో వైశాలి 54ఎత్తుల్లో స్వీడన్‌కు చెందిన పియా క్రామ్లింగ్‌పై గెలుపు సాధించింది. ఆరుగురు గ్రాండ్ మాస్టర్ల మధ్య డబుల్ రౌండ్ రాబిన్ లీగ్ పద్ధతిలో జరుగుతున్న ఈ టోర్నీలో నాలుగో రౌండ్‌తర్వాత వైశాలి 8.5 పాయింట్లతో అగ్రస్థానంలో కొనసాగుతోంది. ఇక భారత్ నవంబర్ వన్ కోనేరు హంపి 55 ఎత్తుల్లో ఉక్రెయిన్‌కు చెందిన అనా ముజిచుక్ చేతిలో ఓడిపోయింది. ఇదే టోర్నీ పురుషులవిభాగంలో వైశాలి తమ్ముడు, యువ గ్రాండ్‌మాస్టర్ ప్రజ్ఞానంద నాలుగోరౌండ్‌లో 65ఎత్తుల్లో అమెరికాకుచెందిన షికారు నకమురచేతిలో పరాజయం చెందాడు.

## 'ఆటో' సేల్స్‌లో టాటా హైస్పీడ్ గేర్!


**ముంబై,జూన్ 1:** ఆటోమొబైల్ అమ్మకాల్లో టాటామోటార్స్ ఈ సారి తన అమ్మకాలను పెంచుకోగలిగింది. టాటా దేశీయ లమ్మకాలు రెండుశాతం పెరిగి 75,173యూనిట్లకు పెరిగాయి. మొత్తం ఎగుమతులు, దేశీయంగా చూస్తే 76,766యూనిట్లు అమ్మకాలుజరిపింది. కమర్షియల్ వాహనాలు 29,691 యూనిట్లు విక్రయిస్తే దేశీయంగా కమర్షియల్ వాహనాలు 28,476 యూనిట్లకు పెరిగాయి. ప్యాసింజర్ వాహనాలు 47,075కిచేరితే దేశీయంగా ప్యాసింజర్ వాహనాలు 46,697కి చేరుకున్నాయి. కియా మోటార్స్ అమ్మకాలు 3.9శాతం పెరిగాయి. స్థానిక విక్రయాలు 3.9శాతంపెరిగి 19,500 యూనిట్లుగా ఉన్నాయి. ఎగుమతులు 2304 యూనిట్లు జరిగాయి. మేనెలలో మొత్తం కియా కెపాసిటీ 21,804గా ఉంది. ఇక మారుతి సుజుకి విక్రయాలను ఎగుమతులు ప్రభావితం చేసాయి. మొత్తం 1.74 లక్షలయూనిట్లు అమ్మకాలు జరిగాయి. దేశీయంగా 1.57 లక్షల యూనిట్లు కాగా ఎగుమతులు 34 శాతం తగ్గాయి. 17,367 యూనిట్లు ఎగుమతి చేసింది.



ఇక టివిఎస్‌మోటార్ పరంగా చూస్తే 12శాతం పెరిగి 3,69,914 యూనిట్లు జరిగాయి. టూవీలర్ విక్రయాలు 13శాతం పెరిగి 3,59,590 యూనిట్లకు చేరాయి. ఎగుమతులు కూడా 88,450 యూనిట్లకు చేరాయి. త్రీవీలర్ అమ్మకాలు 89.75శాతం క్షీణించాయి. 10,342 యూనిట్లు మాత్రమే విక్రయించింది. ఇక హుండై మోటార్స్ స్థానికంగా 49,151 యూనిట్లు విక్రయిస్తే ఎగుమతులు 14,400 యూనిట్ల వరకూ జరిగాయి. ఇక మహీంద్ర వాహనాలు 71,682 యూనిట్లు జరిగి 17శాతం వృద్ధిని నమోదుచేసింది. టయోటా కిర్లోస్కర్ ఇండియా 24శాతం పెరిగి 25,273 యూనిట్లు జరిగినట్లు ప్రకటించింది. అలాగే ఎస్కార్ట్స్ క్యూబా విక్రయాలు ట్రాక్టర్ల పరంగా చూస్తే 6.1శాతం క్షీణించాయి. 8612 యూనిట్లు మాత్రమే జరిగాయి. మొత్తం అమ్మకాలు 8612వరకూ జరిగినట్లు తేలింది. ఎగుమతులు కూడా 17.9 శాతం క్షీణించాయి.

## ఎఫ్‌డిలకు ఇదే రైట్ టైం..

**ముంబై, జూన్ 1:** ఫిక్స్‌డ్ డిపాజిట్ చేయాలనుకునే వారికి ఇదే రైట్ టైం. సాధారణంగా ఫిక్స్‌డ్ డిపాజిట్లకు వచ్చే సరికి అన్ని చోట్ల ఒకే రకమైన వడ్డీ రేటు ఉండదు. బ్యాంకులను బట్టి, కాల వ్యవధులను బట్టి మారుతుంటుంది. ఒకవేళ ఆర్‌బిఐ ఈ యేడాదిలోనే రెపోరేటును తగ్గిస్తే, బ్యాంకులు కూడా వెంటనే తమ బ్యాంకుల్లో టర్మ్ డిపాజిట్లపై వడ్డీరేట్లనుతగ్గిస్తాయి. ప్రస్తుతం ఎఫ్‌డిలపై బ్యాంకులు అధిక వడ్డీరేట్లను అందిస్తున్న నేపథ్యంలో దానిని సద్వినియోగం చేసుకోవడం మంచిది. మీరు ఒకవేళ ఇప్పుడు ఫిక్స్‌డ్ డిపాజిట్ చేయాలనుకున్నా, ముందు అన్ని బ్యాంకుల్లో వడ్డీరేట్లను సరిచూసుకోవాల్సి ఉంటుంది. మీరు డిపాజిట్ చేయాలను కుంటున్న మొత్తం, కాల వ్యవధి ఆధారంగా బ్యాంకును ఎంచుకోవాలి. మీరు ఒక సంవత్సరానికి ఫిక్స్‌డ్ డిపాజిట్‌లో పెట్టుబడి పెట్టాలనే ప్లాన్ చేస్తున్నట్లయితే ఈ వార్త ఉపకరిస్తుంది. దీనిలో ఒక యేడాది కాలానికి అధిక వడ్డీని అందించే టాప్ బ్యాంకులను పరిశీలిద్దాం. దేశంలోని అతిపెద్ద బ్యాంకు అయిన ఎస్‌బిఐలో సాధారణ పౌరులకు ఒక సంవత్సరం ఫిక్స్‌డ్ డిపాజిట్లపై సంవత్సరానికి 6.8శాతం, సీనియర్ సిటిజన్‌లకు 7.3శాతం వడ్డీరేటు అందిస్తోంది. ఇవి మే 15, 2024 నుంచి అమల్లోకి వచ్చాయి. అతిపెద్ద ప్రైవేట్ రుణదాత అయిన హెచ్‌డిఎఫ్‌సి సాధారణ పౌరులకు తన ఒక సంవత్సరం ఫిక్స్‌డ్ డిపాజిట్‌పై వార్షిక వడ్డీ రేటును 6.6శాతం, సీనియర్ సిటిజన్‌లకు 7.1శాతం వడ్డీరేటును అందిస్తోంది. ఈ యేడాది ఫిబ్రవరి 9 నుంచి అమల్లోకి వచ్చాయి. ఐసిఐసిఐ బ్యాంకు ఈ ప్రైవేట్ బ్యాంకు ఒకసంవత్సరం ఎఫ్‌డిపై 6.7శాతం, సీనియర్ సిటిజన్లకు 7.2శాతం అందిస్తోంది.కోటక్ మహీంద్రా బ్యాంకు ఈబ్యాంకు సాధారణ పౌరులకు ఒక సంవత్సరం ఫిక్స్‌డ్ డిపాజిట్‌పై 7.1 శాతం, సీనియర్ సిటిజన్‌లకు 7.6శాతం అందిస్తోంది. తాజా ఫిక్స్‌డ్ డిపాజిట్ వడ్డీ రేట్లు ఫిబ్రవరి 27, 2024 నుంచి అమల్లోకి వచ్చాయి. బ్యాంకు ఆఫ్ బరోడా ఈ రుణదాత సాధారణ పౌరులకు ఒక సంవత్సర కాలవ్యవధి కలిగిన ఫిక్స్‌డ్ డిపాజిట్లపై 6.85శాతం, సీనియన్ సిటిజన్‌లకు 7.35 శాతం వడ్డీరేటు అందిస్తోంది.




## స్టాక్ సూచీలపై ఎన్నికల ఎఫెక్ట్

**న్యూఢిల్లీ, జూన్ 1:** దేశవ్యాప్తంగా లోక్‌సభ ఎన్నికల పండుగ ముగితంపు దశకు వచ్చేసింది. శనివారంతో చివరి దశ పోలింగ్ పూర్తయింది. ఆరు వారాల పాటు సాగిన జాతీయ ఎన్నికల కౌంటింగ్ జూన్ 4న జరగనుంది. ఫలితాలపై ప్రజలతో పాటు ప్రధానంగా స్టాక్ మార్కెట్లు అత్యంత ఆసక్తిగా చూస్తున్నాయి. ఇప్పటికే ముగిసిన పోలింగ్ దశలతో ఇన్వెస్టర్లు, రాజకీయ విశ్లేషకులు ఫలితాలపై భిన్నాభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. తక్కువ ఓటింగ్ శాతం జరగడం ముఖ్యంగా ప్రస్తుత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రభుత్వానికి, ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్న బిజెపికి సవాలుగా మారాయి. గత 2019 ఎన్నికల్లో మొత్తం 543 స్థానాలకు గానూ బిజెపి, దాని మిత్రపక్షాలు 352 సీట్లను దక్కించుకున్నాయి. బిజెపి ఒంటరిగానే 303సీట్లను సాధించింది. అయితే 2019 కంటే బలమైన మెజారిటీని బిజెపి గెలవగలిగితే మౌలిక సదుపాయాలపై ఖర్చు కొనసాగడం, తయారీ రంగానికి ప్రోత్సాహకం వంటి వృద్ధి ఆధారిత ఆర్థిక విధానాల అంచనాలతో ఈక్విటీ మార్కెట్లు ర్యాలీ కానున్నాయని మార్కెట్లు నిపుణులు వెల్లడించారు. బిజెపి గెలిస్తే సెన్సెక్స్, నిఫ్టీ 4-5 శాతం మేర ర్యాలీ చేస్తాయని, ఫారెక్స్ కన్సల్టెన్సీ అసెంట్ మేనేజ్‌మెంట్ సంస్థ ఐఎఫ్ఎ గ్లోబల్ ఫౌండర్ వెల్లడించింది. ప్రధాని మోడీని మార్కెట్ సానుకూలంగా చూస్తోంది. తద్వారా రాజకీయ స్థిరత్వం కొనసాగుతుందని, విధానపరమైన నిర్ణయాలు కొనసాగుతాయని సీనియర్ ఇన్వెస్టర్ ఒకరు వెల్లడించారు. అంచనాలను కాదని, ప్రస్తుతం ఉన్న ప్రచారానికి భిన్నంగా ఎన్డీఎ ఓటమి పాలై కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే ఫలితాలు వస్తే మార్కెట్లలో అమ్మకాలకు అవకాశం ఉంటుంది. స్టాక్ మార్కెట్లు ఇప్పటి వరకు ప్రస్తుత ప్రభుత్వ కొనసాగింపునే ఆశిస్తున్నాయి. కాబట్టి మరో పార్టీ గెలిస్తే ప్రతికూలతను ఎదుర్కొనవచ్చని కూడా తెలిపారు.



## వాణిజ్యం

## దిగివచ్చిన ఎటిఎఫ్ ధర

**ముంబై, జూన్ 1:** జూన్ నెలలో చాలా రకాల వస్తువుల ధరలు తగ్గాయి. అన్నింటిలో మొదటిది ఎల్పిజి సిలిండర్ల ధర తగ్గడం, రెండోది విమాన ఇంధనంధర కూడా తగ్గడం. ప్రభుత్వ చమురు, గ్యాస్ కంపెనీలు ఇచ్చిన సమాచారం ప్రకారం, జూన్ 1 నుంచి విమాన ఇంధనం అంటే ఎటిఎఫ్ ధరలు కిలోలీటర్‌కు 6,673.87 రూపాయలు తగ్గాయి. ఇండియన్ ఆయిల్ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం జూన్ నుంచి ఢిల్లీలో ఎటిఎఫ్ కిలోలీటర్‌కు 94,969.01 రూపాయలకు చౌకగా మారింది. అంతకుముందు మే 1న కిలోలీటర్‌కు రూ.749.25 చొప్పున ఎటిఎఫ్ రేట్లు పెంచారు. ఆ తర్వాత ఢిల్లీలోని ఎటిఎఫ్ ధర కిలోలీటర్‌కు రూ.1,01,642.88కి పెరిగింది. తాజా మార్పు తర్వాత ముంబైలో ఎటిఎఫ్ ఇప్పుడు కిలోలీటర్‌కు రూ.88,834.27కు చేరింది. నాలుగు మెట్రో నగరాలు పరిశీలిస్తే, ప్రస్తుతం ముంబైలో మాత్రమే విమాన ఇంధనం చౌకగా అందుబాటులో ఉంది. అదేవిధంగా కోల్‌కతాలో ఎటిఎఫ్ ధరలు కిలోలీటర్‌కు రూ,1,03,715కి తగ్గాయి. చెన్నైలో కిలోలీటర్‌కు 98,557.14రూపాయలుగాఉంది. ప్రభుత్వ చమురు మార్కెటింగ్ కంపెనీలు ప్రతి నెల ప్రారంభంలో విమాన ఇంధన ధరలను సమీక్షిస్తాయి. కంపెనీలు మార్కెట్ హెచ్చుతగ్గుల ప్రకారం విమాన ఇంధనం అంటే ఎటిఎఫ్ ధరను తగ్గించాలని లేదా పెంచాలని నిర్ణయించుకుంటాయి. అంతకుముందు గత నెల ఒకటో తేదీన, ఎటిఎఫ్ ధరలో స్వల్ప పెరుగుదల కనిపించింది. విమానయాన సంస్థల అతిపెద్ద వ్యయం ఇంధనంపైనే. ఎటిఎఫ్ రేట్ల మార్పుల ప్రత్యక్ష ప్రభావం విమానయాన ఛార్జీలపై కనిపిస్తుంది.



## తగ్గిన ఎల్‌పిజి సిలిండర్ ధర..

**న్యూఢిల్లీ, జూన్ 1:** లోక్‌సభ ఎన్నికల చివరి దశకు ముందు ఎల్‌పిజి విని యోగదారులకు పెద్ద ఊరట లభించింది. ఎల్‌పిజి సిలిండర్ల ధరలను ప్రభుత్వ చమురు, గ్యాస్ మార్కెటింగ్ కంపెనీలు వరుసగా మూడో సారి తగ్గించాయి. ఈవిధం గా ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైన తర్వాత ఎల్‌పిజి సిలిండర్ల ధర మూడురెట్లు తగ్గింది. ప్రభుత్వ చమురు కంపెనీలు జారీ చేసిన నోటిఫికేషన్ ప్రకారం, శనివారం నుంచి దేశంలోని వివిధ నగరాల్లో ఎల్‌పిజి సిలిండర్ల ధర సుమారు రూ.70 తగ్గింది. అయితే ఈ తగ్గింపు ప్రయోజనం 19 కిలోల వాణిజ్య ఎల్‌పిజి సిలిండర్లకు మాత్రమే, గృహావసరాలకు వినియోగించే ఎల్‌పిజి సిలిండర్ల ధరల్లో ఈ సారి కూడా ఎలాంటి మార్పు లేదు. ఢిల్లీలో 19 కిలోల సిలిండర్ ధర రూ.69.50 తగ్గి రూ.1676కి చేరుకుంది. అంతకు ముందు ఏప్రిల్ నెలలో ధర రూ.19 తగ్గి రూ.1,745.50 కి వచ్చింది. కోల్‌కతాలో కమర్షియల్ ఎల్‌పిజి సిలిండర్లు రూ.1,787గాఉంది. ముంబై ప్రజలు ఇప్పుడు ఈ పెద్ద సిలిండర్ కోసం రూ.1,629 చెల్లించాల్సి ఉంటుంది. దేశవ్యాప్తంగా లోక్‌సభ ఎన్నికలు చివరిదశలో ఉన్న తరుణంలో 19కిలోల వాణిజ్య సిలిండర్ల ధరలో ఈ తగ్గించారు. మే1నుంచి వాణిజ్య ఎల్‌పిజి సిలిండర్ల ధర రూ.19 తగ్గింది. ఏప్రిల్‌కుముందు వరుసగా మూడు నెలల పాటు వాణిజ్య సిలిండర్ల ధరలు పెరిగాయి. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ మహిళా దినోత్సవం సందర్భంగా గృహవినియోగ ఎల్‌పిజి సిలిండర్ల ధరలను రూ.100 తగ్గిస్తున్నట్లు మార్చిలో ప్రకటించారు. 2025 మార్చి 31 వరకు పిఎం ఉజ్వల పథకం లబ్ధిదారులకు రూ.300 సబ్సిడీని అంద చేస్తున్నట్లు మంత్రివర్గం ప్రకటించింది. అప్పటి నుంచి 14 కిలోల సిలిండర్ల ధరలో ఎలాంటి మార్పులేదు. అంటే దాదాపు 3 నెలలుగా గృహ వినియోగ సిలిండర్ల ధరల్లో ఎలాంటి మార్పు లేదు.



## 55% పెరిగిన అదానీ లాభాలు..

**ముంబై, జూన్ 1:** మార్చి 2024తో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో అదానీ గ్రూప్ 55శాతం లాభాలను నమోదుచేసింది. 2023-24లో అదానీ గ్రూప్ తన లిస్టెడ్ కంపెనీల మార్కెట్ విలువను హిండెన్‌బర్గ్ దెబ్బ తీసింది. ఆ తర్వాత మళ్లీ పుంజుకుంది. ఎక్స్ఛేంజ్ డేటా, విశ్లేషకుల ప్రకారం ఈ ఆర్థిక సంవత్సరంలో గ్రూప్ లిస్టెడ్ కంపెనీల నికర లాభం రూ.19,833 కోట్ల నుంచి రూ.30,767 కోట్లకు చేరుకుంది. లాభవృద్ధికి 5 సంవత్సరాల కార్గ 54శాతంగా ఉంది. ఎబిటా ఆదాయంలో 6శాతం పడిపోయినప్పటికీ 40శాతం పెరిగి రూ.66,244 కోట్లకు చేరుకుంది. 'మొత్తం గ్రూప్ ఎబిటా 2024లో సంవత్సరానికి 40శాతం పెరిగింది. గ్రూప్ కంపెనీలలో ప్రమోటర్ల పెరిగిన వాటా, గ్రూప్ ఎంక్యాప్ పుంజుకుందని ఒక నోట్‌లో తెలిపారు. 'గ్రూప్ తిరిగి విస్తరణలో ఉంది. వచ్చే దశాబ్దంలో యుఎస్‌డి 90 బిలియన్ల కాపెక్స్‌ను దృష్టిలో ఉంచుకుంది' అని బ్రోకరేజ్ తెలిపింది. గ్రూప్ స్థాయిలో నికర రుణం 2024లో రూ.2.2 లక్షల కోట్లకు వ్యతిరేకంగా రూ.2.3 లక్షల కోట్ల వద్ద స్థిరంగా ఉంది. 2024లో అదానీ పోర్ట్స్, అదానీ పవర్ నికర రుణంలో పడిపోయాయి. కంపెనీలు చేపట్టిన కొత్త కాపెక్స్ ప్రాజెక్ట్‌ల నేపథ్యంలో అదానీ ఎంటర్ ప్రైజెస్, అదానీ గ్రీన్‌లకు పరపతి పెరిగింది. అదానీ పోర్ట్స్ గోపాల్‌పూర్ ఓడరేవును స్వాధీనం చేసుకుంది. అదానీపవర్ 1.6 జిడబ్ల్యూ గొడ్డ పవర్ ప్లాంట్‌ను ప్రారంభించింది. అదానీ గ్రూప్ 2.8జిడబ్ల్యూ పునరుత్పాదక ఇంధన సామర్థ్యాన్ని కలిగి ఉంది.



Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.